జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం






రంగారెడ్డి    మంగళవారం 25 ఫిబ్రవరి 2025    సంపుటి : 15    సంచిక : 177    వెల: రూ.5    పేజీలు: 08    RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from: GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI    http://www.prajajyothinews.com    Mail: prajajyothidaily@gmail.com

## తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల




ప్రజాజ్యోతి హైదరాబాద్

తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం విడుదల చేసింది. ఏపీ, తెలంగాణలో ఐదుగురు చొప్పున మొత్తం 10 మంది పదవీకాలం ముగియనుంది. తెలంగాణలో ఎమ్మెల్సీలు మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, శేరి సుభాష్‌రెడ్డి, ఎగ్గె మల్లేశం, మీర్జా రియాజుల్ హాసన్‌ల పదవీకాలం ముగియనుంది. ఏపీలో పదవీకాలం ముగిసే వారిలో యనమల రామకృష్ణుడు, జంగా కృష్ణమూర్తి, పి.అశోక్‌బాబు, తిరుమలనాయుడు, దువ్వారపు రామారావులు ఉన్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఎన్నికల సంఘం మార్చి 3న ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయనుంది. మార్చి 10 నామినేషన్ల ప్రక్రియ,మార్చి 11 నామినేషన్ల పరిశీలన,మార్చి 13 నామినేషన్ల ఉపసంహరణ ఉండనుంది. మార్చి 20న పోలింగ్ అదే రోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ఉంటుందని ఎన్నికల సంఘం నోటిఫికేషన్‌లో పేర్కొంది.



## మార్చి 30 కల్లా బీజేపీకి కొత్త అధ్యక్షుడు

- పార్టీ రాజ్యాంగం ప్రకారం సగానికి సగం రాష్ట్ర విభాగాలకు ఎన్నికలు జరక్క ముందే జాతీయ అధ్యక్షుడి ఎన్నికల చేపట్టరాదు
- ప్రస్తుతం 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలకు గాను 12 చోట్ల ఎన్నికలు పూర్తయ్యాయి
- రాబోయే కొద్దివారాల్లో ఆరు రాష్ట్రాల్లో బీజేపీ ఎన్నికలు నిర్వహించే వీలుంది.
- జేపీ నడ్డా తొలుత 2019 జూన్ 17న పార్టీ వర్కింగ్ నేషనల్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టి 2020 జనవరి 20 వరకూ కొనసాగారు
- 2020 జనవరి 20న పార్టీ 11వ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికై అప్పటి నుంచి పదవిలో కొనసాగుతున్నారు.

## బ్రాండ్ ఆంధ్ర

# పూర్వ వైభవం

- గత ప్రభుత్వంలో అన్నిరంగాల్లోనూ దుర్వినియోగం
- గత ప్రభుత్వంలో దుర్మార్గపు పాలన..
- ఈ ప్రభుత్వంలో సుపరిపాలన
- గత ఐదేళ్లలో ఆర్థిక పతనం అంచునా రాష్ట్రం
- 8 నెలల్లో గణనీయమైన పురోగతి సాధించిన ప్రభుత్వం
- అసెంబ్లీలో ఉభయ సభలను ఉద్దేశించిన ప్రసంగంలో గవర్నర్ అబ్దుల్ నజీర్



ప్రజాజ్యోతి అమరావతి

గత ప్రభుత్వలో దుర్మార్గపు పాలన ఉంటే ప్రస్తుత ప్రభుత్వం బాధ్యతాయుతమైన, సుపరిపాలన ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకురావడంలో గత ఎనిమిది నెలల్లో మా ప్రభుత్వం గణనీయమైన పురోగతి సాధించిందని గవర్నర్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ సోమవారం ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన మాటల్లోనే.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, ప్రధాని నరేంద్ర మోదీల నాయకత్వం పట్ల విశ్వాసాన్ని, నమ్మకాన్ని ఉంచుతూ ఎన్డీయే ప్రభుత్వ సంకీర్ణం యొక్క సంపూర్ణ మద్దతును ప్రతిబింబిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రజలు శాసనసభ ఎన్నికలలో నా ప్రభుత్వానికి అపూర్వమైన తీర్పును ఇచ్చారు. గత ప్రభుత్వంలో అన్నిరంగాల్లో జరిగిన దుర్వినియోగం వల్ల మనం ఎదుర్కొంటున్న - మిగతా3లో



# ప్రతిపక్షమంటే ప్రజల పక్షం

- ప్రతిపక్ష హెూదా ఇవ్వాలని గవర్నన్ ప్రసంగంలో డిమాండ్ చేశాం
- ప్రజల గొంతుక వినపడాలంటే.. ప్రతిపక్ష హెూదా ఇవ్వా ల్సిందే!
- ప్రజా సమస్యలు వినిపించేందుకు ప్రధాన ప్రతిపక్ష హెూదా ఇవ్వాలి
- రెడ్‌బుక్ రాజ్యాంగం నుంచి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని నినాదాలు
- శాసన మండలిలో ప్రతిపక్ష నేత బొత్స, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి డిమాండ్

ప్రజాజ్యోతి అమరావతి

ప్రజల గొంతుక వినిపించాలంటే అసెంబ్లీలో వైయస్ఆర్‌సీపీకి ప్రతిపక్ష హెూదా ఇవ్వాల్సిందే అంటూ శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఏపీలో ప్రజాస్వామ్యం పరిరక్షించబడాలంటే ప్రధాన ప్రతిపక్షం ఉండాల్సిందేనని పట్టుబట్టారు. ఇవాళ ఉదయం ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. గవర్నర్ ప్రసంగం మొదలైన కాసేపటికే - మిగతా3లో

# టీడీపీ హామీలు మోసాలుగానే మిగిలాయి

- సభలో సమయం ఇవ్వాల్సి వస్తుందనే ప్రతిపక్ష హెూదా ఇవ్వడం లేదు
- ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు
- వైఎస్సార్‌సీపీ నేతలు ప్రజల కోసం పని చేస్తే ఉజ్వల భవిష్యత్తు
- ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సమావేశంలో జగన్




ప్రజాజ్యోతి అమరావతి

ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం కొనసాగిస్తామని మాజీ సీఎం, వైయస్ఆర్‌సీపీ అధ్యక్షులు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయిలో ప్రభుత్వం మీద వ్యతిరేకత తీవ్రంగా ఉందని, టీడీపీ ఇస్తామన్న పథకాలన్నీ మోసాలుగా మిగిలిపోయాయని క్యాంప్ ఆఫీస్‌లో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశమైన ఆయన వెల్లడించారు. వైయస్ జగన్ ఇంకా ఏమన్నారంటే.. మనం యుద్ధ రంగంలో ఉన్నాం. విజయం దిశగా అడుగులు వేయాలి. ప్రజా సమస్యల విషయంలో రాజీలేని పోరాటం చేయాలి. నిజాయితీగా, చిత్తశుద్ధితో ప్రజల తరపున - మిగతా3లో




## భారత్ మాటలలో కాదు... చేతల్లోను చూపిస్తోంది

- క్షమించండి.. అందుకే లేటుగా వచ్చా
- భారత ఆర్థిక వ్యవస్థపై ప్రపంచం ఆశాభావంతో ఉంది
- “జనాభాపరంగా మధ్యప్రదేశ్ ఐదో అతిపెద్ద రాష్ట్రం
- వ్యవసాయం, ఖనిజాల పరంగా ముందువరుసలో ఉంది
- రెండు దశాబ్దాలుగా ఈ రాష్ట్రంలో ఎన్నో మార్పులు సంభవించాయి.
- గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో ప్రధాని మోదీ



## ఏఐ కంటే మానవ మేధ గొప్పది

- ఎన్ని ఏఐలు వచ్చినా... ఐదుగురు మనుషులతో సమానం కాదు
- అన్ని రంగాల్లోనూ ఏఐ హవా
- ప్రభుత్వాలు సైతం ఏఐ బాట ద పడుతున్న వైనం
- ఏఐతో యాంత్రీకరణ తప్ప, సృజనాత్మకత ఉండదన్న నందన్ నీలేకని
- ఏఐ సృష్టించలేదు... అనుకరిస్తుందంటూ ఒక్క మాటలో తేల్చేసిన వైనం

# జనసేన ఉండగా ప్రతిపక్షం ఎలా ఇస్తారు?

- “వైకాపా సభ్యులు ప్రతిపక్ష హెూదా కోరుతున్నారు.. సభలో రెండో అతిపెద్ద పార్టీ జనసేన
- మాకంటే ఒక్క సీటు ఎక్కువ వచ్చినా వాళ్లకి ఆ హెూదా దక్కేది
- ప్రతిపక్ష హెూదా ఇవ్వకపోతే సభను అడ్డుకుంటామని చెప్పడం సరికాదు




ప్రజాజ్యోతి అమరావతి

ప్రతిపక్ష హెూదా అడిగితే ఇచ్చేది కాదని.. ప్రజలు ఇస్తేనే వస్తుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అత్యధిక మెజార్టీలో రెండో స్థానంలో ఉన్న పార్టీకి ప్రతిపక్ష హెూదా ఇస్తారన్నారు. ఈ విషయంలో వైకాపా సభ్యులు హుందాగా ప్రవర్తించాలని హితవు పలికారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మీడియా పాయింట్ వద్ద పవన్ మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ ప్రతిపక్ష హెూదా అంశంపై జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విచిత్రమైన వ్యాఖ్యలు చేశారు. కూటమి ప్రభుత్వం తర్వాత సభలో ఉంది తామేనని, కాబట్టి ప్రజాగళం వినిపించేందుకు ప్రతిపక్ష హెూదా ఇవ్వాలంటూ వైఎస్సార్‌సీపీ డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే.. ఆ లోటును తాము భర్తీ చేస్తామన్న రీతిలో పవన్ మాట్లాడారు. గవర్నర్ ప్రసంగం ముగిశాక.. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద జనసేన ఎమ్మెల్యేలతో పవన్ మాట్లాడారు. అసెంబ్లీలో అధికార టీడీపీ తర్వాత రెండో అతిపెద్ద పార్టీ జనసేన పార్టీ అలాంటిది జనసేన ఉండగా వైఎస్సార్‌సీపీకి ప్రతిపక్ష - మిగతా3లో

# భారత్ మాటలలో కాదు... చేతల్లోను చూపిస్తోంది

**పట్నా/భోపాల్:** భారత్ మాటలకే పరిమితం కావడం లేదని, చేతల్లోను చూపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. భారత్ ఆర్థికరంగంలో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా కొనసాగుతోందని ప్రపంచ బ్యాంకు చెప్పిందని గుర్తుచేశారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో జరుగుతోన్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో సోమవారం మాట్లాడిన ఆయన.. సదస్సులో పాల్గొన్న వారికి క్షమాపణలు తెలియజేశారు. తాను ఆలస్యంగా రావడానికి గల కారణాన్ని చెప్పారు.

"10, 12 తరగతి విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్నాయి. ఈ పరీక్ష ప్రారంభమయ్యే సమయం.. నేను రాజ్‌భవన్ నుంచి బయల్దేరే సమయం ఒకటే. అప్పుడు నేను వస్తే భద్రతా కారణాల దృష్ట్యా ట్రాఫిక్ జామ్ కావొచ్చు. దాంతో విద్యార్థులు ఇబ్బందిపడే అవకాశం ఉంది. అందుకే వారంతా పరీక్షా కేంద్రాలకు వెళ్లిన తర్వాత రాజ్‌భవన్ నుంచి బయల్దేరాలనుకున్నాను. దాంతో 15-20 నిమిషాలు ఆలస్యమైంది. ఇక్కడ మీకు అసౌకర్యం కలిగించినందుకు క్షమాపణలు కోరుతున్నాను" అని మోదీ మాట్లాడారు.

భారత ఆర్థిక వ్యవస్థపై ప్రపంచం ఆశాభావంతో ఉందని మోదీ అన్నారు. "జనాభాపరంగా మధ్యప్రదేశ్ ఐదో అతిపెద్ద రాష్ట్రం. వ్యవసాయం, ఖనిజాల పరంగా ముందువరుసలో ఉంది. రెండు దశాబ్దాలుగా ఈ రాష్ట్రంలో ఎన్నో మార్పులు సంభవించాయి. ఇక్కడ భాజపా నేతృత్వంలోని ప్రభుత్వం సుపరిపాలనపై దృష్టిసారించింది. 20 సంవత్సరాలకు ముందు ఇక్కడికి రావాలంటే పెట్టుబడిదారులు ఆలోచించేవారు. కానీ ఇప్పుడు పెట్టుబడుల పరంగా ముందువరుసలో ఉంది. అలాగే సౌరశక్తిలో భారత్ సూపర్ పవర్‌గా మారిందని ఐక్యరాజ్యసమితికి చెందిన ఓ విభాగం కీర్తించింది. ఇతర దేశాలు మాటలతో ఆగిపోతుంటే.. భారత్ చెప్పింది చేసి చూపించిందని ఆ సంస్థే పేర్కొంది. ఈ వ్యాఖ్యలు పెట్టుబడిదారుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తున్నాయి"




అని ప్రధాని పేర్కొన్నారు. మంగళవారం కూడా ఈ సమ్మిట్ జరగనుంది. దీనికి 60 దేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, ఆయా దేశాల దౌత్యవేత్తలు పాల్గొన్నారు. భారత వ్యాపార రంగ ప్రముఖులు కుమార్ మంగళంబిర్లా, గౌతమ్ అదానీ, నాదిర్ గోద్రెజ్ తదితరులు హాజరయ్యారు.

### అది సూపర్ ఫుడ్..
### ఏడాదిలో 300 రోజులు తీసుకుంటా: మోదీ

మఖానా సూపర్ ఫుడ్ అని, అది ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనకారి అని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. 365 రోజుల్లో 300 రోజులు అది తన ఆహారంలో భాగమయ్యేలా చూసుకుంటానని వెల్లడించారు. దేశవ్యాప్తంగా ఉన్న చాలామంది ప్రజలకు అల్పాహారంలో మఖానా ఉంటుందని, అంతర్జాతీయ స్థాయిలో దాని ఉత్పత్తి ఉండాలని పేర్కొన్నారు. సోమవారం బిహార్‌లోని భాగల్‌పుర్‌లో పర్యటించిన సందర్భంగా.. తన ఆహారపు అలవాటు గురించి చెప్పారు. రైతుల శ్రేయస్సు కోసం బిహార్‌లో మఖానా బోర్డు ఏర్పాటు చేయనున్నట్లు వార్షిక బడ్జెట్‌లో నిర్మలాసీతారామన్ ప్రకటించిన సంగతి తెలిసిందే. 'మఖానా బోర్డు ఏర్పాటుకు రూ.100 కోట్లు కేటాయిస్తున్నాం. ఈ బోర్డు ద్వారా ఉత్పత్తి, ప్రాసెసింగ్, మార్కెటింగ్ అవకాశాలు మెరుగుపడతాయి. రైతులకు శిక్షణ అందుతుంది. వారు అన్ని ప్రభుత్వ పథకాల ప్రయోజనాలనూ పొందేలా బోర్డు చూస్తుంది' అని మంత్రి వివరించారు. దీనికి గుర్తుగా భాగల్‌పుర్ కార్యక్రమంలో మోదీకి మఖానాతో చేసిన దండను వేసి గౌరవించారు.

### లాలూ వ్యాఖ్యలు.. మండిపడిన ప్రధాని

దిల్లీ రైల్వే స్టేషన్ తొక్కిసలాట ఘటనపై బిహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ చేసి వ్యాఖ్యలను ఉద్దేశించి మోదీ ఆగ్రహం వ్యక్తంచేశారు. "ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళా నిర్వహణలో ఐక్యత కనిపిస్తోంది. భారతదేశ అద్భుతమైన వారసత్వాన్ని కాపాడేందుకు, భవిష్యత్తు నిర్మాణం కోసం ఎన్డీయే ప్రభుత్వం అందరితో కలిసి పనిచేస్తోంది. ఆటవిక రాజ్యాన్ని ప్రోత్సహించే ఈ వ్యక్తులు మన వారసత్వాన్ని, విశ్వాసాలను ద్వేషిస్తున్నారు" అని బిహార్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ దుయ్యబట్టారు. కుంభమేళాకు ప్రయాణికులు పోటెత్తడంతో ఇటీవల న్యూదిల్లీ రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. 14వ నంబరు ప్లాట్‌ఫాంపై ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్ నిలిచి ఉండడంతో భక్తులు అక్కడకు చేరుకున్నారు. ఇతర రైళ్లు ఆలస్యం కావడంతో వాటి కోసం వచ్చిన ప్రయాణికులు అదే సమయంలో 12, 13, 14 నంబరు ప్లాట్‌ఫాంలపై ఉన్నారు. దీంతో ఒక్కసారిగా అక్కడ రద్దీ పెరిగిపోయి తొక్కిసలాటకు దారితీసింది. ఈ ఘటనలో 18 మంది మరణించగా.. అనేక మంది గాయపడ్డారు. దీనిపై లాలూ ప్రసాద్ యాదవ్ స్పందిస్తూ.. కుంభమేళా అర్థంలేనిదని వ్యాఖ్యలు చేశారు. ఇదంతా బుజ్జగింపు రాజకీయమని ఆ విమర్శలను భాజపా తిప్పికొట్టింది. తాజాగా పీఎం స్పందించారు. ఇక ఈ ఏడాది చివర్లో బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ తరుణంలో అక్కడి రాజకీయాలు వేడెక్కాయి.

# వివాదంలో ఢిల్లీ సీఎం రేఖా గుప్తా?

**ఢిల్లీ :** సీఎం రేఖా గుప్తా వివాదంలో చిక్కుకున్నారా? అంటే అవుననే అంటున్నారు ప్రతిపక్ష ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను సీఎం రేఖా గుప్తా అవమానించారని ఆరోపిస్తున్నారు. ఇంతకీ ఢిల్లీ ముఖ్యమంత్రి కార్యాలయంలో ఏం జరిగింది?

ఢిల్లీ సీఎం కార్యాలయంలో బీజేపీ ప్రభుత్వం స్వాతంత్ర్య సమరయోధులైన అంబేద్కర్, భగత్ సింగ్ ఫొటోల్ని తొలగించిందని, ఆ ఫొటోల స్థానంలో మహాత్మా గాంధీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్రమోదీ ఫొటోలను ఉంచినట్లు ఆప్ నేతలు ఆరోపణలు చేస్తున్నారు. ఆప్‌నేత, ఢిల్లీ మాజీ సీఎం అతిషీ మర్లేనా ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి కార్యాలయంలో ఫొటోల్ని పోస్ట్ చేశారు. ఆ సోషల్ మీడియా పోస్ట్‌లో తాను సీఎంగా ఉన్న సమయంలో అంబేద్కర్, భగత్ సింగ్ ఫొటోలు ఉన్నాయని, నూతన సీఎంగా బాధ్యతలు చేపట్టిన రేఖాగుప్తా ఆ ఫొటోల్ని తొలగించి వాటి స్థానంలో రాష్ట్రపతి, ప్రధాని ఫొటోలు పెట్టారని పేర్కొన్నారు. ఇదే అంశంపై అతిషీ మర్లేనా మీడియాతో మాట్లాడారు. బీజేపీ దళిత వ్యతిరేకి. తాజాగా,ఘటనతో ఆధారాలతో సహా భయట పడింది. తమ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సీఎంగా



ఉన్నప్పుడు ఢిల్లీ ప్రభుత్వ కార్యాలయాల్లో భగత్ సింగ్,అంబేద్కర్ ఫొటోలు పెట్టేలా ఆదేశాలు జారీ చేశారు. అధికారంలోకి వచ్చిన బీజేపీ యాంటీ దళిత్ ఎజెండాతో ముందుకు సాగుతుంది. అంబేద్కర్,భగత్ సింగ్ ఫొటోల్ని తొలగించిందని విమర్శలు గుప్పించారు.

### ఆప్‌కు భయం పట్టుకుంది

ఆ ఆరోపణల్ని సీఎం రేఖాగుప్తా స్పందించారు. తన కార్యాలయంలో అంబేద్కర్, భగత్ సింగ్ ఫొటోలు ఉన్నాయంటూ ఆప్ చేస్తున్న ఆరోపణల్ని ఖండించారు. నేటి నుంచి మూడు రోజుల పాటు ఢిల్లీ అసెంబ్లీ సమావేశాలు కొనసాగనున్నాయి. ఈ అసెంబ్లీ సమావేశాల్లో నాడు పెండింగ్‌లో ఉన్న 14 కాగ్ నివేదికలను సభలో ప్రవేశపెడతామని ఆదివారం సీఎం రేఖాగుప్తా ప్రకటించారు. ఆ ప్రకటనకు ఆప్ భయపడిందని, ప్రజల్ని మభ్య పెట్టేలా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని మండిపడ్డారు. మీరెన్ని డైవర్షన్ పాలిటిక్స్ చేసినా.. కాగ్ నివేదికపై అసెంబ్లీలో చర్చ జరిగి తీరుతుందన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయంలో ప్రభుత్వ అధిపతి ఫొటో పెట్టకూడదా? దేశ రాష్ట్రపతి ఫొటో పెట్టకూడదా? జాతిపిత గాంధీజీ ఫొటో పెట్టకూడదా? భగత్ సింగ్, అంబేద్కర్ మన మార్గదర్శకులు. అందుకే ఢిల్లీ ముఖ్యమంత్రిగా, ప్రభుత్వ అధిపతిగా, మేం వారి ఫొటోలు పెట్టేందుకు స్థలం కేటాయించాం. ఆప్ నేతలు చేస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పడం నా పని కాదు.నేను ప్రజలకు జవాబుదారీగా ఉంటానని స్పష్టం చేశారు.

# నేపాల్‌కు 10 లక్షలమంది భారతీయులు

మహాశివరాత్రి.. 'హరహర మహాదేవ..శంభో శంకర' అంటూ శివనామస్మరణలతో మారుమోగనున్న శివాలయాలు. భక్తిపావశ్యంలో శివభక్తులు మునిగితేలే వేళ.. నేపాల్‌లోని పశుపతినాథ్ ఆలయానికి లెక్కకుమించినంతమంది భారతీయులు తరలివెళ్లనున్నారు. మహాశివరాత్రి సందర్భంగా నేపాల్‌లోని పశుపతినాథ్ ఆలయాన్ని సందర్శించేందుకు భారత్ నుంచి సుమారు పది లక్షల మంది భక్తులు తరలివెళుతున్నారు. భాగమతి నది ఒడ్డున ఉన్న ఐదవ శతాబ్దపు ఈ ఆలయంలో శివరాత్రి పూజలు నిర్వహించేందుకు నాలుగువేల మంది సాధువులతో పాటు, వేలాదిమంది భక్తులు తరలివస్తున్నారని పశుపతినాథ ఆలయ ట్రస్ట్ అధికారులు తెలిపారు. మహాశివరాత్రి నిర్వహణకు సన్నాహాలు పూర్తయ్యాయని పశుపతి ట్రస్ట్ ప్రతినిధి తెలిపారు. శివరాత్రి రోజున భక్తుల భద్రతకు 10 వేల మంది భద్రతా సిబ్బందిని నియమించారు. అలాగే 5,000 మంది స్వచ్ఛంద సేవకులను భక్తులకు సేవలు అందించనున్నారు. మహాశివరాత్రి నాడు తెల్లవారుజామున 2.15 గంటలకు పశుపతినాథ్ ఆలయం తెరుచుకుంటుందని, ఆలయంలోని నాలుగు ద్వారాల నుండి భక్తులు మహాశివలింగాన్ని దర్శనం చేసుకునేందుకు అవకాశం ఉందని ఆలయ అధికారులు తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో మద్యం, మాంసం, చేపల అమ్మకం, వినియోగాలను నిషేధిస్తూ ఖాట్మండు జిల్లా పరిపాలన కార్యాలయం నోటీసు జారీ చేసింది. సోమవారం నుండి గురువారం వరకు ఈ నిషేధం అమలులో ఉంటుంది.



ANNOUNCEMENT TO THE SHAREHOLDERS OF

**MIZZEN VENTURES LIMITED**

(Formerly known as Jyothi Infraventures Limited) ("MVL"/ "TARGET COMPANY" / "TC")
(Corporate Identification No. L70200TG1995PLC019867)
Registered Office: Flat No 704, D Block Tower A, Aparna heights, Kondapur Main Road, Laxmi Nagar, Kondapur, K. V. Rangareddy, Serilingampally, Telangana, India, 500084;
Phone No.: +91- 8639410322; Email id: cs@jyothiinfra.com; Website: www.jyothiinfra.com

This Advertisement is being issued by Navigant Corporate Advisors Limited, on behalf of Mr. Sandeep Dsilva ("Acquirer-1"), Mr. Anil Anand Khot ("Acquirer-2"), Mr. Nimesh Sahadeo Singh ("Acquirer-3"), Mr. Chetan Mehrotra ("Acquirer-4"), Mr. Rajiv Jaisukhlal Vaghani ("Acquirer-5") and Mr. Hiren Kishor Deshpande ("Acquirer-6") (Acquirer-1, Acquirer-2, Acquirer-3, Acquirer-4, Acquirer-5 and Acquirer-6 hereinafter collectively referred to as the "Acquirers") in respect of Open Offer ("**Offer**") for the acquisition up to 57,21,300 Equity Shares of Rs. 10/- each representing 26.01% of the expanded equity and voting share capital of the Target Company. The Offer Opening Public Announcement pursuant to Detailed Public Statement ("**DPS**") and the Public Announcement ("**PA**") made by the Acquirers have appeared in Financial Express - English Daily (all editions); Jansatta - Hindi Daily (all editions); Pratahkaal - Marathi Daily (Mumbai edition); Prajajyothi - Telugu Daily – (Rangareddy -Telangana edition) on 06th February, 2025.

1. Acquirers have completed the dispatch of the Physical Letter of Offer on 30th January, 2025 to such shareholders whose email addresses were not registered with Target Company pursuant to regulation 18(2) of the Securities and Exchange Board of India (Substantial Acquisition of Shares and Takeovers) Regulations, 2011, as amended (**"SEBI (SAST) Regulations"**)
2. Various Letter of Offers are returning undelivered. Hence it is to be reiterated that copy of the LOF is also available on the website of Securities and Exchange Board of India (SEBI), www.sebi.gov.in and also on the website of Manager to the Offer, www.navigantcorp.com.
3. Shareholders who have not received the Letter of Offer can tender the shares in accordance with procedure described in clause 9.15 on 35 of Letter of Offer, which is reproduced as below:

**Procedure for Tendering the Shares in case of Non-Receipt of the Letter of Offer:**
Persons who have acquired equity shares but whose names do not appear in the register of members of the Target Company on the Identified date, or those who have not received the letter of offer, may also participate in this Offer. A shareholder may participate in the Offer by approaching their broker and tender Equity shares in the Open Offer as per the procedure mentioned in this Letter of Offer or in the Form of Acceptance-cum-Acknowledgement. The Letter of Offer along with Form of Acceptance-cum-Acknowledgement will be dispatched to all the eligible shareholders of the Target Company as on the Identified date. In case of non-receipt of the Letter of Offer, such eligible shareholders of the Target Company may download the same from the SEBI website (www.sebi.gov.in) or BSE website (www.bseindia.com) or Merchant Banker website (www.navigantcorp.com) or obtain a copy of the same from the Registrar to the Offer on providing suitable documentary evidence of holding of the Equity shares of the Target Company. Alternatively in case of non-receipt of the Letter of Offer, shareholders holding shares may participate in the Offer by providing their application in plain paper in writing signed by all shareholder, stating name, address, number of shares held, client Id number, DP name, DP ID number, number of shares tendered and other relevant documents such as physical share certificates and Form SH-4 in case of shares being held in physical form. Such Shareholders have to ensure that their order is entered in the electronic platform to be made available by the BSE before the closure of the Offer.
Capitalized terms used in this announcement, but not defined, shall have the same meaning assigned to them in the PA, DPS and LOF.

**ISSUED BY MANAGER TO THE OFFER FOR AND ON BEHALF OF THE ACQUIRERS**

Navigant Reinventing Business
**NAVIGANT CORPORATE ADVISORS LIMITED**
804, Meadows, Sahar Plaza Complex, J B Nagar, Andheri Kurla Road, Andheri East, Mumbai - 400059.
Tel No. +91 22 4120 4837 / 4973 5078
**Email id:** navigant@navigantcorp.com
**Website:** www.navigantcorp.com
**SEBI Registration No:** INM000012243
**Contact person:** Mr. Sarthak Vijlani

**Place : Mumbai**
**Date : February 14, 2025**

### ఏఐ కంటే మానవ మేధ గొప్పది

ఇప్పుడు దాదాపు ప్రతి రంగాన్ని ఏఐ (కృత్రిమ మేధ) టెక్నాలజీ శాసించే పరిస్థితి నెలకొంది. ఏఐతో పనులు సులువుగా నెరవేరుతుండడంతో, ప్రభుత్వాలు సైతం ఈ దిశగా అడుగులు వేస్తున్నాయి. అయితే, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేకని ఆలోచనలు మరోలా ఉన్నాయి. మీరు ప్రపంచంలోని ఏఐలు అన్నింటినీ తీసుకురండి... కానీ ఐదుగురు మనుషులు కలిసి పనిచేసిన దాంతో సమానం కాదు అని అన్నారు. ఏఐ కంటే మానవ మేధ గొప్పదని మీరే అంటారు అని వ్యాఖ్యానించారు. బొత్తిగా తెలియని సాంకేతిక నైపుణ్యాల కోసం పాకులాడడం కంటే, ఏఐ ప్రతిఫలించలేని స్వీకరణ సామర్థ్యాలను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ఏఐ ఎంతో యాంత్రికమైన వ్యవస్థ అని, ఇది మానవ శక్తిని పూర్తిగా భర్తీ చేయలేదని అభిప్రాయపడ్డారు. టెక్నాలజీ ఎంత అభివృద్ధి చెందినా, మనిషికి మాత్రమే సాధ్యమైన అంశాలు కొన్ని ఉంటాయని... పరస్పర సహకారం, సృజనాత్మకత, సానుభూతి, నాయకత్వం వంటి విషయాల్లో మానవ శక్తిని ఏఐ అధిగమించలేదని నందన్ నీలేకని వివరించారు. ఏఐ ఎంత యాంత్రికంగా మారుతుందో, మానవ గుణాలు అంత విలువైనవిగా మారతాయని పేర్కొన్నారు. ఏఐ ఎప్పుడూ సృష్టించలేదని, కేవలం అనుకరిస్తుందని నందన్ నీలేకని ఒక్క మాటలో తేల్చేశారు.

## మార్చి 30 కల్లా బీజేపీకి కొత్త అధ్యక్షుడు



**న్యూఢిల్లీ:** మార్చి 30వ తేదీలోగా బీజేపీకి కొత్త జాతీయ అధ్యక్షుడు రానున్నారు. పార్టీ రాష్ట్ర విభాగాల్లో ఎన్నికలు పూర్తికాగానే జాతీయ అధ్యక్షుడి ఎన్నికలు నిర్వహిస్తారు. జేపీ నడ్డా వారసుడిగా పార్టీ కొత్త జాతీయ అధ్యక్షుడి ఎన్నిక జనవరిలో జరగాల్సి ఉండగా, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు, పెండింగ్‌లో ఉన్న బీజేపీ రాష్ట్ర విభాగాల ఎన్నికలు కారణంగా అది వాయిదా పడుతూ వచ్చింది. పార్టీ రాజ్యాంగం ప్రకారం సగానికి సగం రాష్ట్ర విభాగాలకు ఎన్నికలు జరక్క ముందే జాతీయ అధ్యక్షుడి ఎన్నికల చేపట్టరాదు. ప్రస్తుతం 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలకు గాను 12 చోట్ల ఎన్నికలు పూర్తయ్యాయి. రాబోయే కొద్దివారాల్లో ఆరు రాష్ట్రాల్లో బీజేపీ ఎన్నికలు నిర్వహించే వీలుంది. జేపీ నడ్డా తొలుత 2019 జూన్ 17న పార్టీ వర్కింగ్ నేషనల్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టి 2020 జనవరి 20 వరకూ కొనసాగారు. 2020 జనవరి 20న పార్టీ 11వ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికై అప్పటి నుంచి పదవిలో కొనసాగుతున్నారు. బీజేపీ తొలి అధ్యక్షుడిగా అటల్ బిహారీ వాజ్‌పేయి 1980 నుంచి 1986 వరకూ పనిచేశారు. లాల్ కృష్ణ అద్వాణి పలుమార్లు పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు. 1986-1990, 1993-1998, 2004-2005 వరకూ ఆయన ఆ పదవిలో కొనసాగారు. మురళీ మనోహర్ జోషి 1991 నుంచి 1993 వరకూ, కుషబావు థాకరే 1998 నుంచి 2000 వరకూ, బంగారు లక్ష్మణ్ 2000-2001, కె జానా కృష్ణమూర్తి 2001-2002, ఎం వెంకయ్యనాడు 2002-2004, రాజ్‌నాథ్ సింగ్ 2005-2009, 2013-2014, నితిన్ గడ్కరి 2010-2013, అమిత్‌షా 2014-2017, 2017-2020 వరకూ పనిచేశారు. జేడీ నడ్డా 2020 నుంచి పార్టీ అధ్యక్షుడి పదవిలో కొనసాగుతున్నారు.

## దగ్గరవుతున్న థాకరేలు..
## పెళ్లి వేడుకలో మళ్లీ కలుసుకున్న సోదరులు



**ముంబై:** రాజకీయంగా విడిపోయిన కజిన్ బ్రదర్స్ శివసేన చీఫ్ ఉద్ధవ్ థాకరే మహారాష్ట్ర నవనిర్మాణ సేన చీఫ్ రాజ్ థాకరే మరోసారి కలుసుకున్నారు. ముంబైలోని అంధేరిలో ఆదివారంనాడు జరిగిన ప్రభుత్వ అధికారి మహేంద్ కల్యాణ్కర్ కుమారుడి వివాహానికి వీరిరువురూ హాజరయ్యారు. ఉద్ధవ్ థాకరే, ఆయన భార్య రష్మిని రాజ్ థాకరే కలుసుకోవడంతో ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుంటూ అహ్లాదంగా కనిపించారు. గత రెండు నెలల్లో పెళ్లి వేడుకల్లో థాకరే సోదరులు కలవడం ఇది మూడోసారి. దీంతో వీరి కలయికకు రాజకీయ ప్రాధాన్యం ఉండవచ్చంటూ ఊహాగానాలు వెలువడుతున్నాయి. కొద్దికాలంగా ఇటు అధికార మహాయుతి, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడి (ఎంవీఏ)లో లుకలుకలు మొదలయ్యాయనే ప్రచారం జరుగుతోంది. కూటముల్లో చీలకలు అనివార్యం కావచ్చని చెబుతున్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు కూడా జరగనుండటం, ఆయా పార్టీలు సొంతంగా బరిలోకి దిగుతామని ప్రకటిస్తున్న క్రమంలో థాకరే సోదరులు ఇటీవల వరుస కార్యక్రమాల్లో కలుస్తుండటం పలు ఊహాగానాలకు దారితీస్తోంది. ఇద్దరు సోదరులు తిరిగి చేతులు కలుపుతారనే ప్రచారం జరుగుతోంది. అవిభక్త శివసేనను 2005లో రాజ్‌థాకరే విడిచిపెట్టాడు. 2006లో సొంతంగా ఎంఎన్ఎస్ పార్టీని స్థాపించారు. గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎంవీఏలో భాగస్వామిగా ఉన్న శివసేన (యూబీటీ) 20 సీట్లు గెలుచుకోగా, ఎంఎన్ఎస్ ఒక్క సీటు కూడా దక్కించుకోలేకపోయింది. రాజ్‌థాకరే కుమారుడు కూడా ఓటమి చవిచూశాడు. ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసేందుకు శివసేన (యూబీటీ) ఇప్పటికే నిర్ణయం తీసుకోగా, రాజ్‌థాకరేను ఎంఎన్ఎస్ కలుపుకొని వెళ్తుందా, కలిసి పనిచేసేందుకు ఇద్దరు సోదరులు ముందుకు వస్తారా అనేది రాజకీయ వర్గాల్లో ఆసక్తిని పెంచుతోంది.

## మహాకుంభమేళాపై సోషల్ మీడియాలో
## తప్పుదారి పట్టించే కంటెంట్.. కేసులు నమోదు



**ఇంటర్నెట్ డెస్క్:** మహాకుంభమేళాపై తప్పుదారి పట్టించే కంటెంట్‌ను సోషల్ మీడియాలో పెట్టిన వారిపై కేసులు నమోదు చేసినట్టు మహాకుంభ్ డీఐజీ వైభవ్ కృష్ణ తెలిపారు. మొత్తం 140 సోషల్ మీడియా హ్యాండిల్స్‌పై 13 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్టు వెల్లించారు. ఇక రాబోయే మహా శివరాత్రి పండుగకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు కూడా ఆయన వెల్లడించారు. మహాకుంభ ప్రాంతంలో ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ఎంత పెద్ద జన సందోహానికైనా తాము పూర్తిస్థాయి సన్నద్ధతతో ఉన్నట్టు భరోసా ఇచ్చారు. ఇక కుంభమేళా సందర్భంగా ఆదివారం నాటి వరకూ త్రివేణి సంగమంలో దాదాపు 62 కోట్ల మంది పుణ్య స్నానాలు చేశారని ప్రభుత్వం ఓ ప్రకటనలో పేర్కొంది. ఇక ప్రయాణికుల రద్దీ నిర్వహణ కొరకు అధికారులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. అయోధ్య ధామ్ రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల భద్రత కోసం పలు చర్యలు తీసుకున్నారు. ఇక వచ్చే మహాశివరాత్రికి కూడా భారీగా భక్తజన సందోహం మహాకుంభ్‌కు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. శివరాత్రి రోజు స్నానాలకు సంబంధించి మహాకుంభ ప్రాంతంలో భారీ ఏర్పాట్లు చేశారు. అదనపు భద్రతా సిబ్బందిని నియమించాము. అన్ని చోట్ల బారికేడ్లు ఏర్పాటు చేశాము. పుణ్యస్నానికి కొచ్చిన ప్రయాణికులు వేచి చూసేందుకు హెూల్డింగ్ ఏరియా కూడా సిద్ధం చేశాము" అని తెలిపారు. రద్దీ కారణంగా అవాంఛిత ఘటనలు జరగకుండా రైళ్లకు సంబంధించి ఎక్కడిక్కడ అనౌన్స్‌మెంట్లు వినిపించేలా స్పీకర్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

# బ్రాండ్ ఆంధ్ర పూర్వ వైభవం





-మొదటిపేజీ తరువాయి

విపత్కర పరిస్థితి గురించి నేను ఈ సభలో గతంలో చేసిన ప్రసంగాన్ని సభ దష్టికి తీసుకొస్తున్నాను. గత ఐదేళ్లలో (2019%-%24) జరిగిన దుర్మార్గపు పాలన రాష్ట్రాన్ని ఆర్థిక పతనం అంచుకు చేర్చింది. గత ప్రభుత్వం వల్ల రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని ఏడు శ్వేతపత్రాల ద్వారా ప్రజలకు తెలియజేశాను. ఈ శ్వేతపత్రాలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దుర్వినియోగాన్ని బయటపెట్టాయి. రాష్ట్ర వనరుల మళ్లింపు, సహజవనరుల దోపిడీ, ఎక్సైజ్, ఇసుక తవ్వకాల్లో లోపభూయిష్ట విధానాలతో రాష్ట్ర ఆదాయానికి గండిపడటం, ప్రభుత్వ పన్నులను దారి మళ్లించడం ద్వారా 25 సంవత్సరాల భవిష్యత్తు ఆదాయాన్ని కోల్పోవడం, అధిక రుణ స్థాయి మరియు అధిక వడ్డీ రేట్లకు రుణాలు తీసుకోవడం, భారత ప్రభుత్వ మార్గదర్శకాలను ఉల్లంఘించి రుణాలు తీసుకోవడం, కేంద్ర ప్రాయోజిత పథకం నిధుల మళ్లింపు, అన్ని ప్రాజెక్టులను స్తంభింపజేయడం ద్వారా నీటిపారుదల రంగం పతనం, ఇంధన రంగం విధ్వంసం, రూ.1.35 లక్షల కోట్ల మేర అప్పులు ఉన్నాయి. అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుండే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారి దార్శనిక నాయకత్వంలో నా ప్రభుత్వం ఆరు హామీలను అమలు చేసేందుకు, ప్రజల సంక్షేమం కోసం, రాష్ట్ర పునరుజ్జీవనం కోసం నిరంతరం కషి చేస్తూ బ్రాండ్ ఆంధ్ర పూర్వ వైభవాన్ని పునరుద్ధరించడం ప్రారంభించాము. మొదటి కొద్ది రోజుల్లోనే, మేము మా వాగ్దానాలను నెరవేర్చడానికి మరియు ప్రజల జీవితాలలో స్పష్టమైన మెరుగుదలలను తీసుకురావడానికి నిర్ణయాత్మక చర్యలు తీసుకున్నాము. అవేవంటే, ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేయడం, సామాజిక భద్రతా పింఛన్లను రూ.4,000 లకు పెంచడం, విద్యా రంగాన్ని బలోపేతం చేయడం కోసం 16,347 మంది ఉపాధ్యాయుల నియామకానికి మెగా డిఎస్సిని ప్రకటించడం, ఉపాధి అవకాశాలను అంచనా వేయడానికి మరియు పెంచడానికి నైపుణ్య గణనను నిర్వహించడం, 204 అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, గ్రామీణ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, గుంతలు లేని రోడ్ల కోసం మిషన్, ఉచిత ఇసుక పాలసీ విధానం అమలు. గత ప్రభుత్వం నిలిపివేసిన 93 కేంద్ర ప్రాయోజిత పథకాల్లో 74 పథకాలను పునరుద్ధరించి రూ.9,371 కోట్ల అప్పులు తీర్చాం. ఇది ప్రస్తుత మరియు భవిష్యత్తు సంవత్సరాలకు భారత ప్రభుత్వం నుండి మరిన్ని విడుదలలకు ప్రేరేపించింది. ఆర్థిక కార్యకలాపాలను పునరుద్ధరించడానికి, బ్రాండ్ ఆంధ్రప్రదేశ్‌పై విశ్వాసాన్ని పునరుద్ధరించడానికి నీటిపారుదల, రోడ్లు, ఇతర పనులకు సంబంధించి రూ.10,125 కోట్ల బిల్లులను క్లియర్ చేశాం. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రూ.2,488 కోట్ల ఆర్థిక సంఘం గ్రాంట్లను విడుదల చేయడం ద్వారా స్థానిక పాలనను బలోపేతం చేశాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తిరిగి నిర్మిస్తామని ఇటీవల శాసనసభ ఎన్నికలలో ఎన్.డి.ఏ. హామీ ఇచ్చినట్లుగా పోలవరం నీటిపారుదల ప్రాజెక్టు, అమరావతి రాజధాని ప్రాజెక్టును మళ్లీ పట్టాలెక్కించాం. విశాఖ ఉక్కు కర్మాగారం పునరుద్ధరణ, కొత్త రైల్వే జోన్ ఏర్పాటు హామీలను నెరవేర్చాలనే మా నిబద్ధతకు ఇది నిదర్శనం. సుస్థిర వద్ధి, శ్రేయస్సుకు దోహదపడే 22 కొత్త విధానాలను ప్రారంభించడం ద్వారా బలమైన పునాది వేశాం. నా ప్రభుత్వం పది సూత్రాలు %-% స్వర్ణాంధ్ర 2047 సుభిక్ష భవిష్యత్తు కోసం మన దార్శనికతను నిర్వచించే పది మార్గదర్శక సూత్రాలను రూపొందించింది. ఇందులో పూర్తిగా పేదరికం నిర్మూలన, మానవ వనరుల అభివద్ధి %-% జనాభా నియంత్రణ, నైపుణ్యం పెంపుదల మరియు ఉపాధికల్పన, నీటి భద్రత, రైతు%-%అగ్రిటెక్, గ్లోబల్ బెస్ట్ లాజిస్టిక్స్, వ్యయ నియంత్రణ, విద్యుత్ %-% ఇంధనం, ఉత్పత్తి పరిపూర్ణత, స్వచ్ఛాంధ్ర, విస్తత సాంకేతికత ఏకీకరణ స్వర్ణాంధ్ర :2047, వికసిత్ భారత్ దార్శనికతతో నా ప్రభుత్వం 'పీపుల్ ఫస్ట్' విధానంతో స్వర్ణాంధ్ర సాధించడానికి సమగ్ర రోడ్ మ్యాప్‌ను అమలు చేస్తోంది.

మేము ఆలయ అర్చకుల గౌరవ వేతనాన్ని రూ.15,000 లకు, నాయీబ్రాహ్మణుల గౌరవ వేతనాన్ని రూ.25,000 లకు పెంచడం జరిగింది. నిరుద్యోగ వేద విద్యార్థులకు నెలకు రూ.3,000 ల భత్యాన్ని ఇవ్వడమవుతున్నది. వరుసగా రూ.10,000, రూ.5,000 చెల్లిస్తున్న ఇమామ్‌ులు, మౌజాన్లకు పెండింగులో ఉన్న గౌరవ వేతనాలను ఇటీవల విడుదల చేయడం జరిగింది. వ్యవసాయం, ఆహారపు అలవాట్లు మరియు ఆరోగ్యం మధ్య అనుసంధానంపై దష్టి పెట్టడం ద్వారా మన జనాభా యొక్క మారుతున్న ధోరణులను కూడా మేము పరిష్కరిస్తున్నాం. ప్రోటీన్ అధికంగా ఉండే గుడ్లు మరియు సేంద్రీయ ఉత్పత్తులు వంటి ఆరోగ్యకరమైన ఆహార ఎంపికలను ప్రజలు ఎక్కువగా ఎంచుకుంటున్నారు మరియు ఆంధ్రప్రదేశ్ ఈ మార్పులో అగ్రగామిగా ఉంది. సాంకేతికత, నివారక సంరక్షణ మరియు సంపూర్ణ ఆరోగ్య విధానాలను సమ్మిళితం చేయడం ద్వారా, మేము ఆరోగ్యకరమైన, మరింత సమర్థవంతమైన సమాజాన్ని నిర్మిస్తున్నాం, భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కోవటానికి సిద్ధంగా ఉన్నాం.

కరవు రహిత రాష్ట్ర లక్ష్యాన్ని సాధించే దిశగా, మా ప్రభుత్వం పోలవరం నుండి బనకచెర్ల నదీ అనుసంధాన ప్రాజెక్టుకు రూపకల్పన చేసింది. ఇది లింక్ కాలువ ద్వారా గోదావరి నది నుండి బనకచెర్ల హెడ్ రెగ్యులేటర్‌కు నీటిని బదిలీ చేస్తుంది. ఈ పరివర్తనాత్మక ప్రాజెక్టు కేవలం సాగు నీటిపారుదలకు సంబంధించినది మాత్రమే కాదు, ఇది జీవితాలను మార్చడం, కరువును అభివద్ధిగా, కొరతను సమద్ధిగా మరియు నిరాశను నమ్మకంగా మారుస్తున్నది. ఒకప్పుడు సుదూర స్వప్నంగా ఉన్న నీరు ఇప్పుడు సాకారమై, రాయలసీమను నీటి సురక్షిత ప్రాంతంగా మార్చనుంది. రాబోయే ఐదు సంవత్సరాలలో ప్రకతి సేద్య అనుసరణను 10.68 లక్షల మంది రైతుల నుంచి 50 లక్షల మంది రైతులకు పెంచడానికి, విస్తీర్ణాన్ని 4.95 లక్షల హెక్టార్ల నుంచి 20 లక్షల హెక్టార్లకు పెంచి, ప్రకతి సేద్యంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా చేయాలనే లక్ష్యంతో ప్రకతి సేద్య పద్ధతులను అవలంభించేలా మేము రైతులను ప్రోత్సహిస్తున్నాం అని గవర్నర్ వెల్లడించారు.

# టీడీపీ హామీలు మోసాలుగానే మిగిలాయి

-మొదటిపేజీ తరువాయి

పోరాటం చేయాలి. ప్రజలకు తోడుగా ఉంటూ, వారితో మమేకమ్కెతే గెలుపు సాధించినట్లే. అందుకనే ప్రజా సమస్యలప్కె పోరాటంలో వెనుకడుగు వేయవద్దు. మనం వేసే ప్రతి అడుగు పార్టీ ప్రతిష్టను పెంచేదిలా ఉండాలి. ఎక్కడా రాజీ పడకూడదు. ఈ ప్రభుత్వాన్ని చూసి భయపడాల్సిన అవసరం లేదు. ప్రతి ఒక్కరికీ నేను భరోసా ఇస్తున్నాను. మీ భవిష్యత్తుకు నాది భరోసా. నేను మరో 30 ఏళ్లు రాజకీయాలు చేస్తాను. ప్రతిపక్షంలో మన సమర్థతను నిరూపించుకోవడానికి ఇదొక అవకాశం. పార్టీ కోసం, ప్రజల కోసం గట్టిగా పని చేస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది. కళ్లు మూసుకుని, తెరిచేలోగా ఏడాది గడిచిపోతుంది. జమిలి ఎన్నికలు అంటున్నారు. అదే జరిగితే ఎన్నికలు మరింత ముందుగా వస్తాయి. అందుకే ప్రజా సమస్యల విషయంలో ఎక్కడా రాజీ వద్దు. ప్రజల తరపున గొంతు విప్పే విషయంలో ఎక్కడా తగ్గాల్సిన అవసరం లేదు. రాజకీయాల్లో మనం విలువలు, విశ్వసనీయత పాటిస్తున్నాం కాబట్టే ఎన్నో క్లిష్ట పరిస్థితులు అధిగమించాం. అసెంబ్లీలో మనం తప్ప వేరే ప్రతిపక్షం లేదు. ప్రతిపక్ష హెూదా విషయంలో అధికార పార్టీ వ్కెఖరిని ప్రజలకు తేటతెల్లం చేసేందుకే ఇవాళ అసెంబ్లీకి వెళ్లాం. మనకు ప్రతిపక్ష హెూదా ఇస్తే.. హక్కుగా మనకు



సమయం ఇవ్వాల్సి వస్తుంది. సభా నాయకుడికి దాదాపు సమానమ్కెన స్థాయిలో సమయం ఇవ్వాల్సి ఉంటుంది. అందుకనే ప్రతిపక్ష హెూదాను ఇచ్చేందుకు ముందుకు రావడం లేదు. ఆ విధంగా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. సభలో ప్రతిపక్షం స్వరం వినాలి. తప్పులుంటే సరిదిద్దుకోవాలి. కాగా, సమావేశంలో మాట్లాడిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూటమి ప్రభుత్వం అన్యాయంగా ఇళ్ల పట్టాలు రద్దు చేస్తోందని ప్రస్తావించారు. దీనిప్కె స్పందించిన వ్కెయస్ జగన్.. మన హయాంలో 31 లక్షల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చాం. పార్టీలు చూడకుండా, పక్షపాతం లేకుండా ఇళ్ల పట్టాలు ఇచ్చాం. ఎవర్కెనా ఇల్లు కట్టుకోకపోతే ప్రభుత్వమే వారికి ఇల్లు మంజూరు చేసి ఇవ్వాలి. అంతేకానీ పేదలప్కె కక్ష కట్టి పట్టాలు రద్దు చేయడం ఏంటి? పట్టాలు రద్దు చేస్తే తప్పకుండా కోర్టును ఆశ్రయిస్తాం. కాలనీలు పేర్లు కూడా మారుస్తున్నారని కూడా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రస్తావించగా.. ఎవరు ఇళ్లస్థలాలిచ్చారో, ఎవరు కాలనీలు ఏర్పాటు చేశారో ప్రజలకు తెలుసు. విజయవాడలో అంబేద్కర్ స్మతివనాన్ని మనమే నిర్మించాం. కానీ పేరు తీసేయాలన్న ఉద్దేశంతో ఏకంగా అంబేడ్కర్ విగ్రహం మీదే దాడికి దిగారు. ప్రభుత్వ ఆదేశాలతోనే అదంతా జరిగింది. అధికారులే స్వయంగా దానికి ఒడిగట్టారు. మరి స్మతివనం ఎవరు కట్టారో ప్రజలకు తెలియదా? ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) ద్వారా ప్రజలకు రూ.2.73 లక్షల కోట్లు ఇచ్చి మంచి చేశాం. మనమిచ్చిన పథకాలన్నీ రద్దు చేశారు. నోటి దాకా వచ్చిన కూడును తీసేశారు. టీడీపీ వాళ్లు ఇస్తామన్న పథకాలన్నీ మోసాలుగా మిగిలాయని ఈ సందర్భంగా వ్కెయస్ జగన్ గుర్తు చేశారు.

# ఏపీకి టెస్లా కంపెనీ

**విజయవాడ :** ప్రపంచ ప్రఖ్యాత గాంచిన టెస్లా కంపెనీ ఆంధ్రప్రదేశ్ కు వచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా పర్యటనలో టెస్లా కంపెనీ ఎలాన్ మస్క్ తో సమావేశమయినప్పుడు భారత్ కు వచ్చేందుకు అంగీకారం కుదిరింది. అయితే న్యూ ఢిల్లీ, ముంబయిలో టెస్లా కంపెనీ కార్యాలయాలను ప్రారంభించడమే కాకుండా అందుకు అవసరమైన సిబ్బందిని కూడా నియమించేందుకు టెస్లా కంపెనీ సిద్ధమయింది. ఢిల్లీతో పాటు ముంబయిలో తొలుత షోరూంలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అయితే టెస్లా కంపెనీ వాహనాల తయారీ పరిశ్రమ ఎక్కడ ఏర్పాటు చేస్తుంది చెప్పలేదు. అందుకోసం మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలు పోటీ పడుతున్నాయి అయితే ఎలాన్ మస్క్ మదిలో ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటు చేయడంపై సానుకూలతగా ఉన్నారని చెబుతున్నారు. ఏపీ ప్రభుత్వం ఇస్తున్న రాయితీలతో పాటు ఇప్పటికే అనంతపురంలో కియా పరిశ్రమ కార్ల ఉత్పత్తిని తయారు చేస్తూ గణనీయమైన ప్రగతిని సాధించింది. అనంతపురం జిల్లాలో ఉన్న ఈ పరిశ్రమ కు దగ్గరలోనే బెంగళూరు ఉండటంతో కార్ల రవాణా కూడా సులువుగా మారనుంది. అనేకచోట్లకు కార్గో విమానాల ద్వారా పంపేందుకు సులువుగా మారింది. దీంతో పాటు చిత్తూరు జిల్లాలోని శ్రీసిటీని కూడా పరిశీలనలో ఉందంటున్నారు. ఇది తమిళనాడుకు దగ్గరగా ఉండటం, అంతర్జాతీయ ఎయిర్ పోర్టు, సముద్రం ద్వారా కార్లను పంపే సౌకర్యం ఉండటంతో దీనిని కూడా పరిశీలస్తున్నారని తెలిసింది. అయితే దీనిపై ఇంకా క్లారిటీ రాలేదు. అయితే చంద్రబాబు ఈ విషయంలో రెండడుగులు ముందుకు వేసి టెస్లా కంపెనీని ఏపీకి తెచ్చేందుకు అన్ని రకాల ప్రయత్నిస్తున్నారు. పొలిటికల్ లాబీయింగ్ తో పాటు తనకున్నఅనుభవాన్నిజోడించి టెస్లా కంపెనీని ఏపీకి తీసుకు వచ్చి ప్రత్యర్థుల నోళ్లను మూయించాలని భావిస్తున్నారు. గత ఏడాది అమెరికాలో పర్యటించిన మంత్రి నారా లోకేశ్ కూడా టెస్లా సీఎఫ్ఓవైభవ్ తనేజాకు ఏపీలో సానుకూలపరిస్థితులు వివరించారు. ప్రెజెంటేషన్ కూడా ఇచ్చారు. టెస్లా అధినేత ఎలాన్ మస్క్ తో సంబంధాలున్న వారందరితో పెద్దయెత్తున లాబీయింగ్ చేయించేందుకు సిద్ధపడుతున్నారు. స్లా ఎలక్ట్రిక్ వాహనాల తయారీ ప్లాంట్ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గట్టిగా కృషిచేస్తున్నట్లు ఎకనమిక్ టైమ్స్ తన కథనంలో పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక అభివృద్ధి బోర్డు ఆంధ్రప్రదేశ్‌ను టెస్లాకు అనువైన గమ్యస్థానంగా మార్చుతున్నట్లు తెలిపింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న పోర్టుల అనుసంధానం, భూమి లభ్యత.. టెస్లా ప్లాంట్ ఏర్పాటుకు ఉపయోగపడతాయని ఏపీ ప్రభుత్వం తెలియజేసినట్లు సమాచారం. మరోవైపు 2024 అక్టోబర్‌లోనే టెస్లా కంపెనీతో ఏపీ ప్రభుత్వం చర్చలు ప్రారంభించింది. అప్పట్లో అమెరికాలో పర్యటించిన మంత్రి నారా లోకేష్ టెస్లా సీఎఫ్‌వో వైభవ్ తనేజాతో భేటీ అయ్యారు. ఈ విషయంపై చర్చించారు. తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఎలాన్ మస్క్ భేటీతో ప్లాంట్ ఏర్పాటు అంశం మరోసారి తెరపైకి వచ్చింది.మరోవైపు టెస్లా కంపెనీని ఆకర్షించేందుకు ఏపీ ప్రభుత్వం పలు ప్రోత్సాహకాలు ఆఫర్ చేసినట్లు తెలిసింది. అవసరమైన భూమిని సైతం అందించేందుకు సిద్ధమైనట్లు సమాచారం. అయితే టెస్లా కంపెనీ తొలుత కార్ల దిగుమతిపైనే ఫోకస్ పెట్టినట్లు సమాచారం. ఆ తర్వాతే పూర్తి స్థాయి తయారీ ప్లాంట్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు తెలిసింది. మరి ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న చొరవ ఏ మేరకు వర్కవుట్ అవుతుంది.. టెస్లా కంపెనీ ఏపీకి వస్తుందా అనేది ఆసక్తికరంగా మారింది. మరోవైపు ఏపీలో ఇప్పటికే కియా కార్ల పరిశ్రమ ఏర్పాటైన సంగతి తెలిసిందే. అనంతపురం జిల్లాలో కియా కార్ల ప్లాంట్ ఏర్పాటు చేసింది. ఈ ప్లాంట్ నుంచి ఇప్పటికే కార్ల ఉత్పత్తి, అమ్మకాలు కూడా జరుగుతున్నాయి.నిజంగా ఏపీ టెస్లాకు వస్తే మాత్రం చంద్రబాబు అధికారం చేపట్టిన తొలి ఏడాది పెట్టుబడుల రంగంలో అద్భుతమైన ప్రగతిని సాధించినట్లే. ఈ విషయం నేషనల్ మీడియాలో కూడా రావడంతో ఇతర రాష్ట్రాల

## ప్రతిపక్షమంటే ప్రజల పక్షం

-మొదటిపేజీ తరువాయి

వైయస్ఆర్‌సీపీ సభ్యులు ఆందోళనకు దిగారు. ప్రజా సమస్యలు వినిపించేందుకు ప్రధాన ప్రతిపక్ష హెూదా ఇవ్వాలని, రెడ్‌బుక్ రాజ్యాంగం నుంచి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని నినాదాలు చేశారు. అయినా స్పందన లేకపోవడంతో వైయస్ఆర్‌సీపీ నిరసనకు దిగింది. ఈ క్రమంలో వైయస్ జగన్ నేతత్వంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలంతా సభ నుంచి వాకౌట్ చేసి బయటకు వచ్చేశారు. అనంతరం మీడియా పాయింట్ వద్ద బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ..ఇవాళ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. వైయస్ఆర్‌సీపీకి ప్రతిపక్ష హెూదా ఇవ్వాలని కోరితే ఇటు గవర్నర్ నుంచి, అటు స్పీకర్ నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో.. గవర్నర్ ప్రసంగాన్ని వైయస్ఆర్‌సీపీ బాయ్‌కాట్ చేసిందని తెలిపారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని సభలో కోరామన్నారు. ప్రతిపక్షమంటే ప్రజల పక్షమని, ప్రతిపక్ష హెూదా ఇవ్వాలని గవర్నన్ ప్రసంగంలో డిమాండ్ చేశామన్నారు. సభలో ఉండేది ఒకటి అధికార పక్షం, మరోకటి ప్రతిపక్ష పక్షమన్నారు. ఆ హెూదాకు ఎంతో విలువ ఉంటుందని, ప్రజల గొంతుక వినపడాలంటే.. మాకు ప్రతిపక్ష హెూదా ఇవ్వా ల్సిందేనని ఖరాకండిగా చెప్పారు. ప్రజలు, రైతుల కష్టాలు చెప్పాలంటే ప్రతిపక్షం ఉండాల్సిందే అన్నారు. అందుకే వైయస్ఆర్‌సీపీకి ప్రతిపక్ష హెూదా ఇవ్వాలని ముక్తకంఠంతో నినదించామన్నారు.

రాష్ట్రంలో ప్రజలు చాలా ఇబ్బందుల్లో ఉన్నారని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. రైతుల బాధలపై ప్రభుత్వం నుంచి ఎలాంటి చర్యలు లేవని మండిపడ్డారు. కేంద్రంతో మాట్లాడుతున్నాం.. ప్రయత్నిస్తున్నాం అని మాత్రమే చంద్రబాబు చెబుతున్నారని, ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ధ్వజమెత్తారు. మిర్చికి వెంటనే మద్ధతు ధర ప్రకటించాలని మేం రైతుల తరపున పోరాడితే కేసులు పెడుతున్నారని ఆక్షేపించారు. ర్కెతుల సమస్యలకు ఎన్నికల కోడ్ అడ్డొస్తుందని, మ్యూజికల్ న్కెట్ లకు ఎన్నికల కోడ్ వర్తించదా అని ప్రశ్నించారు. కూటమి గ్యారెంటీ అంటేనే మోసం అని అర్థం అవుతుందన్నారు. తొమ్మది నెలలు గడుస్తున్నా సూపర్ సిక్స్ హామీల అమలు నోచుకోలేదన్నారు. అందుకే ప్రజా సమస్యలపై క్షేత్ర స్థాయిలో పోరాటం చేస్తామని, ప్రభుత్వ చొక్కా పట్టుకుంటామని హెచ్చరించారు.

## జనసేన ఉండగా ప్రతిపక్షం ఎలా ఇస్తారు?

-మొదటిపేజీ తరువాయి

హెూదా ఎలా ఇస్తారు?. జనసేన కంటే ఒక్క సీటు వచ్చి ఉన్నా వాళ్లకు ప్రతిపక్ష హెూదా దక్కేది. ఓట్ల శాతం ప్రకారం ప్రతిపక్ష హెూదా కావాలని అనుకుంటే గనుక జర్మనీకి వెళ్లాలి. ఎందుకంటే అక్కడ మాత్రమే అది సాధ్యమవుతుంది. ఇవాళ గవర్నర్ ప్రసంగాన్ని వైఎస్సార్‌సీపీ బహిష్కరించడం కరెక్ట్ కాదు. అది ఎవరో ఇచ్చేది కాదు. గౌరవీనయులైన సీఎం చంద్రబాబుగారి చేతిలో అది లేదు. దానికి రూల్స్ రెగ్యులేషన్స్ ఉన్నాయి. ఈ ఐదేళ్లలో మీకు ప్రతిపక్ష హెూదా ఇవ్వబడదు. దానికి మీరు ప్రిపేర్ అవ్వండి" అని పవన్ వైఎస్సార్‌సీపీని ఉద్దేశించి అన్నారు.

"వైకాపా సభ్యులు ప్రతిపక్ష హెూదా కోరుతున్నారు. సభలో రెండో అతిపెద్ద పార్టీ జనసేన. మాకంటే ఒక్క సీటు ఎక్కువ వచ్చినా వాళ్లకి ఆ హెూదా దక్కేది. ప్రతిపక్ష హెూదా ఇవ్వకపోతే సభను అడ్డుకుంటామని చెప్పడం సరికాదు. ప్రజలు ఇచ్చిన 11 సీట్లను గౌరవించి అసెంబ్లీకి రండి.. సమస్యలు, ప్రభుత్వ లోటుపాట్లు తెలియజేయండి. సంఖ్యకు అనుగుణంగా స్పీకర్ సమయం కేటాయిస్తారు. వైకాపా సభ్యులు హుందాగా ప్రవర్తించాలి. సభకు రాగానే ఆందోళన చేయడం ఆ పార్టీ దిగజారుడుతనానికి నిదర్శనం. ఫిక్స్ అయిపోండి.. 11 సీట్లతో ఈ ఐదేళ్లు వైకాపాకు ప్రతిపక్ష హెూదా రాదు. వాళ్లని అవమాన పరచాలనో.. తగ్గించాలనో కాదు. ఆ హెూదా ఇవ్వడానికి నిబంధనలు ఉన్నాయి. దాన్ని దృష్టిలో పెట్టుకుని వైకాపా సభ్యులు ప్రవర్తించాలి. ఓట్ల శాతాన్ని దృష్టిలో పెట్టుకుంటే వారు జర్మనీ వెళ్లిపోవాలి" అని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.

ఆయన నాయకత్వం చాలా అవసరం.. పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు

అమరావతి: "ఒక వ్యక్తి ధైర్యం మెజార్టీ కలిగిస్తుంది" లీ క్వాన్ యూ దీనికి పరిపూర్ణ చిహ్నం, సంపూర్ణ సంకల్పం, నాయకత్వం ద్వారా దేశం ఆకాంక్షలను వాస్తవంగా మారుస్తుందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. సింగపూర్ సాధారణ మత్స్యకార గ్రామం నుంచి గ్లోబల్ పవర్‌హౌస్‌కు ప్రయాణించడం గొప్ప అని కొనియాడారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్‌లో పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. లీ క్వాన్ యూ దూరదృష్టి, నాయకత్వం, సంకల్పానికి నిదర్శనమని ప్రశంసించారు. హార్డ్ ట్రూత్స్ మరియు వన్ మ్యాన్స్ వ్యూ ఆఫ్ ది వరల్డ్ అనే ఆలోచనాత్మక బహుమతి కోసం రిపబ్లిక్ ఆఫ్ సింగపూర్ కాన్సులేట్ జనరల్ మిస్టర్ ఎడ్గార్ పాంగ్ మరియు కాన్సుల్ శ్రీమతి వైష్ణవికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ అమూల్యమైన పుస్తకాలు పాలన, నాయకత్వం గురించి లోతైన అంతర్దృష్టులను అందిస్తాయని చెప్పుకొచ్చారు. సింగపూర్, ఆంధ్రప్రదేశ్ మధ్య భాగస్వామ్య పురోగతి భవిష్యత్తును నిర్మించడానికి మా సంబంధాలను బలోపేతం చేయడానికి ఎదురు చూస్తున్నామని అన్నారు. ఇది భారతదేశ సంబంధాన్ని బలోపేతం చేస్తుందని పవన్ కల్యాణ్ తెలిపారు.

# వైసీపీలో నెంబర్ 2 ఎవరు...

విజయనగరం

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో నెంబర్ 2 ఎవరు? విజయసాయిరెడ్డి స్థానాన్ని భర్తీ చేసేది ఎవరు? పొలిటికల్ సర్కిల్లో ఇదే ఆసక్తికర చర్చ. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత చాలామంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు పార్టీకి గుడ్ బై చెబుతున్నారు. ఇప్పటికీ అదే పరంపర కొనసాగుతోంది. రాజ్యసభ సభ్యులతో పాటు ఎమ్మెల్సీలు సైతం పదవులకు రాజీనామా చేశారు. పార్టీలో నెంబర్ 2 అంటూ గుర్తింపు పొందిన విజయసాయిరెడ్డి సైతం రాజీనామా చేశారు. ఏ రాజకీయ పార్టీలో చేరలేదు. వ్యవసాయం చేసుకుంటానని చెప్పుకొచ్చారు. అయితే విజయసాయిరెడ్డి తర్వాత ఆ స్థాయిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పావులు కదిపిన నేత ఎవరు అంటే మాత్రం సమాధానం దొరకడం లేదు.వాస్తవానికి నెంబర్ 2 అంటూ విజయ సాయి రెడ్డితర్వాత చాలామంది ఉండేవారు. ముఖ్యంగా సజ్జల రామకృష్ణారెడ్డి ప్రముఖంగా వ్యవహరించేవారు. పార్టీతో పాటు ప్రభుత్వంలో చాలా యాక్టివ్ గా పని చేసేవారు. జగన్మోహన్ రెడ్డి సైతం ఎంతో ప్రాధాన్యం ఇచ్చేవారు. ఒకానొక దశలో విజయసాయిరెడ్డిని సైడ్ చేసి నెంబర్ 2 స్థానాన్ని ఆక్రమించుకున్నారు సజ్జల రామకృష్ణారెడ్డి. అయితే ఎన్నికల ఫలితాల అనంతరం సజ్జల యాక్టివ్ తగ్గించారు. జగన్మోహన్ రెడ్డి ప్రాధాన్యమిస్తున్న మునుపటిలా యాక్టివ్ గా లేరు. దీంతో నెంబర్ 2 స్థానం అనేది ఖాళీగా ఉండిపోయింది. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వంటి సీనియర్ ఉన్న ఆయన కుమారుడు మిధున్ రెడ్డి ఢిల్లీ వ్యవహారాలు చూస్తున్నారు. కేవలం తెర వెనుక వ్యూహాలను మాత్రమే పెద్దిరెడ్డి రచించగలరు.అయితే ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో నెంబర్ 2 అంటే గుర్తుకొస్తున్నారు బొత్స సత్యనారాయణ. ఆయన మాజీ మంత్రి, ఆపై ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా పనిచేశారు. ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో లీడ్ రోల్ పోషిస్తున్నారు. ఉభయగోదావరి జిల్లాల పార్టీ కోఆర్డినేటర్ గా ఉన్నారు. ఆపై విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అయ్యారు. క్యాబినెట్ హోదాతో సమానమైన శాసనమండలిలో విపక్ష నేతగా కొనసాగుతున్నారు. తరచూ మీడియా ముందుకు వస్తున్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్నారు. బొత్స సత్యనారాయణ తో సమకాలీకులైన నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. కానీ వారు ఎవరు ముందుకు రావడం లేదు.

ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలపై దాడులతో పాటు కేసులు పెరుగుతున్నాయి. మరోవైపు జగన్మోహన్ రెడ్డి భద్రతపై కూటమి ప్రభుత్వం వివక్ష చూపుతోంది. దీనిపై తాజాగా గవర్నర్కు ఫిర్యాదు చేసింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బృందం. దానికి సారథ్యం వహించారు బొత్స సత్యనారాయణ. మీడియా ముందుకు వచ్చి కూడా మాట్లాడారు. విశాఖలో ప్రత్యేక ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేశారు. దీంతో పార్టీలో ఇప్పుడు నెంబర్ 2 పాత్రలో బొత్స సత్యనారాయణ ఉన్నట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో ప్రచారం నడుస్తోంది. జగన్మోహన్ రెడ్డి సైతం బొత్సకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలుస్తోంది.

## సంపాదకీయం

# స్మార్ట్ ఫోన్ ప్రాణ మిత్రుడా!

స్మార్ట్ ఫోన్ లేని వాడు నేటి డిజిటల్ యుగపు మనిషే కాదు అనే విపరీతమైన రోజులు వచ్చాయి. ఇంటర్నెట్ వాడకపోతే మానసిక దిగులు పెరుగుతుంది. వాట్సాప్, ఫేస్‌బుక్‌లు చూడకపోతే ముద్ద దిగడం లేదు. స్మార్ట్ ఫోన్ జేబులో లేక పోతే క్షణం గడవడం లేదు. స్మార్ట్ ఫోన్‌ను ఇంట్లో మరచిపోతే ఊపిరి ఆగినంత పని అవుతుంది. అన్నింటి కన్నా స్మార్ట్ ఫోన్ మిన్న అయిపోయింది. ఇటీవల విదేశీ విశ్వవిద్యాలయం చేసిన సర్వేలో ఆసక్తికరమైన, ప్రమాదకరమైన అంశాలు వెలుగులోకి వచ్చాయి. తమ ఆప్త మిత్రుల కన్న స్మార్ట్ ఫోన్ మిన్న అని 37 శాతం మంది అభిప్రాయపడగా, తమ తల్లిదండ్రుల కన్న స్మార్ట్ ఫోన్ ముఖ్యమని 29 శాతం యువత తెలుపడం మన స్మార్ట్ ఫోన్ బలహీనతను స్పష్టం చేస్తున్నది. మూడు నెలల పిల్లాడు సహితం స్మార్ట్ ఫోన్ బొమ్మ చూపకపోతే ముద్ద మింగడం లేదు. మన ముఖ్యమైన విధులను సహితం పక్కన పెట్టి స్మార్ట్ ఫోన్ సామాజిక మాధ్యమ సాగరంలో ఈదుతున్నాం. నేడో రేపో స్మార్ట్ ఫోన్ సొరచేపగా మారి మన భవిష్యత్తును మింగేయ చూస్తున్నది. స్మార్ట్ ఫోన్ ఎంత మాయ చేస్తున్నది ? నాతో నేను మాట్లాడడమే ఎప్పుడో మానేసా. అమ్మనాన్నలతో ముచ్చట్లు లేవు, స్నేహితులు పలుచబడుతున్నారు. ఒంటరితనం మానసిక వ్యాధిగా మారుతున్నది. చికాకు పెరుగుతున్నది. అన్నం తినాలని పించదు. మైదాన ఆటలు అంతరించి పోతున్నాయి. ఏకాగ్రత మంటగలుస్తున్నది. మానవ సంబంధాలు పలుచబడి పోతున్నాయి. భార్య సహితం పరాయి స్త్రీగా మిగిలి పోతున్నది. భార్యను భర్తకు, తల్లిని పిల్లకు, తండ్రిని కొడుక్కు, విద్యార్థిని చదువుకు దూరం చేస్తున్నది. తల్లితండ్రులు అవసరాలను తీర్చే యంత్రాలుగా మారిపోయారు. స్మార్ట్ ఫోన్ ప్రమాదకరంగా మారి మానసిక, సమయ ఒత్తిడిని పెంచుతూ, ఆదుర్దా, నిరాశ, అనవసర ఆవేశాలకు ఆజ్యం పోస్తున్నది. మన సాధారణ ప్రవర్తనను కొన్ని మాసాల్లో మార్చివేయగల అతి తెలివిగల ఎలక్ట్రానిక్ సాధనంగా స్మార్ట్ ఫోన్ ఫోజులు కొడుతున్నది. ముఖ్యమైన పనిలో నిమగ్నమైన మరు క్షణమే ఫోన్ రింగ్ లేదా సామాజిక మాధ్యమ అలెర్ట్స్ మన దృష్టిని లాగేసుకుంటున్నాయి. “ఆలిని వదలగలను కాని నా అందాల ఫోన్ సుందరిని వదలలేను” అనే అకాలాలు వచ్చాయి. మనీ పర్సు కూడా అవసరం లేదంటూ స్మార్ట్ ఫోన్ కాలర్ ఎగరేస్తున్నది, మనిషిని కట్టు బానిసను చేస్తున్నది. మన స్మార్ట్ ఫోన్ హిత శత్రువును జేబులో, టేబుల్ మీద, కప్ బోర్డులో లేదా చాలా దూరంగా పెట్టి మీ పనులు చేయడం ప్రారంభించండి. మీకే అర్థం అవుతుంది, ఏది మనకు విజయాన్ని, అధిక ఉత్పాదకతను పెంచుతుందో లేదా ఏది వైఫల్యాలను అంటకడుతుందో తెలుస్తుంది. స్మార్ట్ ఫోన్ జేబులో ఉన్నపుడు పని అసలే జరగదు. జేబుపై పెడితే 25 శాతం జరుగుతుంది. డ్రాలో వేస్తే 40 శాతం ఫలితాలు నమోదు అవుతాయి. దూరం పెడితే మన సామర్థ్యానికి తగిన గరిష్ట ఉత్పాదకత రికార్డు అవుతుంది, విజయాలను వెంట వెంటనే బహుకరిస్తుంది. అనగా ఫోన్ దూరం అయిన కొద్దీ విజయాలు మనకు దగ్గరవుతాయి. విధి నిర్వహణ లేదా చదుకునే సమయాల్లో స్మార్ట్ ఫోన్/సందేశాలు/కాల్స్ అందనంత దూరంగా, ఆఫ్ చేసి పెట్టండి. సన్నిహిత వాట్సాప్ గ్రూపుల మినహా ఇతర అనవసర గ్రూపుల నుండి తొలగిపోదాం. వార్తల యాప్‌లను సాయంత్రం వరకు దూరం పెడదాం. అతి ముఖ్యమైన కాల్స్ మాత్రమే చేద్దాం లేదా రిసీవ్ చేసుకుందాం. విడియో గేమ్స్, ఆడియో వ్యర్థ సమాచారాలకు దూరంగా ఉందాం. మనకు అత్యవసరం అనుకున్నపుడు మాత్రమే అవసర సమాచారం కోసం గూగులమ్మ తలుపులు తెరుద్దాం. ప్రతి అనవసర ప్రకటనలు లేదా సూచనలకు సమాధానాలు ఇవ్వవద్దు. అవసరమైన ఆడియో లేదా వీడియోలను మాత్రమే ఉపయోగిద్దాం. సామాజిక మాధ్యమాలు మన మెదడును తినేస్తున్నాయి. మనల్ని బుద్ధిహీనులుగా మారుస్తున్నాయి. స్మార్ట్ ఫోన్ సాధనానికి స్వల్ప విరామమిచ్చి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేయడం, వ్యాయామానికి సమయం ఇవ్వడం, స్నేహితులతో అప్పుడప్పుడూ మాట్లాడడం, అమ్మనాన్నల ఆప్యాయతను రుచి చూడడం, భార్యతో కాలక్షేపం చేయటం, ఏకాగ్రతతో చదవడం లాంటివి చేసి చూడండి, మీకే తెలుస్తుంది మీ మనసు ఎంత తేలిక అవుతుందో, మానసిక ఒత్తిడి దిగిపోతుందో. అందరికీ రోజుకు 1440 నిమిషాలు, 86,400 సెకన్ల సమయం మాత్రమే ఉంది. మీరు దీనిలో ఎంత సమయం స్మార్ట్ ఫోన్ వినియోగానికి వెచ్చిస్తున్నారో అంచనా వేయండి. కొంత మంది 500 నుండి 600 నిమిషాల వరకు ఫోన్‌తోనే సంసారం తేస్తున్నారు. వీరికి అపజయాలు నిర్ధారణ అయినాయి. ఫోన్‌ను పక్కన పెట్టి పనిపై ఏకగ్రత పెంచండి. ఫోన్లో వ్యాసాలు/పుస్తకాలు చదవండి, విద్య విషయాలు సేకరించండి, ఆధునిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకొండి. స్మార్ట్ ఫోన్ అంటే అందరికీ ఇష్టమే, కాని అది మన భవిష్యత్తును పాతాళంలోకి నెట్టకుండా చూసుకొండి. ఫోన్ యాప్ ఆవిష్కర్తలు చాలా తెలివైన వారు. మన ఏకాగ్రతకు తెలియకుండానే గాలం వేసి లాగేసుకోగలవు. స్మార్ట్ ఫోన్ పై పరిమిత ప్రేమను పెంచుకోండి. మన ఉత్పాదకత మన ధ్యాస మీదనే ఆధారపడుతుంది. మన ధ్యాసను ఫోన్ ధ్వసం చేసి మనల్ని చేతగాని వాడిగా మారుస్తుంది. మన ధ్యాసను మన అదుపులో పెట్టుకోవడానికి స్మార్ట్ ఫోన్‌కు పని వేళల్లో తాత్కాలికంగా విడాకులు ఇవ్వండి. జీవితాలను విజయ తోరణాలతో నింపేయండి. స్మార్ట్ ఫోన్ సాధనాన్ని స్మార్ట్‌గా వాడండి, స్మార్ట్‌గా సమాజంలో/చదువుల్లో/విధి నిర్వహణలో పేరు తెచ్చుకోండి.

# పట్టభద్రుల్లో మైనారిటీ ఓట్లే కీలకమా?



ప్రస్తుతం జరుగబోతున్న కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల నమోదు కోసం చివరి వరకు ఇచ్చిన అవకాశంలో మొత్తం 3 లక్షల 80 వేల పైన పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. ఇందులో దాదాపు 50 నుండి 60 వేల వరకు మైనారిటీ ఓట్లు ఉన్నాయని ఓటరు లిస్టులు చెబుతున్నాయి. త్వరలో జరగబోయే ఎన్నికలలో వీరు కీలకం కాబోతున్నారని కొన్ని సర్వే లెక్కల ద్వారా తెలుస్తుంది. ఈ మధ్య మైనారిటీ వర్గ విద్యావంతుల టిం కరీంనగర్ ఎంఎల్‌సి నియోజకవర్గంలోకి వచ్చే అన్ని జిల్లాలలోని యువత, అధ్యాపకుల శాంపిల్ సర్వే, మైనారిటీ వర్గ పెద్దలు, విద్యార్థులు అభిప్రాయాల ద్వారా జరిపిన కొన్ని విశ్లేషనల్లో తేలిన విషయం వలన చివరికి మైనారిటీ ఓట్లు గెలుపోటములను తారుమారు చేయబోతున్నారు. ఈ నియోజక వర్గ పరిధిలో మొత్తం నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో 13 నూతన జిల్లాలున్నాయి. ఇందులో ముస్లిం ప్రాబల్యం ఉన్న కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, నిర్మల్, బైంసా, బోధన్, జగిత్యాల, కోరుట్ల లాంటి పట్టణాల్లోని యువత ప్రభావం చూపనుంది. ప్రస్తుతం పట్టభద్రుల ఎంఎల్‌సి కోసం పోటీపడుతున్నది మొత్తం 56 మంది. అయితే ఇందులో నలుగురే చివరి వరకు పోటీలో ఉండవచ్చు. అయితే ముస్లిం వర్గం సెక్యులర్ పార్టీలకు, సెక్యులర్ వ్యక్తులకే మద్దతిస్తాయి. కాబట్టి ప్రతిసారి దాదాపు కాంగ్రెస్ పార్టీకు, బిఆర్‌ఎస్ పార్టీకే మద్దతుగా నిలిచాయి. ఈసారి వీరు ఏవరికి మద్దతిస్తారనేది సాధారణ జనాలకు అంతుపట్టడం లేదు. పోటీలో ఉన్న ముఖ్యనాయకులు సైతం వీరి నాడీపట్టలేకపోతున్నారు. కొందరు తమకే అనుకూలంగా ఉంటారని భావిస్తున్నప్పటికీ చివరికి వారి అంచనాలు తారు మారయ్యే సందర్భాలున్నాయి.

వాటిని ఒకసారి పరిశీలించినట్లయితే ఈసారి బిఆర్‌ఎస్ పార్టీ తరపున అభ్యర్థిని ప్రకటించక పోవడంతో కాంగ్రెస్‌కు మద్దతుగా ఉంటారని అనుకుంటే అది ఈసారికి మాత్రం అనుమానంగానే ఉంది. దీనికి కారణం కొన్ని అంశాలు ప్రభావితం చేస్తున్నాయి. ముఖ్యంగా ముస్లిం వర్గం నుండే స్వతంత్ర అభ్యర్థి పోటీలో ఉండి సాధ్యమైనంత వరకు ఓట్లకోసం ప్రయత్నం నడుస్తుంది. గెలవకున్నా సరే ఓట్లు మాత్రం తప్పకుండా చీలిపోతాయి. దీనితో పాటు బిఆర్‌ఎస్ పార్టీ మాజీ మేయర్ రవీందర్ సింగ్‌కి కూడా మైనారిటీ ఓట్లు పడనున్నాయి. తాను చేసిన సేవా కార్యక్రమాల వలన కొందరు ప్రజలు, బిఆర్‌ఎస్ పార్టీలోని మైనారిటీ వర్గం ఈయనకు అనుకూలంగా ఉంది. ఇలా మైనారిటీ ఓట్లు చీలుతుండడంతో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డికి కొంతమేరకు నష్టమే జరుగుతుంది. మరొక విషయమేమంటే కాంగ్రెస్ పార్టీ పెద్దలు, మంత్రులు చొరవ తీసుకొని మైనారిటీ నాయకులతో ఎన్నో సభలు నిర్వహిస్తున్నప్పటికీ అసలు గ్రాడ్యుయేట్ ఓటర్లు, విద్యావంతులు కాకుండా పార్టీ కార్యకర్తలతో సభలు నిర్వహిస్తున్నామనే విషయాన్ని గ్రహించలేకపోతున్నారు.

దీనికితోడు కాంగ్రెస్ అభ్యర్థికి ముందునుండి మైనారిటి వర్గ నాయకులతో పెద్దగా పరిచయాలు లేకపోవడంతో అనుకున్నంత శాతం ఓట్లు రాకపోవచ్చని అంచనా! ఈ కారణాలతో 30 నుండి 40 వేల ఓట్ల ప్రభావంతో గెలుపోటమి తారుమారు కావచ్చు! ఆదే సందర్భంలో ఆల్ ఇండియా పార్టీ తరపున పోటిలో ఉన్న బిఆర్‌ఎస్ నాయకుడు రవీందర్ సింగ్‌కు మైనారిటీ ఓట్లు అధిక శాతం వచ్చినట్లైతే సింగ్ గెలిచే అవకాశాలు కూడా పెరిగిపోతాయి. దీనికి తోడు రవీందర్ సింగ్ మరో వర్గం ఓట్ల కోసం మరికొంత కష్టపడాల్సి ఉంటది. ఇలా వీరిద్దరికి కాకుండా మైనారిటీ ఓట్లు స్వతంత్రంగా నిలబడ్డ ముస్లిం అభ్యర్థికి పడతాయని చాలా మంది నమ్ముతున్నప్పటికీ వాస్తవంగా తేలిన విషయమేమంటే ఈయనకి కూడా మొత్తం ఓట్లు పడవు. గెలిచే అవకాశం లేదని, ఓటు వృథా చేయవద్దని కొందరు ముఖ్య మైనారిటీ నాయకుల హితబోధతో ముస్లిం అభ్యర్థికి మొత్తం ఓట్లు రాలేని పరిస్థితి నెలకొంది. ఓట్లు వేసేది విద్యావంతులు, పట్టభద్రులు కావున చాలా తెలివిగా ఆలోచించి గెలిచే అవకాశం ఉన్న అభ్యర్థి వైపే చివరకు మొగ్గు చూపుతారని తెలుస్తుంది. బిసి అభ్యర్థుల తరపున ముగ్గురు నలుగురు బలమైన అభ్యర్థులు పోటీలో ఉండడం వలన బిసి వర్గం ఓట్లు ఖచ్చితంగా ఒకే అభ్యర్థికి రావడం కష్టమే! ఇందులో ఒక అభ్యర్థి బహుజన సమాజ్ పార్టీ తరపున గట్టి ప్రయత్నం చేస్తున్నప్పటికీ ఈ వర్గ అభ్యర్థులు మైనారిటీ ఓట్ల మీద ధ్యాస పెట్టలేకపోతున్నారు. ఇలా ప్రధాన పోటీదారులు ప్రణాళిక లేకుండ, ఓట్లను పొందలేక గెలిచే అవకాశం ఉన్నవారు కూడా ఓటమి చవిచూడవచ్చు! దాదాపు 50 వేల పైన అధిక సంఖ్యలో ఉన్న మైనారిటీ ఓట్లు ఒకే అభ్యర్థికి వచ్చినట్లైతే వంద శాతం విజయాన్ని ముద్దాడవచ్చు. ఈ లెక్కను పసిగట్టలేని సదరు అభ్యర్థులు మైనారిటీ ఓట్లను రాబట్టడంలో ఇప్పటి వరకైతే సఫలం కాలేదనే చెప్పాలి.

అందరూ పైపైనే ప్రయత్నాలు చేస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి లేదా మాజీ మేయర్ సింగ్ గట్టి ప్రయత్నం చేస్తే అధిక శాతం మైనారిటీలు ఒకే వైపు వచ్చే అవకాశం ఉన్నప్పటికీ వీరెవరూ ఆ ప్రయత్నాలు చేయడం లేదు. ప్రభుత్వాన్ని పాలిస్తుంది కాంగ్రెస్ పార్టీయే కాబట్టి వీరి ఓట్లు కాంగ్రెస్‌కు అనుకూలంగా మలుచుకునే అవకాశం ఎక్కువగా ఉన్నప్పటికీ మాజీ మేయర్ రవీందర్ సింగ్‌కి కూడా కాంగ్రెస్ అభ్యర్థి నూతనంగా రాజకీయాల్లో అడుగుపెడుతున్నారు. కావున ఈ విషయంపై దృష్టి పెట్టలేకపోతున్నారు. మైనారిటీ శాఖ మంత్రి లేకపోవడం కూడా కొంతమేరకు కారణం కావచ్చు. మరొక విచిత్రమేమంటే చాలా చోట్ల సభలలో పార్టీలకు సంబంధించిన మైనారిటీ కార్యకర్తలు తరలివస్తుంటే ఎవరికి వారు పక్కా గెలుస్తామని ధీమాలో ఉన్నారు. కాని నిజమైన పట్టభద్రులు ఆ సభలలో లేరనేది గుర్తించలేకపోతున్నారు. మైనారిటీ వర్గంలోని విద్యావంతులతో, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ముఖ్య నాయకులను ఒప్పించే ప్రయత్నం చేయగలిగితే ప్రధాన పోటీదారులకు ఫలితం ఉంటుంది.

# భక్తుల కోరికలు నెరవేర్చే వేములాడ రాజన్న



వేములవాడ పుణ్య క్షేత్రంలో వెలసిన దేవుడు వేములవాడ రాజన్న గా తెలుగు నాట ఎంతో ప్రసిద్ధి. ఈ ఆలయానికి పౌరాణిక, చారిత్రిక ప్రాముఖ్యత ఎంతో ఉంది. వేముల వాడ పూర్వ నామం లేంబుల వాటిక. కాలక్రమంలో “లేంబుల వాడ” గా ఆ తర్వాత “వేముల వాడగా” రూపాంతరం చెందినది. ఈ ఆలయాన్ని చోళ రాజులలో ప్రముఖుడైన రాజ రాజ నరేంద్రుడు నిర్మించినట్లు చరిత్రకాధారాలున్నాయి. క్రీ.శ. 750 నుండి 175 సంవత్సరాలపాటు చాళుఖ్యులు, ఇక్ష్వాకులు. పరి పాలించినట్లు ఇక్కడ లభ్యమైన చారిత్రక ఆదారాలను బట్టి తెలుస్తున్నది. ఒకనాడు ఈ ప్రాంతం శైవ, వైష్ణవ, జైన మతాలకు కేంద్రంగా వుండేదని తెలుస్తున్నది. అనంతర కాలంలో ఈ ప్రాతం కాకతీయుల, డిల్లీ సుల్తానుల ఆధీనంలో వున్నట్లు చరిత్రను బట్టి తెలుస్తున్నది. రాజ రాజేశ్వరుని వేములవాడ రాజన్న అని ప్రేమతో పిలుచు కుంటారు. ప్రధాన ఆలయంలో రాజరాజేశ్వరునికి కుడి వైపున రాజ రాజేశ్వరీ అమ్మవారు, ఎడమ వైపున లక్ష్మి సమేత గణపతి ఉన్నారు. ఆలయ ముఖ ద్వారం పై గజలక్ష్మి, సింహ ద్వారానికి ఎదురుగా అనంత పద్మనాభ స్వామి ఆలయం వున్నది. ఆలయం చుట్టూ బాల రాజేశ్వర, విఠలేశ్వర, ఉమామహేశ్వర, బాలా త్రిపుర సుందరీ దేవి ఆలయాలున్నాయి. సమీపంలో నగరేశ్వర, వేణుగోపాలస్వామి మొదలగు ఆలయాలున్నాయి. జగన్మాత స్వరూపిణి అయిన బద్ది పోచమ్మ ఆలయం కూడ వున్నది. దేవాలయం ప్రక్కనే వున్న ధర్మకుండం (పుష్కరిణి) చాల పవిత్రమైనదిగా భక్తులు భావిస్తారు. దక్ష యజ్ఞ సమయంలో వీరభద్రుని చేతిలో చేతులు కోల్పోయిన సూర్యభగవానుడు, ఈ పుష్కరిణిలో స్నానం చేయగా చేతులు వచ్చాయని పురాణ గాథ. దేవేరి శ్రీ పార్వతీ రాజరాజేశ్వరీదేవి సమేతుడై శ్రీ రాజరాజేశ్వరుడు లింగరూపంలో వెలసి నిత్య పూజలందు కుంటున్నాడు. శ్రీ కాశీనగరి, చిదంబరపురి, శ్రీశైల, కేదారాది శివక్షేత్రాల వలె వేములవాడ క్షేత్రం మహిమాన్వితమై భక్తకోటిని తరింప జేస్తున్నది. లేంబాల వాటికగా, భాస్కర క్షేత్రంగా, హరిహర క్షేత్రంగా నామాంతరాలు కలిగివున్న ఈ క్షేత్ర ప్రశస్తి భవిష్యత్తోత్తర పురాణంలోని రాజేశ్వర ఖండంలో పేర్కొన బడింది. కృత యుగంలో దేవేంద్రుడు లోక కంటకుడైన వృత్తాసురుడు అనే రాక్షసుని సంహరించి తదనంతరం సంక్రమించిన బ్రహ్మహత్యా పాతకం తొలగించేందుకు పలు క్షేత్రాదులు తిరుగుతూ వేములవాడ క్షేత్రానికి విచ్చేసి ధర్మకుండ పుష్కరిణిలో స్నానమాచరించి స్వామివారిని అర్చించి పునీతుడైనట్టు రాజేశ్వర ఖండంలో వివరించ బడింది. త్రేతాయుగంలో దక్షుడు గంధమాదన పర్వతంపై యజ్ఞం చేయగా, శివ యజ్ఞ భాగలేమితో యున్న మంత్ర పూతమైన హవిస్సును సూర్యుడు తీసుకొని తన నిజబాహువులు కోల్పోయాడట. శతవత్సరముల అనంతరం సూర్యుడు విప్రుల సూచనలపై ఈ క్షేత్రంలో స్వామివారిని ఆరాధించి తిరిగి బాహువులు పొందినట్లు, అందుకే ఈ క్షేత్రానికి భాస్కర క్షేత్రమని పేరు వచ్చినట్లు పురాణాంతర్గత కథనం. దండకారణ్య ప్రాంత సంచారణ సమయంలో శ్రీ సీతారామ లక్ష్మణులు, అరణ్య వాసంలో పంచ పాండవులు ఈ క్షేత్రాన్ని సందర్శించి పూజలు చేసినట్లు, స్వామివారి కృపకు పాత్రులైనట్లు స్థలపురాణ విదితం. కాశీ, చిదంబరం, శ్రీశైలం, కేదారేశ్వరం లను పావనం చేసిన తరువాత శివుడు వేములవాడ వేంచేసాడని పురాణ కథనం. ఏ ఆలయంలోలేని ప్రత్యేక సాంప్రదాయం ఈ ఆలయంలో వున్నది. పిల్లలు పుట్టని దంపతులు పిల్లలు కలగాలని స్వామి వారికి మొక్కుకొని, పిల్లలు కలిగాక ఆ బాలునితో, ఒక కోడె దూడను తెచ్చి, ఆలయం చుట్టు తిప్పి ముందున్న స్థంబానికి కట్టి వెళతారు. దీన్నే కోడే మొక్కు అంటారు. కోడే దూడను తెచ్చుకోలేని దూర ప్రాంతం వారి సౌకర్యార్థం ప్రస్తుతం ఇక్కడ ఆ సమయానికి కోడే దూడలను అద్దెలకు ఇస్తారు. మహా శివ రాత్రి వంటి పర్వ దినాలల్లో కోడే మొక్కు చెల్లించుకొనే వారి సంఖ్య వేలలో వుండడాన్ని బట్టి చూస్తే ఈ ఆలయ ప్రాశస్త్యం ఎంత గొప్పదో తెలుస్తుంది. అదే విధంగా స్వామివారికి బెల్లం సమర్పించడం కూడ ఇక్కడున్న మరో ఆచారం. మరెక్కడాలేని మరో ఆచారం కూడ ఇక్కడ మరొకటి వున్నది. రోగాల బారిన పడిన లేక ఇతర కష్టాల బారిన పడిన స్త్రీలు రాజరాజేశ్వరునికి మొక్కుకొని అవి తీరాక ఆది బిక్షువు అడుగు జాడల్లోనే జీవితాంతం బిక్షాటన వృత్తిగా చేసుకొని, పార్వతిగా మహా శివునికే అంకితమై పోతారు. అలాంటి వారు ఈ ప్రాంతంలో వేల సంఖ్యలో వుంటారు. శివరాత్రి రోజున మూడు లక్షలకు పైగా భక్తులు రాజరాజేశ్వర స్వామిని సేవించుకుంటారు. ఆ రోజున ప్రత్యేక పూజలు జరుపుతారు. వంద మంది అర్చకులతో మహాలింగార్చన జరుపుతారు. అర్ధరాత్రి వేళ శివునికి ఏకాదశ రుద్రాభిషేకం చేస్తారు. రాత్రివేళ దీపాలంకరణలతో దేవాలయం దేదీప్యమానంగా వెలుగుతూ ఉంటుంది. భక్తులకు ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాటు చేస్తారు. అనేక సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి.

వేములవాడ కరీంనగర్‌కు 36 కిమీల దూరంలో కరీంనగర్ – కామారెడ్డి దారిలో ఉంటుంది. హైదరాబాద్ నుంచీ, కరీంనగర్ నుంచీ ఎక్స్ ప్రెస్ బస్సులు నడుస్తుంటాయి. ఈ నెల 25నుండి 27వరకు మహా శివరాత్రి ఉత్సవాలకు తగిన ఏర్పాట్లు పూర్తి చేశారు. 26న బుధ వారం ఉదయం 3.30నుండి 3.40వరకు ఆలయ శుద్ధి, మంగళ వాద్యాలు, 3.40నుండి 4.20వరకు సుప్రభాతం, 4.30నుండి 6వరకు ప్రాతః కాల పూజ, అనువంశిక అర్చకుల దర్శనం, 7గంటలకు టిటిడి మరియు 8గంటలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పక్షాన పట్టు వస్త్రాల సమర్పణ, సాయంత్రం 4గంటలకు శివ దీక్షా స్వాముల దర్శనం, 6.05గంటలకు శ్రీ స్వామివారి కళ్యాణ మంటపంలో మహా లింగార్చన, రాత్రి 11.35కు లింగోద్భవ కాలమందు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహిస్తారు.

## ఆప్కాస్ సంస్థను రద్దు చేసే రాష్ట్ర మంత్రి మండలి

# నిర్ణయాన్ని ఉపసంహరించు కోవాలి

**– ఉద్యోగ భద్రత కోసం ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డుల ద్వారా విజ్ఞాప్తి చేసిన కార్మికులు**




**బద్వేల్, ఫిబ్రవరి 24,(ప్రజాజ్యోతి న్యూస్):** గత వైసిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆప్కాస్ సంస్థను రద్దు చేయాలని ఫిబ్రవరి 6వ తేదీ నాడు జరిగిన మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, ఆప్కాస్ సంస్థను రద్దు చేస్తే ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని తదితర సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన పోస్ట్ కార్డుల ఉద్యమంలో భాగంగా బద్వేల్ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి పోస్ట్ కార్డుల ద్వారా తమ విజ్ఞాపన తెలియజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు కాలువ నాగేంద్రబాబు మాట్లాడుతూ ఫిబ్రవరి 6వ తేదీ నాడు జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఆప్కాస్ సంస్థను రద్దు పరచి ఆ స్థానంలో ప్రైవేటు ఏజెన్సీలను ప్రవేశపెడతామని నిర్ణయించడంతో ఆప్కాస్ లో ఉన్న పొరుగు సేవల కార్మికులందరిలోనూ తీవ్ర భయాందోళన నెలకొన్నదని, ఆప్కాస్ ను రద్దు చేస్తే తిరిగి దళారీ వ్యవస్థ రంగంలోకి వస్తుందని,ఉద్యోగాలకు భద్రత లేకుండా పోయే ప్రమాదం ఏర్పడుతుందని, పొరుగు సేవల కార్మికుల్లో నెలకొన్న భయాందోళనలను తొలగించి ఉద్యోగ భద్రత, భరోసా కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, ఆప్కాస్ ఏర్పాటు కాకముందు మున్సిపాలిటీ రంగంలో ప్రతి సెక్షన్ కి దళారీ వ్యవస్థ కొనసాగేదని, జీత భత్యాల చెల్లింపు దళారీల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి ఉండేదని, ప్రతి నెల జీతాలు చెల్లించేవారు కాదని,ఐదు నుండి ఆరు నెలలు జీతాలు బకాయిలు పెట్టేవారని,జీతాలలో కూడా పెద్ద ఎత్తున కోతలు విధించి కార్మికులను దగా చేసేవారని, కార్మికుల బ్యాంకు పాస్ పుస్తకాలు కూడా ప్రైవేట్ ఏజెన్సీ నిర్వాహకుల దగ్గరే పెట్టుకుని కార్మికులను వేధించేవారని, ఆప్కాస్ వ్యవస్థ ఏర్పాటు వల్ల వీటన్నిటికీ చెల్లు చీటీ జరిగిందని, గత వైసిపి ప్రభుత్వం దళారీ వ్యవస్థను రద్దుచేసి, దళారీ వ్యవస్థ స్థానంలో ప్రభుత్వమే మధ్యవర్తి పాత్ర పోషించే ఆప్కాస్ వ్యవస్థను తెచ్చిపెట్టింది.తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఆప్కాస్ ను రద్దుచేసి ఒప్పంద కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తుందని కార్మికులు వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారని,కానీ ఫిబ్రవరి ఆరో తేదీ నాడు జరిగిన మంత్రివర్గ సమావేశం అందుకు భరోసా ఇవ్వకపోగా ఆప్కాస్ సంస్థను రద్దుచేసి తిరిగి దళారీ వ్యవస్థను తెచ్చిపెడుతుందనే ప్రచారం జరగటం తీవ్ర విచారకరమని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి – సమాన వేతనం,శాశ్వత స్వభావం కలిగిన విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ విభాగాలకు చెందిన ఒప్పంద కార్మికులను పర్మినెంట్ చేయాలని పోస్ట్ కార్డుల ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యనిర్వాహక అధ్యక్షులు దియ్యాల హరి, ప్రధాన కార్యదర్శి దియ్యాల నాగేంద్రబాబు, ఉపాధ్యక్షులు దియ్యాల దేవమ్మ,గంటా శ్రీనివాసులు, సహాయ కార్యదర్శులు నాగరపు సత్యరాజు, బద్వేలు ప్రవీణ్ కుమార్, కోశాధికారి కాలువ శివకుమార్, కమిటీ సభ్యులు ఇండ్ల చంద్రశేఖర్,తేళ్ల కిరణ్ కార్మికులు కృష్ణయ్య, రంగనాయకులు,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 10 న జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలంటూ కరపత్రాలు విడుదల

**ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ)**



బద్వేల్, ఫిబ్రవరి 24,(ప్రజాజ్యోతి న్యూస్ ): ఏపీ అంగన్వాడీ వర్కర్స్,హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) బద్వేల్ ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో గత సంవత్సరం నిర్వహించిన 42 రోజుల రాష్ట్ర వ్యాప్త సమ్మె సందర్భంగా ప్రభుత్వం అంగీకరించిన వాగ్దానాలను అమలు చేయాలని మార్చి 10వ తేదీ విజయవాడలో నిర్వహించ తలపెట్టిన మహాధర్నా ను విజయవంతం చేయాలని సోమవారం స్థానిక కోట వీధి నందు గల బాలికల ఉన్నత పాఠశాల ఆవరణ నందు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు మాట్లాడుతూ అంగన్వాడి సమస్యల పరిష్కారం కోసం గత ప్రభుత్వ హయాంలో 42 రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా చారిత్రాత్మక సమ్మె నిర్వహించిన సందర్భంగా అంగీకరించిన హామీలు నూతన కూటమి ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు గడిచిన హామీలు అమలు చేయలేదు. సెంటర్ల నిర్వహణకు సొంత పెట్టుబడులు పెట్టి సెంటర్ లు నిర్వహిస్తున్నారని, రకరకాల యాపులతో అంగన్వాడీలపై పనిభారం పెరిగిందని, అంగన్వాడీలకు కేంద్ర ప్రభుత్వం 2014 సంవత్సరం నుండి వేతనాలు పెంచలేదని, 2022లో సుప్రీంకోర్టు అంగన్వాడి వర్కర్లకు గ్రాడ్యుటి అమలు చేయాలని చేసిన తీర్పు అమలుకు నోచుకోలేదని, గుజరాత్ హైకోర్టు అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఇచ్చిన తీర్పు కూడా పాలకులు తుంగలో తొక్కారని, అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, గ్రాడ్యుటి అమలు చేయాలని, మినీ సెంటర్ లను మెయిన్ సెంటర్లుగా మారుస్తూ వెంటనే జీవో జారీ చేయాలని, హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడ్లైన్స్ రూపొందించి అమలు చేయాలని, అంగన్వాడీ లందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, సెంటర్లకు ఉచితంగా గ్యాస్ సర్ఫరా చేయాలని, ఫ్రీ స్కూల్ విలీనాన్ని ఆపాలని తదితర డిమాండ్ల సాధన కోసం మార్చి పదవ తేదీన విజయవాడలో నిర్వహించ తలపెట్టిన మహా ధర్నా కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కోకన్వీనర్ పి.సి. కొండయ్య అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ బద్వేల్ ప్రాజెక్టు గౌరవాధ్యక్షురాలు కోడూరు సుభాషిని, ప్రధాన కార్యదర్శి ఆర్. హుస్సేనమ్మ, ప్రాజెక్టు నాయకురాళ్లు జయప్రద, రత్నమ్మ,కె.వి. సుభాషిని,విజయమ్మ,జయప్రద,వాణి, సరోజ,వసంతమ్మ,లక్ష్మీ నరసమ్మ, సుధ,శారదా,లీలావతి, అనురాధ,సులోచన, హసీనా,శ్రీ దేవి తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలి





**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి** గుంతకల్ లో కాలనీలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని కోరుతూ కాలనీ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించి. కమిషనర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి మారుతీప్రసాద్ మాట్లాడుతూ.. గత 25 సంవత్సరాల క్రితం ఆలూరు రోడ్ సి ఐ టి యు కాలనీలో నిరుపేదలు అయినా, ఎస్సీ ఎస్టీ బీసీ, మైనారిటీ ప్రజలు ఇల్లులు నిర్మించుకొని జీవనం చేస్తున్నారు. అయినా ఈకాలనీలో మున్సిపల్ అధికారులు ఇప్పటివరకు పూర్తిస్థాయిలో మౌలిక వసతులు ఏర్పాటు చెయ్యలేదు. ఇప్పటికైనా కాలనీలో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు ఏర్పాటు చెయ్యలని ఎన్నోసార్లు ప్రజప్రతినిదులకు వినతి పత్రాలు ఇచ్చిన, మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నలు చేసిన ఎవరు పట్టించుకోవటంలేదు.. ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు సిఐటియు కాలనీ పట్ల వివక్షత చూపిస్తున్నారు ఇది సరైనది కాదు... కావున ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు వెంటనే ఈ క్రింద కనపరిచిన డోర్ నెంబర్ల ప్రకారం ఈ ప్రాంతంలో సిమెంటు రోడ్లు, మురికి కాలువలు, మంచినీటి పైప్లైన్ల ఏర్పాటుచేసి సమస్యను పరిష్కరించాలని కోరడం జరిగింది.. లేనిపక్షంలో మున్సిపల్ ఆఫీస్ ముందు రిలే నిరాహార దీక్షలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ నాయకులు చంద్రశేఖర్, అబ్దుల్లా, ఓబులేసు, భాష, సూరి, కాలనీ నాయకులు ఈరన్న, రాము, రవి, నసరుద్దీన్, మరియు ఐద్వా మహిళా సంఘం నాయకురాలు సుగుణ, లావణ్య, లక్ష్మి, మహాలక్ష్మి, శాంతమ్మ, భాగ్యమ్మ, సరోజ, జ్యోతి, మరియు కాలనీవాసులు పాల్గొన్నారు

## అసెంబ్లీకి దూరమేనా..

**విజయవాడ :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ సమావేశాలకు వచ్చే అవకాశం కనిపించడం లేదు. ఎందుకంటే ఆయన తనకు ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు వస్తానని ఖచ్చితంగా చెబుతున్నారు. ఆయనతో పాటు పది మంది ఎమ్మెల్యేలు కూడా సభకు హాజరు అయ్యే ఛాన్స్ లేదు. గెలిచిన పదకొండు మంది ఎమ్మెల్యేల్లో కొత్తగా గెలిచిన వారు కూడా ఉన్నారు. వారికి కూడా తాము సభకు వెళ్లి తమ నియోజకవర్గ సమస్యలపై ప్రశ్నించాలని ఉంటుంది. జగన్ హుకుం కారణంగా వారు అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉంటున్నారు. పార్టీ అధినేతగా ఆయన సభకు దూరంగా ఉండవచ్చు. అంతే తప్ప మొత్తం వైసీపీ ఎమ్మెల్యేలను ఆపే హక్కు ఎక్కడిది అని కొందరు నేతలు ప్రశ్నిస్తున్నారు.అయితే నెంబరు వల్లనే తాము ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదని అధికార పార్టీ నేతలు స్పష్టంగా చెబుతున్నప్పటికీ దానిని పట్టుకుని వేలాడితే ప్రయోజనం ఏముంటుందని ప్రశ్నిస్తున్నారు. సభకు వెళ్లాలి. అవమానాలు భరించాలి. నాడు ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు దాదాపు మూడున్నరేళ్ల పాటు సభకు రాలేదా? అని ప్రశ్నిస్తున్నారు. అవమానాలు భరించాలని, అప్పుడే మరింత సానుభూతి పెరుగుతుందని చెబుతున్నప్పటికీ జగన్ తన చెవులకు ఎక్కించుకోవడం లేదని వైసీపీ నేతలే చెబుతున్నారు. అసెంబ్లీని బాయ్ కాట్ చేస్తున్న వైసీపీ అధినేత వైఎస్ జగన్ శాసనమండలి విషయంలో మాత్రం అలాంటి షరతులు ఉంచలేదు. అక్కడ తమ పార్టీ బలం ఎక్కువగా ఉండటంతో ఎమ్మెల్సీలు సభకు హాజరవుతున్నారు.అవమానకరమైన మాటలు వినాల్సి వస్తుంద సెటైర్లు చెవిన పడతాయి. జగన్ కు మాట్లాడే అవకాశం స్పీకర్ ఇవ్వాల్సి ఉంటుంది. ఆ ఇచ్చిన సమయంలో ప్రజా సమస్యలను ప్రస్తావించవచ్చు. అదే సమయంలో అధికార పార్టీపై కూడా విమర్శలు చేయవచ్చు. అంతే తప్ప తనకు అధికారం ఇస్తే తప్ప అసెంబ్లీకి రానని మొండికేస్తే ఎవరికి నష్టం అని నిలదీస్తున్నారు. ప్రజల్లోకి వెళ్లినా సభలో వేసే ప్రశ్నలు రికార్డవుతాయి. అవి పదికాలం పాటు గుర్తిండిపోతాయి.

## అన్న క్యాంటీన్‌ను తనిఖీ చేసిన మున్సిపల్ కమీషనర్



**బద్వేల్, ఫిబ్రవరి 24,(ప్రజాజ్యోతి న్యూస్):** పురపాలక సంఘం లో ఆర్ అండ్ బి బంగ్లా పక్కన గల అన్న క్యాంటీన్ ను సోమవారం మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నా క్యాంటీన్ నందు ప్రజల ఫీడ్ బ్యాక్ నమోదు చేయుటకు క్యూ ఆర్ కోడ్ ఏర్పాటు చేయడం జరిగిందని,క్యూ ఆర్ కోడ్ పైన స్కాన్ చేసి ప్రజలు ఫీడ్ బ్యాక్ నమోదు చేయవచ్చన్నారు.నాణ్యత తగ్గకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం కేటాయించిన సమయపాలన పాటించడంతో పాటు క్యాంటీన్ లోపల,చుట్టూపరిశుభ్రత, ప్లేట్స్ పరిశుభ్రత, సిబ్బంది యొక్క పనితీరు వంటి అంశాల గురించి ఆరాతీసి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

## ప్లాస్టిక్ నిషేధంలో ప్రతి ఒక్కరూ సహకరించాలి

**హెూటళ్ల ను తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి**



**బద్వేల్, ఫిబ్రవరి 24,(ప్రజా జ్యోతి న్యూస్ ):** ప్లాస్టిక్ నిషేధం లో ప్రతి ఒక్కరూ సహకరించాలని బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం బద్వేల్ పట్టణంలోని పలు హెూటళ్ల ను ప్రజారోగ్య సిబ్బందితో కలిసి మున్సిపల్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లేట్ల నందు , పార్సిల్ చేయడానికి వంటి వాటికి ప్లాస్టిక్ కవర్స్ ఎట్టి పరిస్థితుల్లో వాడరాదని కవర్స్ బదులు అందరూ తప్పకుండా విస్తరాకులు గానీ ,అరటి ఆకులు గాని వాడాలన్నారు. శానిటేషన్ సెక్రెటరీ లు తమ పరిదిలోని హెూటళ్ళు తరచుగా తనిఖీలు చేస్తూ ఉండాలన్నారు. ప్లాస్టిక్ వాడితే చట్ట పరమైన చర్యలు తీసుకోవలయునని శానిటరీ సెక్రటరీ లకు సూచించారు.ప్రజలు కూడా హెూటళ్లలో ప్లాస్టిక్ వాడితే దగ్గర లోనీ సచివాలయం నందు ఫిర్యాదు చేయవచ్చున్నారు.రాధాకృష్ణ, యల్లయ్య హెూటల్ ను తనఖీ చేయగా సదరు హెూటల్ నందు విస్తరాకులు, అరటి ఆకులు వాడటమే గాకుండా పరిశుభ్రతలో భాగంగా సిబ్బంది అందరూ కూడా గ్లౌజులు వాడుతుండడంతో హెూటల్ సిబ్బందిని అభినందించారు.ప్రజలందరూ కూడా ప్లాస్టిక్ నిషేధం లో భాగస్వామ్యం కావాలని ఆయన సూచించారు.

## అంగన్వాడి టీచర్లకు జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమం



**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి :** అంగన్వాడి కేంద్రాలను ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా బలోపేతం చేయడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రిసోర్స్ పర్సన్ ఎం లక్ష్మీ ప్రసాద్ తెలిపారు.అంగన్వాడీ టీచర్లకుసర్వేపల్లి రాధాకృష్ణ పాఠశాలలో ఇస్తున్న శిక్ష తరగతులు సోమవారం నాటికి ఆరవ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్లు, ఉపాధ్యాయులు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం గురించి ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా పీపీ 1, పీపీ 2 తరగతులను 24 ౨25 వ విద్యా సంవత్సరానికి గాను మబ్బుల పరిచేందుకు గుంతకల్లు మండల పరిధిలోని, పట్టణ పరిధిలోని 110 అంగన్వాడీ టీచర్లకు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ రిసోర్స్ పర్సన్లు తిప్పయ్య, ఈశ్వరరావు, అంగన్వాడి సూపర్వైజర్లు షాహిదా బేగం, శ్రీదేవి, కృష్ణవేణి, పుష్పావతి మరియు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## పుణ్యగిరి జాతరకు ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు..



**శృంగవరపుకోట, ప్రజాజ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** మహాశివరాత్రి సందర్భంగా ఎస్.కోట పుణ్యగిరి అలాగే దర్మవరం శ్రీసన్యాసేశ్వరస్వామి దేవస్థానాలు వద్ద రెండు రోజులు పాటు జరిగే జాతర మహెూత్సవాలకు ప్రత్యక పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయ నున్నామని సీఐ వి.ఎన్.మూర్తి తెలిపారు. డిఎస్పీ ఎం. శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఆయా దేవస్థానాలు వద్ద మొత్తం 300 మందితో కట్టు దిట్టమైన బందోబస్తును ఏర్పాటు చేయనున్నామన్నారు. ఒకపక్క ఈ నెల 26.27 రెండు రోజుల పాటు మహాశివరాత్రి జాతర ఉత్సవాలు జరగనున్నాయని మరోపక్క 27వ తేదీన ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనుండటంతో అందువల్ల ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తామని తెలిపారు. అంతేకాకుండా సీసీ కెమెరాలు డ్రోన్లను ఏర్పాటు చేసి ప్రత్యే నిఘాను ఉంచుతామని జాతరలో ఎవరైనా అల్లర్లు ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ వి. ఎన్. మూర్తి తెలిపారు.

# పోలీసుశాఖకు వెన్నుముఖగా నిలుస్తున్న ఆర్మ్ డ్ రిజర్వు పోలీసులు..

**విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్.**

**విజయనగరం జిల్లా, ప్రజాజ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము** : మొబిలైజేషను ముగింపు కార్యక్రమంలో ఆర్మ్ డ్ రిజర్వు పోలీసుల సేవలను కొనియాడిన జిల్లా ఎస్పీ. వివిధ ఆయుధాల వినియోగం, వివిధ రకాల విధుల నిర్వహణ గురించి మొబిలైజేషనులో ప్రత్యేక శిక్షణ ఇచ్చామన్న జిల్లా ఎస్పీ.మానసిక ఒత్తిడిని అధిగమించడం, ఆర్థిక క్రమశిక్షణ, సర్వీసు రూల్స్, సంక్షేమం పట్ల పోలీసు సిబ్బందికి శిక్షణలో అవగాహన కల్పించామన్న జిల్లా ఎస్పీ. ఆర్మ్డ్ రిజర్వు పోలీసులకు 14రోజులపాటు నిర్వహించిన పునశ్చరణ తరగతుల (మొబిలైజేషన్) ముగింపు కార్యక్రమంలో భాగంగా పోలీసు పరేడ్ గ్రౌండులో నిర్వహించిన పరేడ్ కు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఫిబ్రవరి 24న ముఖ్య అతిధిగా హాజరై, ఆర్మ్డ్ రిజర్వు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ – ప్రతీ రోజూ ఆర్మ్ డ్ రిజర్వు పోలీసులు నిర్వహించే వివిధ రకాల విధులను, ఆయుధాల వినియోగంను ఈ మొబిలైజేషను ప్రక్రియలో భాగంగా పునశ్చరణ చేయడం, వాటికి అవసరమైన సాంకేతికతను జోడించడం జరిగిందన్నారు. జిల్లా పోలీసుశాఖలో ఆర్మ్ డ్ రిజర్వు విభాగం ముఖ్యమైనదని, శాంతిభద్రతల పరిరక్షణలో జిల్లా పోలీసుశాఖకు వెన్నుముఖగా నిలుస్తున్నదన్నారు. ఆర్మ్డ్ రిజర్వు పోలీసులు ప్రతీ రోజూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, తినే ఆహారం, శారీరక దారుఢ్యంను మెరుగుపర్చుకొనే విధంగా చూసుకోవాలన్నారు. ప్రతీ ఒక్కరి దృష్టి పోలీసుశాఖపై ఉంటుందని, ప్రజలు నిత్యం పోలీసుల తీరును గమనిస్తుంటారని, పోలీసులు అందరికి మార్గదర్శకంగా నిలిచే విధంగా ప్రవర్తించాలన్నారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ ముఖ్యమని, క్రమశిక్షణ ఉల్లంఘిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవన్నారు. ఈ మొబిలైజేషను (పునశ్చరణ) శిక్షణలో విఐపి భద్రత, ఫైరింగు, మాబ్ ఆపరేషను, వ్యక్తిత్వ వికాశం, ఫైనాన్సియల్ మేనేజ్మెంట్, మస్కట్రీ శిక్షణ, అత్యవసర పరిస్థితుల్లో సి.పి.ఆర్. చేయడం, రైట్ గేర్ ఆపరేషను, యోగ వంటి అంశాల్లో ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చామన్నారు. ఈ పునశ్చరణ తరగతులను విజయవంతంగా పూర్తి చేసిన ఆర్మ్ డ్ రిజర్వు పోలీసులకు జిల్లా ఎస్పీ శుభాకాంక్షలు తెలిపారు. మొబిలైజేషను ప్రక్రియతో ఆర్మ్డ్ రిజర్వు పోలీసులు తమ వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపర్చుకొని, శాంతిభద్రతల పరిరక్షణలో మరింత మెరుగైన సేవలందించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ కోరారు. డీ మెబిలైజేషను ముగింపు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పరేడు ఆర్ఐ (అడ్మిన్) ఎన్.గోపాల నాయుడు పరేడ్ కమాండరుగా వ్యవహించగా, ఆర్మ్డ్ రిజర్వు సిబ్బంది పరేడ్ను అద్భుతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, డిఎస్పీలు ఎం.శ్రీనివాసరావు, ఎం.వీరకుమార్, ఆర్ఎస్ఐలు ఎన్. గోపాల నాయుడు, ఆర్.రమేష్ కుమార్, టి.శ్రీనివాసరావు, సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కే.చౌదరి, టి.శ్రీనివాస రావు, బి.లక్ష్మణరావు, సూరినాయుడు, ఆర్ఎస్ఐలు బి.సూర్యనారాయణ, ఎ.రామకృష్ణ, కె.వరప్రసాద్, టి.రామారావు, ఎన్.వి.ఆర్. పాత్రుడు, సిహెచ్.మహేష్, పలువురు ఎఆర్ఎస్ఐలు, ఎఆర్ హెచ్ సిలు మరియు ఎఆర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.






# భక్తుల చెంతకే భగవంతుడు శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఉత్సవ మూర్తులు





**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** కసాపురం శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానం భక్తుల చెంతకే భగవంతుడు గ్రామ శాంతి కోసం ధర్మకార్యం దోశలోడికి గ్రామం రామదాసు మఠం లోమ. 3 గం.నుండి5 గం.వరకు మహా వైభోగంగా కనుల పండుగగా శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి శాంతి కళ్యాణ మహోత్సవం జరిగినది మరియు గ్రామోత్సవం అంగరంగ వైభవంగా స్వామి అమ్మవారి రథోత్సవ ఊరేగింపు దోసలోడికి గ్రామ పెద్దలు యూత్ మహిళలు ఆలయ కమిటీ సభ్యులు ఆనందోత్సవాలతో జరిగినది అనంతరం గ్రామ పెద్దలు ప్రజల మాట్లాడుతూ వారి సంతోషాన్ని తెలియజేస్తూ నిజంగా లక్ష్మీనారాయణ స్వామి మా గ్రామానికి రావడం మాకు పది రోజులు నుండి పండగ వాతావరణం ఏర్పడిందని స్వామి అమ్మవారు దివ్య ఆశీస్సులు మా అందరికీ దొరికినందుకు మా గ్రామం ఎన్ని జన్మల చేసుకున్న పుణ్యమో స్వామి రాకతో అందరి కుటుంబాల్లో మంచి జరగాలని అష్ట ఆయురారోగ్యాలు పంటలు పశుపక్షాదులు అందరిలోన ఐక్యత ప్రతి కుటుంబంలో పిల్లల బంగారు భవిష్యత్తు ఉంటుందని బీడు భూములు కూడా పంట భూములుగా అభివృద్ధి చెందుతుందని అన్నారు అనంతరం పరశురాముడు మాట్లాడుతూ దోసలాడికి గ్రామ ప్రజలందరికీ లక్ష్మీనారాయణ స్వామి దివ్య ఆశీస్సులు ఉంటాయని ఉండాలని మనసారా కోరుకుంటూ నక్కల చెంతకే భగవంతుడు కార్యక్రమాన్ని ఇంత పెద్ద ఎత్తున దిగ్విజయం చేసినందుకు గ్రామ పెద్దలకు మహిళలకు యువతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ భక్తుల చెంతకే భగవంతుడు కార్యక్రమం ప్రతి గ్రామానికి వెళ్లి స్వామి అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆలయానికి వచ్చి మీ గ్రామం పేరు నమోదు చేసుకోవాల్సిందిగా కోరుచున్నాము శ్రీ లక్ష్మి నారాయణ స్వామి దేవాలయంలో బుధవారం శివరాత్రికి ప్రత్యేక పూజలు కాశి శివలింగం ఏర్పాటు చేసిన ప్రతి ఒక్కరు రావాల్సిందిగా కోరుతున్నాను గుంటకల్ మం. దోశలోడికి గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## జగన్నాథ్ స్వామి రథానికి 6 లక్షల రూపాయలు సహాయం చేసిన కోరికాన భవాని.



**పాతపట్నం ఫిబ్రవరి 24, ప్రజా జ్యోతి న్యూస్..**

పాతపట్నం నియోజకవర్గం ఎల్.ఎన్.పేట మండలంలో గల జగన్నాథ స్వామి ఆలయ రథ నిర్మాణానికి పాతపట్నం నియోజకవర్గ నాయకురాలు కోరికాన భవాని ని సంప్రదించగా, ఆమె రథ నిర్మాణానికి అవసరమైన 6 లక్షల రూపాయల విలువైన మెటీరియల్ను అందించి తన వంతుగా సహాయం చేశారు. జనసైనికులు, జగన్నాథ స్వామి భక్తులు అందరూ కోరికాన భవాని గొప్ప మనసుకు హర్షం వ్యక్తం చేశారు.

## ఆల్ ఆంధ్ర రోడ్డు ను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**మెలియాపుట్టి ఫిబ్రవరి 24, ప్రజా జ్యోతి న్యూస్ :** మెలియాపుట్టి నుండి పాతపట్నం వరకు వెళ్లే ఆల్ ఆంధ్ర రోడ్ మార్గంలో ఉన్న దుస్థితిపై గతంలో అనేకసార్లు అధికారులకు తెలియజేసినప్పటికీ ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం వల్ల ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రహదారి గుంతలు పూడ్చే కార్యక్రమంలో భాగంగా ఆల్ ఆంధ్ర రోడ్ మరమ్మత్తులు కోసం 56 లక్షలకు నిధులు మంజూరు చేయగా మరమ్మతులు జరిగినప్పటికీ గత ఐదు సంవత్సరాల నుండి రోడ్డు బాగా పాడవడం వల్ల ఇంకా కొన్ని గుంతలు ఉండడం వల్ల ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారని అదే రోడ్డు మార్గంలో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ఇరుకుగా ఉన్న సింగిల్ రోడ్లు వల్ల వాహనదారులు ఇబ్బందులు పడుతుండడంతో డబల్ రోడ్డుకు నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రివర్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు ను కలిసి రోడ్డు యొక్క స్థితిగతులను తెలియజేసిన వెంటనే స్పందించి ప్రభుత్వం దృష్టిలో పెట్టి అధికారులకు ఆదేశాలు జారీ చేసిన తరుణంలో సోమవారం ఆల్ ఆంధ్ర రోడ్డు మరమ్మతులు నాణ్యత పరిశీలనకు విచ్చేసిన జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దిన్ కర్ పుండ్కర్ మెలియాపుట్టి నుండి పాతపట్నం వరకు 12 కిలోమీటర్ల మేర డబల్ రోడ్డు కోసం స్వయంగా పరిశీలన చేసి అధికారులకు ఎస్టిమేషన్ రెడీ చేయమని ఆదేశాలు జారీ చేశారు.

## అన్నం పెట్టే రైతన్నలకి పెట్టుబడి సాయం..




**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** ఎస్.కోట పట్టణంలో విజన్ టెక్ ఆఫీసులో భారతీయ జనతా పార్టీ మీడియా ప్రతినిధుల సమావేశం ఏర్పాటు చేయడమైనది ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు దొడ్డి సూర్యారావు పార్టీ నాయకులు వారాడ చిరంజీవి యాదవ్ దాసెట్టి దాశరధి మోపాడఅప్పారావు మరియు రైతులు గనివాడ అప్పారావు వేమలి గంగరాజు నానిగిరి కృష్ణ తో కలిసి మాట్లాడుతూ రైతు భద్రతే ఆహార భద్రత అనే నినాదంతో దేశానికి అన్నం పెట్టే రైతన్నలకి పెట్టుబడి సాయం కింద భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కిసాన్ సన్మాన్ నిధి అనే పథకం పేరుతో ప్రతి ఏట 6000 రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని దానిలో భాగంగా 19వ విడత కార్యక్రమం కింద నాలుగు గంటల తర్వాత దేశవ్యాప్తంగా ఉన్న 9.8 కోట్ల రైతన్నల ఖాతాలో 22 వేల కోట్ల రూపాయలు జమ చేయడం జరిగినదని అలాగే మన రాష్ట్రంలో 42 లక్షల మంది రైతులకు ఎనిమిది వందల కోట్ల పైచిలుకు జమ చేయడం జరిగినదని రైతులందరూ తమ ఆనందాన్ని సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతుల తరఫున భారతీయ జనతా పార్టీ తరఫున ప్రత్యేక అభినందనలు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అదేవిధంగా ఈ పథకం ద్వారా వచ్చే ఫైనాన్షియల్ ఇయర్ నుండి 6000 నుంచి 10,000 రూపాయలు రైతులకు పెట్టుబడి సాయం కింద అందించనున్నారని దీని ద్వారా రైతన్నలకు మరింత ఆర్థిక సాయం అందం ఉందని అన్నారు.

## అద్భుతం మహా అద్భుతం





**శివకేశవుల దర్శన భాగ్యంభక్తులకు అందరికీ ఇదే మా ఆహ్వానం**

**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** కసాపురం శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానంలో మహా వైభవంగా మహా శివుడి శివరాత్రి ఉత్సవాలు వైభవంగా 26.2.25 ఉ.6 నుండి ప్రారంభించి రాత్రి జాగరణ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రొజెక్టర్ షో ద్వారా భక్తి సినిమాలు మహనీయుల ప్రవచనాలు 27.2.25 గురువారం వరకు జరగను భక్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుచున్నాము 26.2.25 బుధవారం మహాశివరాత్రి పురస్కరించుకొని పట్టణ పల్లె ప్రజలందరికీ మహా భాగ్యంగా భారతదేశం నందు ఉన్న పవిత్ర వివిధ పుణ్య నదుల( గంగ యమునా సరస్వతి త్రివేణి సంఘం మానస సరోవరం) నుండి జలాలను మరియు 144 సంవత్సరాలు ఒక్కసారి వచ్చే ప్రయాగ రాజ్ మహా కుంభమేళ గంగాజలాలను తీసుకురావడం జరిగినది అలాగే శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి సందర్భంగా (నర్మదా బాణలింగ మధు వర్ణం సాలిగ్రామ్ కాశీ శివలింగం) ఏర్పాటు చేయడం భక్తాదుల స్వహస్తాలతో వివిధ గంగా జలాలు తీర్థాలతో ఆవు పాలతో మహా శివునికి అభిషేకాలు భక్తుల చేతుల మీదుగా చేయించబడును ప్రతి ఒక్కరికి చిన్న కలశాలతో ఈ గంగా జలమును ఇవ్వబడును ఎంతటి భాగ్యాన్ని మనకు భక్తులకు కల్పించిన దేవస్థానం ధర్మకర్త తలారి పరుశురాముడు శకుంతలమ్మ దంపతులు మరియు ఆలయ కమిటీ మహాశివరాత్రి వేళ శివ కేశవులను చూచిన వారి జన్మ ధన్యం ఓం నమో నారాయణాయ ఓం లక్ష్మీ నారాయణాయ ఓం నమశివాయ

## ఆర్టీవో అధికారులు నిర్లక్ష్యం..

**నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థులను తరలింపు..**

**.ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత..**

**.పిల్లలు జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రైవేట్ స్కూల్స్ కస్పాండెంట్స్ మరియు ప్రిన్సిపల్స్..**




**విజయనగరం జిల్లా, శృంగవరపుకోట మండలం, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ : ప్రతినిధి.** శృంగవరపుకోట పట్టణం లో కౌముది గ్లోబల్ స్కూల్, రామన్ స్కూల్, సర్వేపల్లి స్కూల్, ప్రైవేట్ పాఠశాలలు స్కూల్ బస్సులో ప్రయాణం చేస్తున్న విద్యార్థిని విద్యార్థులకు బస్సులో సరైన కూర్చునే స్థలం లేక నిలబడి వారి వారి ఇండ్లకు చేరే పరిస్థితి తలెత్తుతుంది. స్కూల్ బస్సులో ప్రయాణించడానికి వేలాది రూపాయలు వసూలు చేస్తున్నటువంటి ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు పాఠశాల విద్యార్థులు బస్సులో స్థలం కల్పించే బాధ్యత మరిచిపోయి విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలు ఆడుకుంటున్నారు. పరిమితికి మించి బస్సులో ప్రయాణం చేయిస్తున్న సరే ఇటు విద్యాశాఖ అధికారులుకు గానీ అటు రవాణా శాఖ అధికారులకు గానీ కనువిప్పు కలగడం లేదు అని పలువురు ఆరోపిస్తున్నారు. గతంలో జరిగిన అనేక యాక్సిడెంట్లను దృష్టిలో పెట్టుకొని రవాణా శాఖ అధికారులు ఎప్పటికప్పుడు స్కూల్ బస్సులను పర్యవేక్షిస్తూ పరమతికి మించి విద్యార్థులను బస్సులో తరలిస్తున్న స్కూళ్లకు నోటీసులు జారీ చేసి బస్సు పర్మిషన్ లను రద్దు చేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

# వాల్టా చట్టం అధికారులకు, పాలకులకు చుట్టమా?

## పర్యావరణవేత్త, న్యాయవాది బొబ్బిలి రామకృష్ణ ...

**శృంగవరపుకోట, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము :** శృంగవరపుకోట. పట్టణంలోని పుణ్యగిరికు వెళ్లే రహదారి వద్ద రహదారి మరియు చపట నిర్మాణ పనుల్లో భాగంగా ఏళ్ల నాటి బలమైన చింత, సిరిపుడు చెట్లను తొలగించే విధంగా గట్టు నిర్మాణానికి ప్రణాళికను జె.ఇ. ఇవ్వడము పర్యావరణ పరిరక్షణ పై అవగాహనా లోపాన్ని, వారి అజ్ఞానాన్ని తేటతెల్లం చేస్తున్నట్లుగా ఉందని పర్యావరణవేత్త, న్యాయవాది బొబ్బిలి రామకృష్ణ ఆరోపించారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ చెట్లను తొలగించకుండా వాటికి దక్షిణ భాగము వైపు గట్టును కట్టినట్లయితే బలంగా పెరిగిన చెట్లను రక్షించ వచ్చునని భక్తులు, బాటసారులు సేద తీరేందుకు వాటి నీడ ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఇప్పటికే పట్టణములోని వేలాది వృక్షాలు అభివృద్ధి పేరుతో నరికివేయబడ్డాయని, కొత్తగా చెట్లు పెంచాలన్నా చోటు కరువైన పరిస్థితి నెలకొంది, ఉన్న చెట్లను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.



రావి చెరువు కల్వర్టు నిర్మాణము సాకుతో వాగులోని ఏళ్ళ నాటి బలమైన చింత చెట్లను నరికివేసారు. మూడు చింత చెట్లులో ఒక చింత చెట్టును నరికివేయగా మిగిలిన చింత చెట్లను నరికివేసేందుకు సిద్ధంగా ఉన్న గుత్తేదారుడు (మహేష్) ను రామకృష్ణ వివరణ కోరారు. అనుమతులు ఉన్నాయా అని అడిగితే సదరు గుత్తేదారుడు ఎటువంటి అనుమతులు తీసుకోలేదన్నారు. చెట్లను నరికి ఏమి చేయబోతున్నారని అడుగగా పక్కన పడేస్తామని సమాధానమిచ్చారు. పంచాయితీ తీర్మానము చేసి, తొలగింపుకు కారణాన్ని తెలియజేసి, తహసీల్దారు వారి నుండి తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని రామకృష్ణ గుత్తేదారుడికి సూచించారు. సర్పంచి చెప్పారని వివరాలు తెలీకుండా చెట్లు నరికితే నేరానికి బాధ్యులు కాగలరని సూచించారు.

# మొదటి ప్రాధాన్యత ఓటు వేసి పాకలపాటి రఘువర్మను గెలిపించండి





**ఏపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మజ్జి మదన్ మోహన్**

**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్:** ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎపిటిఎఫ్ మరియు ఇతర అధ్యాపక, ఉపాధ్యాయ సంఘాలు బలపర్చిన ఉమ్మడి అభ్యర్థి పాకలపాటి రఘువర్మను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మజ్జి మదన్ మోహన్ అన్నారు. సోమవారం నాడు పొందూరు మండలం తాడివలస ఉన్నత పాఠశాల, పిల్లల వలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పొందూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ,లోలుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ,కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ,బురిడి కంచరాం వీటితో పొందూరు మండలంలో ఉన్న హై స్కూళ్లను , జూనియర్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల నుద్దేశించి ఆయన మాట్లాడుతూ సైద్ధాంతిక పోరాటం చేసే నిజాయితీ పరుడు, విద్యారంగ ప్రగతి కోసం ఉపాధ్యాయ సంక్షేమం కోసం పోరాడే శక్తి ఉన్న నాయకుడు పాకలపాటి రఘువర్మ అని అన్నారు. గతంలో ఎమ్మెల్సీ గా ఉన్న కాలంలో ఉపాధ్యాయ సమస్యలపై అలుపెరగని పోరాటం చేశారని గుర్తు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఉపాధ్యాయ, అధ్యాపక సమస్యలను పరిష్కరించే సమర్థత ఉన్న నాయకుడు పాకలపాటి రఘువర్మే నని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పూజారి హరిప్రసన్న, మండల నాయకులు మొగదాల రమణారావు, కోరుకొండ విజయ్ కుమార్, తాడివలస ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బల్ల కంటయ్య, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిల్లల వలస ప్రధానోపాధ్యాయుడు సుగ్గు కాసులు బాబు,పప్పల తిరుమ లరావు, పొన్నాడ తేజేశ్వరరావు, దుంపల శ్రీనివాసరావు, తూతిక పాపారావు,యెలకల ఆదినారాయణ,దండా శ్రీనివాస రావు, గుంటుకు మురళీకృష్ణ, ఉపాధ్యాయ సిబ్బంది, మద్దతు తెలుపుతున్న వివిధ సంఘాల ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

# రెవిన్యూ ఉద్యోగులను వేధిస్తున్న కుటమి ప్రభుత్వానికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో గుణపాఠం తప్పదు.

**ఏపీ ఎన్జీవో రాష్ట్ర నాయకులు ఎల్ వి సాగర్.**

**పోడూరు /ఆచంట.ఫిబ్రవరి 24,ప్రజాజ్యోతి న్యూస్.** రాష్ట్రంలో రెవిన్యూ ఉద్యోగులనుతొలగించాలని నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో ఉద్యోగుల ఆగ్రహానికి గురికాక తప్పదని ఏపీ ఎన్జీవో రాష్ట్ర నాయకులు ఎల్ వి సాగర్ హెచ్చరించారు. పశ్చిమగోదావరి జిల్లా ఆచంట తాసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఉద్యోగులను సోమవారం కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఉద్యోగులకు డిఏ పెండింగ్ లో ఉండవని చంద్రబాబు ఎన్నికల హామీ ఇచ్చి ఆ హామీని తుంగలో తొక్కారనిధ్వజమెత్తారు.2018 నుంచి డి ఏ లు బకాయిలు ఉన్నాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్న ఇచ్చిన హామీలు ఇంతవరకు నెరవేర్చుకపోవడం మోసపూరిత హామీ అని ధ్వజమెత్తారు. రెవిన్యూ కార్యాలయాల్లో పనిచేస్తున్న కంప్యూటర్ డేటా ఆపరేటర్లు ఎమ్మెల్సీ ఎన్నికల అనంతరం తొలగిస్తామన్న ప్రభుత్వ చర్యలను తిప్పి కొట్టి ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. రెవెన్యూ ఉద్యోగుల భద్రత కోసం ఉభయగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థిగా దిడ్ల వీర



రాఘవులు లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రెవెన్యూ ఉద్యోగులను కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కే రాజా రామ్మోహన్ రాయ్, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు వై రాము, జిల్లా అధ్యక్షులు ఎస్ వి ఎన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ యోజన నిధులు సద్వినియోగం చేసుకోవాలి..

**మార్చి 31 లోగా పనులు పూర్తి చేయాలి..**

**కలెక్టర్ పి ప్రశాంతి**

**రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** పీఎం ఆదర్శ యోజన ప్రతిపాదిత పనులు మార్చి 31 లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్ నుంచి ఏలూరు , కాకినాడ జెడ్పీ సి ఈ వో లతో పీఎం ఆదర్శ యోజన పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి, పిఎం ఆదర్శ యోజన కింద షెడ్యూల్ కులాల నివాసిత గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ రాజ్, రూరల్ వాటర్ సప్లై సంస్థ ఆధ్వర్యంలో ప్రతిపాదిత పనులు మార్చి 31 లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లా లకు చెందిన నిధులను విడుదల చేసినట్లు చెప్పారు. సుమారు కోట్ల నిధులు తో 100 పనులు పూర్తి చెయ్యాల్సి ఉందన్నారు. సిసి రోడ్లు, డ్రెయిన్స్ , ఎస్ డబ్ల్యూ పీసీ షేడ్స్ , పైపు



లైన్లు, సాలిడ్ లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ తదితర పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే సీసీ రోడ్లు నిర్మాణం పూర్తి చేశామని, వాటికి సంబంధించిన డ్రెయిన్స్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ప్రశాంతి పేర్కొన్నారు. మార్చి 31 లోగా నిధులను ఖర్చు చేయాలని, వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. తూర్పు గోదావరి జిల్లా పరిధిలో రాజమండ్రి డివిజన్ రాజానగరం, సీతానగరం , కోరుకొండ , కొవ్వూరు డివిజన్ లో దేవరపల్లి, గోపాలపురం , నల్లజర్ల , తాళ్లపూడి, కొవ్వూరు మండలాల్లో పలు అభివృద్ధి పనులకు చెందిన వాటిపై మండలాలు వారీగా సమీక్షించారు. జూమ్ సమావేశంలో జెడ్పీ సీఈవో లు సుబ్బారావు (ఏలూరు) లక్ష్మణ కుమార్ (కాకినాడ), డిడి సాంఘిక సంక్షేమ అధికారి ఎమ్మెస్ శోభారాణి, ఆర్డబ్ల్యు ఎస్ ఎస్ ఈ బివి గిరి, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని కలిసిన దుంపల రామారావు

**రామారావు బాగున్నావా అంటూ ఆత్మీయంగా పలకరించిన జగన్మోహన్ రెడ్డి**



**శ్రీకాకుళం , ప్రజాజ్యోతి న్యూస్:** వైకాపా అధినేత , మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని వైఎస్సార్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు( లక్ష్మణ రావు )సోమవారం నాడు విజయవాడ లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రామారావు బాగున్నావా అంటూ జగన్మోహన్ రెడ్డి ఆయనను ఆప్యాయంగా పలకరించారు. ఈయనతో పాటు బీసీ సాధికారత చైర్మెన్ , కడప ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ ఉన్నారు.

## కూటమి అభ్యర్థి శ్రీ పేరాబత్తుల రాజశేఖర్ గారికి మద్దతు తెలియజేస్తూ



**ప్రత్తిపాడు ప్రజా జ్యోతి రిపోర్టర్. వీరబాబు** ఫిబ్రవరి 27వ తారీకు న జరగబోయే ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎలక్షన్ కోసం కూటమి అభ్యర్థి శ్రీ పేరాబత్తుల రాజశేఖర్ గారికి మద్దతు తెలియజేస్తూ కూటమి తరపున ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా గారు సలహా మేరకు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ బిక్కిన విశ్వేశ్వరరావు గారి ఆదేశానుసారం ప్రతిపాడు మండలం ధర్మవరం గ్రామంలో గ్గ్రాడ్యుయేట్ ఓటర్లను డోర్ టు డోర్ తిరిగి కూటమి అభ్యర్థికి ఒకటో నెంబర్ బ్యాలెట్ పై ఓటు వేయవలసిందిగా అభ్యర్థి ంచడం జరిగినది .ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ప్రత్తిపాడు మండల అధ్యక్షులు వూట వీరబాబు భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోన గాని గంగా గోపాలస్వామి మండల బిజెపి ఉపాధ్యక్షులు నాని పల్లి శ్రీనివాస్ బిజెపి మండల కోశాధికారి దొడ్డిపట్ల సుబ్బరాజు మండల బిజెపి కార్యదర్శి వూట భాస్కరరావు కడారి నాగేశ్వరరావు గోపు అబ్బులు రామదేవ సతీష్ గరగ అప్పన్న గ్రామంలో కార్యకర్తలు పాల్గొనడం జరిగినది

## ఆరోగ్యవంతమైన జీవితానికి ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు

**డి.ఎం.ఎం.టి వై భాస్కర రావు**




**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** ఆరోగ్యవంతమైన జీవితానికి ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు ఎంతగానో దోహదం చేస్తాయని ప్రకృతి వ్యవసాయ డి.ఎం.ఎం.టి వై భాస్కర రావు అన్నారు. పొందూరు మండల కేంద్రంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయనిక ఎరువులను వాడకుండా సేంద్రీయ ఎరువులను ఉపయోగించి పండించిన కూరగాయలను వినియోగించడం వలన ప్రస్తుతం ప్రబలుతున్న వివిధ రకాల రోగాల బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునని తెలిపారు. ప్రతీ ఒక్క రైతు సేంద్రీయ పద్ధతులను అలవరుచుకోవాలని పిలుపునిచ్చారు.ప్రతీ సోమవారం నాడు వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్. టు పి.మల్లేష్ , బి రవికుమార్ , ఎల్. టు ఎన్.ఎఫ్ బి హైమావతి , ఐ.సి.ఆర్.పి.ఎస్ పాల్గొన్నారు.

## మల్లాది వారి రిసెప్షన్ వేడుకకు హాజరైన.. మురళీరాజు..



**కాకినాడ జిల్లా ఫిబ్రవరి 24:- ( ప్రజా జ్యోతి )స్టాఫ్ రిపోర్టర్** పెద్దాపురం నియోజకవర్గం కాకినాడ లక్ష్మి పరిణయ ఫంక్షన్ హాల్ లో జరుగుచున్న విజయవాడ సెంట్రల్ మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణువర్ధన్ కుమార్తె లక్ష్మీ చంద్రిక రిసెప్షన్ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వధించిన మాజీ మంత్రివర్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు మాజీ మంత్రివర్యులు చెల్లుబోయిన వేణుగోపాల్ కృష్ణ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా మాజీ శాసనసభ్యులు సత్తి సూర్యనారాయణ రెడ్డి ఎం.ఎం.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు

ఈ కార్యక్రమంలో కోలా తాతబాబు బొల్లు నాగేశ్వరరావు జువ్వల దొరబాబు

# పెండింగ్ కేసులదర్యాప్తు త్వరితగతిన పూర్తి చేయాలి...






**అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా..**
**రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు నిర్దిష్ట ప్రణాళిక..**
**నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ దిశ నిర్దేశం..**

**అనకాపల్లి, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** జిల్లాలోని పెండింగ్ కేసుల దర్యాప్తు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశించారు. నిర్దిష్ట ప్రణాళికతో పెండింగ్ కేసులు వేగంగా పరిష్కరించాలన్నారు. జిల్లా ఎస్పీ సోమవారం జిల్లాలోని పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించారు.

రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రణాళికాబద్ధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ తుహిన్ సిన్హా పాత పెండింగ్ కేసులు సాధారణ కేసులు, ఎన్.డి.పి.ఎస్, దొంగతనం, రోడ్డు ప్రమాదాలు, సాధారణ మరణాలు, పెండింగ్ నాన్ బెయిలబుల్ వారెంట్స్, ఎన్ఫోర్స్మెంట్ తదితర కేసులను సమీక్షించారు.పోలీస్ స్టేషన్ల వారీగా పాత పెండింగ్ కేసుల వివరాలు, ప్రస్తుత కేసుల స్థితిగతులు, నమోదైన కేసుల్లో నేరస్తుల అరెస్టు, కేసు దర్యాప్తు తీరుతెన్నులపై సంబంధిత పోలీస్ అధికారులతో ఆరా తీసి, ఆయా కేసుల దర్యాప్తు పూర్తికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ల వారీగా దర్యాప్తు లో ఉన్న పెండింగ్ కేసులు తగ్గించుకోవాలని, వీలైనంత త్వరగా కేసులను పరిష్కార దశకు తీసుకురావాలని, అరెస్టులు, చార్జ్ షీట్లు, సమన్లు పెండింగ్ లో ఉంచకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే నేరస్తులు తప్పించుకునే వీలు లేకుండా న్యాయ స్థానాలలో తగిన సాక్ష్యాధారాలు ప్రవేశపెట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలన్నారు. కేసులకు సంభందించిన అన్ని వివరాలను సిసి టీఎన్ఎస్ లో పొందుపర్చాలన్నారు. దొంగతనం నేరాల్లో నిందితులను సత్వరమే పట్టుకోని ప్రాపర్టీ రికవరీ శాతాన్ని పెంచాలని, దొంగతనాలు, దోపిడీలు, చైన్ స్నాచింగ్ తదితర నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, రాత్రి సమయంలో రెగ్యులర్ బీట్లతో వాహనాల తనిఖీలు చేసి కట్టడి చేయాలని, నేర నియంత్రణకు విస్తృతంగా విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలనారు.రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఇంటిగ్రేటెడ్ రోడ్ యాక్సిడెంట్ డేటాబేస్ (ఐ ఆర్ ఏ డి ) ద్వారా రోడ్డు ప్రమాద డేటాను విశ్లేషించి, ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో నివారణ చర్యలు చేపట్టాలన్నారు. వాహన తనిఖీలు చేపట్టి ఎం.వి.చట్టం ప్రకారం జరిమానాలు విధిస్తూ, ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలు పాటించేలా కృషి చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం డ్రంకెన్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహించాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించేవారిపై చర్యలు తీసుకోవాలని, న్యూసెన్స్,పెట్టి కేసులు నమోదు చేయాలన్నారు. జిల్లాలో గుర్తుతెలియని మృతదేహాలు, కారణం తెలియని మరణం కేసులు, అనుమానాస్పద మృతి కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ఆయా కేసుల్లో అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి పూర్తిస్థాయిలో సాక్ష్యాధారాలు సేకరించాలని, ఆర్ఎఫ్ఎస్ఎల్, ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులను త్వరితగతిన తెప్పించుకుని పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే నాన్ బైలబుల్ వారెంట్స్ పెండింగ్ లేకుండా చూసుకోవాలని, వారెంట్ లు సంబంధిత వ్యక్తులకు సర్వ్ చేసి కోర్టుల ముందు హాజరయ్యేలా చూడాలని, కోర్టులు జారీ చేసిన నాన్ బైలబుల్ వారెంట్ లు ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయో జాబితా రూపొందించి ప్రత్యేకంగా టీమ్స్ ఏర్పాటుచేసి త్వరితగతిన ఎగ్జిక్యూట్ చెయ్యాలని ఆదేశించారు.గంజాయి వంటి మాదక ద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన చర్యల గురించి, సైబర్ నేరాలపై ప్రజలు మరియు విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. పేకాట, కోడిపందేలు మరియు చట్టవ్యతిరేక,అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచాలన్నారు.. పోలీసు అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా గ్రామసందర్శన చేసి చెడు నడతకలిగిన వ్యక్తుల స్థితిగతులను తనిఖీ చెయ్యాలని, పాత నేరస్థులపై నిఘా ఉంచాలని, గ్రామాలలో ఎంట్రీ మరియు ఎగ్జిట్ ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలన్నారు.ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని పాటిస్తూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించాలన్నారు. వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉండాలని, మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలకు పోలీస్ శాఖపై నమ్మకం పెంపొందించేలా సేవలు అందించాలని సూచించారు.

**ప్రతిభ కనబరిచిన అధికారులకు రివార్డులు..**

ఎన్ఫోర్స్మెంట్ లో ప్రతిభ కనబరిచిన ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, ఎస్.బి ఇన్స్పెక్టర్ ఎస్.బాల సూర్యారావు, పాయకరావుపేట ఇన్స్పెక్టర్ జి.అప్పన్న, చోడవరం ఇన్స్పెక్టర్ పి.అప్పలరాజు, వి.మాడుగుల ఎస్సై జి.నారాయణరావు, రోలుగుంట ఎస్సై పి.రామకృష్ణారావు లకు ప్రశంసా పత్రాలు మరియు నగదు రివార్డులను ఎస్పీ ఈ సందర్భంగా అందజేశారు. నేర సమీక్ష సమావేశంలో అదనపు ఎస్పీలు ఎం.దేవప్రసాద్, ఎల్.మోహనరావు, ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీమతి ఎం.శ్రావణి, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ వి.విష్ణు స్వరూప్, నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీపి.శ్రీనివాసరావు, ట్రైనీ డీఎస్పీ ఎం.వి.కృష్ణ చైతన్య, ఇన్స్పెక్టర్లు కె.లక్ష్మణమూర్తి, ఎస్.బాల సూర్యారావు, ఎస్సై బి.రమణయ్య, ఎస్.ప్రసాద్, బి.సురేష్ బాబు మరియు జిల్లా సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకంపై దుకాణాలలో తనిఖీలు..

**ప్లాస్టిక్ వాడకం పై అవగాహన కల్పించిన అమ్ముతున్న వారిపై చర్యలు తప్పవు..**
**కమిషనర్ రఘునాథరెడ్డి..**



**బాపట్ల జిల్లా ఫిబ్రవరి 24:- ( ప్రజా జ్యోతి )స్టాఫ్ రిపోర్టర్..** బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని ప్లాస్టిక్ అధికంగా విక్రయించే దుకాణాలపై సోమవారం మునిసిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి ఆదేశాల మేరకు శానిటరీ ఇన్స్పెక్టర్ సి.హెచ్.కరుణా తనిఖీలు చేపట్టారు దుకాణదారుల వద్ద నుండి 8 కిలోల ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకున్నారు. కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటికే పలుమార్లు పత్రికాల ద్వారా సోషల్ మీడియా ద్వారా పురపాలక సంఘము నుండి ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన కల్పించామని తెలిపారు అయినా దుకాణదారులు అవేమీ పట్టించుకోకుండా విచ్చలవిడిగా ప్లాస్టిక్ అమ్మడం చేస్తున్నారని కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు ఇకపై రాబోయే రోజుల్లో ఆకస్మిక తనిఖీలు చేపడతామని దుకాణదారులు ప్లాస్టిక్ వాడటం చేస్తే తీవ్ర చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ఆఫ్ కమిషనర్ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఆరోగ్య శ్రీ స్థానంలో ఆరోగ్య భీమా

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ లో ఆరోగ్య శ్రీ పథకానికి ప్రభుత్వం స్వస్తి చెప్పేందుకు సిద్ధమయింది. ఈ మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఆరోగ్యశ్రీ ప్రభుత్వ ఖజానాకు భారంగా మారడంతో ఈనిర్ణయం తీసుకుంటున్నట్లు గతంలోనే చంద్రబాబు అధికారులతో జరిగిన సమావేశంలో ప్రస్తావించారు. అందరికీ ఉచిత బీమా సౌకర్యం కల్పిస్తే ఖజానాపై భారం తగ్గుందని, తద్వారా బీమా కంపెనీలు ఇచ్చే సొమ్ముతో ప్రజారోగ్యాన్ని పరిరక్షించవచ్చని చంద్రబాబు భావించారు. ఈ మేరకు ఆయన ఆరోగ్య బీమా అమలు చేసేందుకు సిద్ధమయ్యారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాం నుంచి ప్రారంభమైన ఆరోగ్య శ్రీ పథకం బాగా పాపులర్ అయింది. అయితే దానివల్ల కార్పొరేట్ ఆసుపత్రులకు ఏటా వందల కోట్ల రూపాయలు చెల్లించాల్సి రావడంతో ఇబ్బందిగా మారింది. ప్రస్తుతం కొత్తగా ఏర్పాటయిన కూటమి ప్రభుత్వానికి ఆరోగ్య శ్రీ తెల్లఏనుగులా తయారైంది. ప్రజల్లో బాగా పాపులర్ అయిన ఈ పథకాన్ని తొలగించాలా? వద్దా? అన్న దానిపై చాలా వరకూ సమాలోచనలు జరిపి ఏ రకంగానైనా ప్రజారోగ్యాన్నికాపాడుకోవాడానికి మరొక కొత్త పథకంతో ముందుకు వస్తే తప్ప ఈ భారం నుంచి బయటపడలేమని చంద్రబాబు భావించారు. దీనికి సంబంధించిన ప్రతిపాదనలు కూడా అధికారులు సిద్ధం చేశారు. అంతా ఓకే అయితే ఏప్రిల్ నెల నుంచి ఆరోగ్య శ్రీ స్థానంలో ఆరోగ్య బీమా పథకం అమలులోకి వచ్చే అవకాశముంది. అయితే బీమా కంపెనీలు క్లెయిమ్ ల విషయంలో ఆలస్యం చేయకుండా కూడా ముందుగానే ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటుంది.కేవలం ఆరు గంటల్లోనే క్లెయిమ్ అయ్యేలా బీమా కంపెనీలకు చంద్రబాబు క్లియర్ కట్ గా ఆదేశించారు. అయితే ఏపీని రెండు యూనిట్లుగా విభజించాలని నిర్ణయించారు. శ్రీకాకుళం జిల్లా నుంచి కృష్ణా జిల్లా వరకూ ఒక యూనిట్ గా, గుంటూరు నుంచి మిగిలిన జిల్లాలను మరొక యూనిట్ గా గుర్తించనున్నారు. ఈ రెండు యూనిట్లకు వేర్వేరుగా టెండర్లు పిలిచి బీమా కంపెనీలను ఆహ్వానిస్తారు. ఎన్టీఆర్ ట్రస్ట్ కింద ఏడాదికి 25 లక్షల వరకూ ఉచిత చికిత్సలను అందిస్తున్నట్లుగానే ఈ ఉచిత బీమాతో కూడా ఏడాదికి ఇరవై ఐదు లక్షల వరకూ ఇవ్వాలని ప్రాథమికంగా నిర్ణయించారు. ఆదాయంతో సంబంధం లేకుండా అందరికీ ఉచిత బీమా వర్తింప చేసేలా చర్యలు తీసుకునే అవకాశముంది. ఏడాదికి రెండున్నర లక్షల మేరకేఉచితంంగా వైద్య సేవలు అందుతాయి. ఆపైన అవసరమైతే ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా అందించాలని నిర్ణయించారు. మరి బీమా కంపెనీలు ఈ కొత్త విధానంలో ప్రజలను ఏ మేరకు సంతృప్తి పరుస్తాయి? ఇబ్బంది పెడతాయన్నది చూడాల్సి ఉంది. దీనికి సంబంధించి చంద్రబాబు అధికారికంగా నిర్ణయం తీసుకుంటే ఏప్రిల్ నుంచి కొత్త ఉచిత బీమా పథకం ఏపీలో అమలు కానుంది.

# అన్నవరం దేవస్థానం సందర్శించిన జిల్లా కలెక్టర్ సన్మోహన్ సగిలి





**అన్నవరం ఫిబ్రవరి 24:- ( ప్రజా జ్యోతి )రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** కాకినాడ జిల్లా లో ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో దేవదాయ శాఖ నిర్వహించిన భక్తుల అభిప్రాయ సేకరణలో అన్నవరం దేవస్థానానికి చివరి స్థానం రావడంతో దేవస్థానం పరిస్థితులపై జిల్లా కలెక్టర్ సన్మోహన్ సగిలి సోమవారం అన్నవరం దేవస్థానంలో అన్ని విభాగాలను పర్యవేక్షించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు దేవస్థానం ఈవో వీర్ల సుబ్బారావు దేవస్థానం చైర్మన్ ఐ వి రోహిత్ దేవస్థానం సూపర్డెంట్లు సెక్షన్ అధికారులు పాల్గొన్నారు అన్నవరం దేవస్థానంపై దర్శనం, క్యూలైన్లు ,అన్నదానం ,స్వామి వారి ప్రసాదం (భూతాది )రూమ్స్ విభాగం సిఆర్ఓ ఆఫీసును కలెక్టర్ తనిఖీలు చేశారు దేవస్థానానికి వచ్చిన భక్తులను దేవస్థానం కల్పిస్తున్న పలు సౌకర్యాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు భక్తులకు కల్పించే రూమ్స్ విభాగంలో కలెక్టర్ డేటాను పరిశీలించారు దేవస్థానం కు సంబంధించిన రూమ్స్ డేటా సరిగా లేకపోవడం వలన సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు ఇకపై ఈ విధమైన నిర్లక్ష్యం కనిపిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని చెప్పారు పలు విభాగాల సిబ్బందితో సమావేశమై భక్తులుకు కల్పించే సౌకర్యాల పట్ల సిబ్బందికి తగిన సూచనలు చేచేశా కలెక్టర్ రాకును దేవస్థానం సిబ్బంది ముందుగానే తెలుసుకొని అప్రమత్తమై జాగ్రత్త తీసుకున్నారని పసిగట్టిన కలెక్టర్ ఆలయ ఉద్యోగులందరికీ ప్రతినెల దేవస్థానాన్ని సందర్శిస్తానని ఉద్యోగులను హెచ్చరించారు ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్మీడియట్ పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలి..



**బాపట్ల జిల్లా ఫిబ్రవరి 24:- ( ప్రజా జ్యోతి )స్టాఫ్ రిపోర్టర్..** జిల్లాలోఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశం ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష నిర్వహణపై సోమవారం వీక్షణ సమావేశం ద్వారా చీఫ్ సూపర్డెంట్లలతో జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 1వ తేదీ నుండి 20వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు జరుతాయని తెలిపారు జిల్లాలో 36 సెంటర్లలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందిని చెప్పారు ఈ పరీక్షలకు మొత్తం 19వేల219 మంది విద్యార్థులు హాజరవుతున్నారని తెలిపారు మొదటి రోజు మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్ష, రెండవరోజు ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్ష జరుగుతుందని తెలియచెప్పారు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష జరుగుతుందని సూచించారు విద్యార్థులకు బస్సు సౌకర్యం వివరాలు ఏపీఎస్ ఆర్టీసీకి బస్సు బయలుదేరు స్థలము పరీక్షా కేంద్రం వివరములను బయలుదేరు సమయం తెలుపుతూ లేఖ ప్రచురించాలని చెప్పారు విద్యార్థులకు ప్రయాణంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు ప్రతి విద్యార్థిని ఉదయం 8:30 కు పరీక్షా కేంద్రంలో ప్రవేశానికి అవకాశం కల్పించాలని కలెక్టర్ తెలిపారు 9 గంటల తర్వాత ఎవరిని పరీక్షా కేంద్రంలోనికి అనుమతించరాదని చెప్పారు పరీక్షా కేంద్రం చుట్టుపక్కల మండల రెవెన్యూ అధికారి ఆధ్వర్యంలో 144 సెక్షన్ ఉంటుందని తెలిపారు దీనికి సంబంధించి చీఫ్ సూపరింటెండెంట్ ఎమ్మార్వోలకు లేఖ రూపంలో తెలియపరచాలని చెప్పారు పరీక్షా కేంద్రాల్లో ఇన్విజిలేటర్లు తక్కువ ఉంటే సంబంధిత ఎంఈఓ లకు తెలిపి సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు పరీక్ష కేంద్రంకు నిర్దేశించిన సెట్ పేపర్లు 1,2,3 అనేది ఆ రోజు ఉదయం ఇవ్వటం జరుగుతుందని చెప్పారు పోలీస్ స్టేషన్ కు వెళ్ళి ఆ ప్రకారంగా సెట్ ప్రశ్నపత్రాలను తీసుకోవాలని ఆయన తెలిపారు సందేహాలు ఉంటే డిఇఓ తో సంప్రదించాలని చీఫ్ సూపరింటెండెంట్లకు కలెక్టర్ తెలిపారు. ప్రశ్నాపత్రాలు తీసుకొనుటకు ఉదయం 8 గంటలకు పేపర్ కస్టోడియన్లు అందరూ పోలీస్ స్టేషన్ కు వెళ్లాలని తెలిపారు చీఫ్ సూపరింటెండెంట్లు అందరూ ఉదయం 8:15 నిమిషాలకు పోలీస్ స్టేషన్ కు చేరుకోవాలన్నారు. 8:30 నిమిషాలకు ప్రశ్నా పత్రాలను బాక్స్ నుండి బయటకు తీయాలన్నారు. ఆ ప్రశ్న పత్రాలను పోలీసు వారి సహాయంతో నాలుగు చక్రాల వాహనంలో మాత్రమే ఆయా పరీక్షా కేంద్రాలకు తీసుకువెళ్లాలని తెలిపారు. ప్రశ్న పత్రాలను తీసుకువెళ్లేటప్పుడు ఎవరైనా ఫోటోలు తీసిన యెడల, పేపర్ లీక్ అయిన ఎడల చీఫ్ సూపరింటెండెంట్లు బాధ్యత వహించాలని ఆదేశించారు ప్రశ్న పత్రము పోలీస్ స్టేషన్ నుండి పరీక్షా కేంద్రానికి, జవాబు పత్రాలు పోస్ట్ ఆఫీస్ కు తీసుకువెళ్లడానికి రోజుకు రూ. 250 మంజూరు చేయబడుతుందని చెప్పారు ప్రశ్నపత్రం విద్యార్థికి ఇచ్చిన తర్వాత ప్రశ్నాపత్రం పై హాల్ టికెట్ నెంబర్ వేయించాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులను ఇబ్బంది పెట్టకూడదన్నారు పరీక్షలు సీసీ కెమెరా పర్యవేక్షణలో జరగాలని పేర్కొన్నారు ప్రతి పరీక్ష హాల్లో సీసీ కెమెరా ఏర్పాటు చేయాలని చెప్పారు ప్రశ్నాపత్రం బయటకు తీసేటప్పుడు చీఫ్ సూపరింటెండెంట్ శాఖ వారి సిబ్బంది మాత్రమే ఉండాలని తెలిపారు ప్రశ్న పత్రాలను నేరుగా చీఫ్ సూపరింటెండెంట్ శాఖ వారి సిబ్బంది మాత్రమే ఇన్విజిలేటర్లకు అందజేయాలని కలెక్టర్ చెప్పారు నాన్ టీచింగ్ స్టాఫ్ లో ఒక అటెండర్ ను మాత్రమే వాడుకోవాలన్నారు. ఇతర సిబ్బంది ఎవరూ పరీక్షా కేంద్రంలో ఉండకూడదని కలెక్టర్ ఆదేశించారు పరీక్షా కేంద్రంలో ఉండే ఇన్విజిలేటర్ల కు,అటెండర్ లకు ఫోటో గుర్తింపు కార్డులు తప్పనిసరిగా ఉండాలని తెలియజేశారు పరీక్ష జరిగే హాల్ కు చీఫ్ సూపరింటెండెంట్, డీఈవో తప్ప మరెవరు వెళ్లకూడదన్నారు. విద్యార్థులను 12 గంటల తర్వాత మాత్రమే బయటకు వెళ్ళుటకు అనుమతించాలన్నారు. పరీక్ష రాసేటప్పుడు ఓఎంఆర్ షీట్ పై విద్యార్థి సంతకం చేయాలని తెలిపారు ఓ.ఎం.ఆర్ షీట్ పై ఇన్విజిలేటర్ సంతకం చేసేటప్పుడు విద్యార్థి డేటా ఉందో లేదో చూసుకుని సంతకం చేయాలన్నారు. ఓ.ఎం.ఆర్ షీట్ పై విద్యార్థి హాల్ టిక్కెట్ నెంబరు వేసిన తర్వాత వారి నుండి హాల్ టికెట్ ను ఇన్విజిలేటర్ తీసుకోవాలన్నారు. విద్యార్థి జవాబు పత్రం ఇచ్చిన తర్వాత మాత్రమే హాల్ టికెట్ ను వారికి ఇవ్వాలని తెలియజేశారు పరీక్ష వ్రాసేటప్పుడు విద్యార్థిని తొందరపెట్టకూడదని కలెక్టర్ తెలిపారు. డిఇఓ తప్పనిసరిగా ప్రశ్న పత్రం అకౌంట్ నిర్వహించాలన్నారు. పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్లు అనుమతించబడవని ఆయన తెలిపారు. ఎవరి వద్దనైనా సెల్ ఫోన్ ఉన్న యెడల దానికి పూర్తి బాధ్యత చీఫ్ సూపరింటెండెంట్ల దేనని చెప్పారు చీఫ్ సూపరింటెండెంట్ లకు పరీక్షల నిర్వహణకు సంబంధించి సెల్ ఫోన్ ఇవ్వబడుతుందని ఆ ఫోన్ మాత్రమే వాడాలని సూచించారు పిల్లలు ఎవరైనా మాల్ ప్రాక్టీస్ కు పాల్పడినచో నిబంధన మేరకు ఆయా రిజిస్టర్ లలో నమోదు చేయాలన్నారు. మీడియా ప్రతినిధులకు పరీక్షా కేంద్రాలలోనికి అనుమతి లేదని కలెక్టర్ తెలియజేశారు అధికారులు ఎవరైనా పరీక్షా కేంద్రానికి వచ్చిన యెడల వారి వివరాలను విజిటర్స్ రిజిస్టర్ లో నమోదు చేయించాలని తెలిపారు. జవాబు పత్రంలో 24 పేజీల బుక్ లెట్ ఉంటుందన్నారు. విద్యార్థికి బుక్ లెట్ ఇచ్చినప్పుడు 24 పేజీలు ఉన్నాయో లేదో ఒకసారి చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వాటిలో పేజీలు తక్కువగా ఉన్న లేదా చిరిగిన వాటిని మార్చాలని చెప్పారు పేపర్ లీకేజ్ సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు పేపర్ లీకేజీ వలన ప్రభుత్వ, రాష్ట్ర, జిల్లా పరిపాలన పరపతిని దెబ్బతీస్తుందని పేర్కొన్నారు పేపర్ లీకేజ్ జరిగితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని కలెక్టర్ తెలిపారు. చీఫ్ సూపర్నెంట్ శాఖపర సిబ్బంది వారికి ఇచ్చిన హ్యాండ్ బుక్ ప్రకారం నిబంధనలను తూచా తప్పక పాటించాలని తెలిపారు. ఆకస్మిక తనిఖీలు కూడా నిర్వహించడం జరుగుతుందని సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేసి పరీక్షలు సజావుగా జరిగే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో డివిజన్ విద్యాధికారి ఎర్రయ్య, సర్వ శిక్ష అభియాన్ అధికారి నాగిరెడ్డి, స్పెషల్ ఆఫీసర్ కోదండరాం, జిల్లా పరిక్షా కమిటీ మెంబర్ సిహెచ్ సతీష్ బాబు, బి ఎ ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శేషకుమారి, చీరాల ఉమెన్స్ కాలేజీ ప్రిన్సిపల్ స్నేహలత తదితరులు పాల్గొన్నారు

# వీడిన రాజలింగమూర్తి హత్య కేసు

**కరీంనగర్ :** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన భూపాలపల్లి కి చెందిన రాజలింగమూర్తి ని హత్య కేసు మిస్టరీ వీడింది. నిందితులను పోలీస్ లు అరెస్ట్ చేశారు. రాజలిం గముర్తి హత్య కు భూవివాదాలే కారణమని భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే చెప్పారు. రాజలింగమూర్తి మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణంలో అక్రమాలు జరిగాయంటూ భూపాలపల్లి కోర్టులో కేసు వేయడంతో కేసీఆర్, హరీష్ రావు, మేడిగిడ్డ నిర్మాణ సంస్థకు కోర్టు గతంలో నోటీసులు జారీ చేసింది. అయితే రాజాలింగమూర్తి ఈ నెల 19 వ తేదీన హత్యకు గురైతే 20 వ తేదీన కోర్టులో మేడిగడ్డ పై విచారణ ఉండడంతో సంచల నంగా మారి రాజకీయ రంగు పులుముకుంది. రాజలింగ మూర్తి ని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమ ణారెడ్డి హత్య చేయించాడని, వెంకటరమణారెడ్డికి కేసీఆర్, హరీష్ రావు సహకరించారని మృతుడి భార్య సరళ ఆరోపించారు. దీంతో హత్యపై సీబీసీఐడీ విచారణ జరిపించాలని మంత్రులు, ఎమ్మెల్యేలను ఆమె డిమాండ్ చేశారు. రాజలింగమూర్తి ఈ నెల 19వ తేదీన భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రెడ్డి కాలని లో రాత్రి 8 గంటల సమయంలో దుండగులు కత్తిలతో దాడి చేసి హతమార్చారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు హత్యకు గల కారణాలపై విచారణ చేపట్టారు. పతకం ప్రకారమే లింగమూర్తి హత్య చేశారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. హత్య జరిగిన మరుసటి రోజు భూ వివాదాల నేపథ్యంలోనే హత్యకు గురైనట్లు ప్రాథమిక విచారంలో తేలడంతో రేణుకుంట్ల సంజీవ్, పింగళి శ్రీమంత్, మోరే కుమార్, కొత్తూరి కుమార్, రేణుకుంట్ల కొమురయ్యపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కేసు పోలీస్ లకు సవాలుగా మారడంతో విచారణను వేగవంతం చేసి భూపాలపల్లి పోలీస్ లు అరెస్ట్ చేసిన ఏడుగురు నిందితుల, పరారి లో ఉన్న నిందితుల పేర్లను భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే వివరించారు. ఏ1 రేణికుంట్ల సంజీవ్ (36), ఏ2 పింగిలి సీమంత్ (22), ఏ3 మోరె కుమార్ (35), ఏ4 కొత్తూరి కుమార్ (38), ఏ5 రేణికుంట్ల కొమురయ్య (60), ఏ6 దాసరపు కృష్ణ (45), ఏ7 రేణికుంట్ల సాంబయ్య (56) లని తెలిపారు.ఏ8 కొత్త హరిబాబు, భూపాలపల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ (బీఆర్ఎస్), ఏ9 పుల్ల నరేష్, ఏ 10 పుల్ల సురేష్ పరారీలో ఉన్నారని పోలీస్ టీం లు గలిస్తున్నాయని ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. ఈ కేసుకు సంబంధించి ఇంకా లోతైన దర్యాప్తు కొనసాగిస్తు న్నామని ఎస్పీ వెల్లడించారు. నిందితుల నుంచి 2 కత్తులు, 2 రాడ్లు , 5 బైక్‌లు, 7 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నలుగురు కలిసి హత్య చేయగా.. ఇద్దరు రెక్కీలో పాల్గొన్నారని, మిగతా వారు నిందితులు హత్య చేసిన వారితో అటాచ్ లో ఉన్నట్లు ఎస్పీ చెప్పారు. భూపాలపల్లి లోని ఎకరం భూమి విషయంలో రేణుకుంట్ల సంజీవ్ కుటుంబం సభ్యులకు, హత్యకు గురయిన రాజలింగమూర్తికి వివాదం కొనసాగుతుంది. ఈ భూమికి సంభందించి కోర్టులో సైతం కేసు కొనసాగుతుందని ఎస్పీ చెప్పారు. రజలింగమూర్తిపై కక్ష తీర్చుకోవడానికి రేణుకుంట్ల సంజీవ్ కుటుంబం హత్య చేసినట్లు ఎస్పీ చెప్పారు. మూడు నెలల హత్యకు ప్లాన్ చేశారన్నారు.అయితే నిన్న ఆదివారం పోలీస్ లు నిందితులను అరెస్ట్ చేసినట్లు ఎస్పీ కిరణ్ ఖరే మీడియా కు చెప్పిన వెంటనే రాజలింగమూర్తీ భార్య సరళ మీడియా సమావేశం పెట్టీ హత్య కు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి కారణ మని ఆయనకు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు లు సహకరించారని సరళ మరోసారి ఆరోపణలు చేశారు. మేడిగడ్డ ప్రాజెక్ట్ నిర్మాణం, అవకతవకలపై రాజలింగమూర్తి కేసు వేసినందుకే హత్య చేయించారని సరళ ఆరోపించారు. హత్యకు భూ వివాదం కారణం కానే కాదని ఆమె చెబుతున్నారు. కేసు విచారణకు వస్తున్న సమయంలో గండ్ర వెంకటరమణారెడ్డి అనుచరుడైన మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ హరిబాబుతో హత్యకు ప్లాన్ చేసి రాజలింగమూర్తిని చంపారని సరళ ఆరోపించారు. ముమ్మాటికీ గండ్ర వెంకటరమణ రెడ్డి, కేసీఅర్, కేటీఆర్, హరీష్ రావు లు చేయించిన హత్యేనని సరళ ఆవేదన వ్యక్తం చేశారు.

# కార్మికుల సంక్షేమంపై రేవంత్ ఆరా



**మహబూబ్ నగర్ :** ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో జరిగిన ఘోర ప్రమాదం గురించి దేశమంతా చర్చించుకుంటోంది. అయితే, ఇంతటి భారీ టన్నెల్‌ను తవ్వే టన్నెల్ బోరింగ్ మెషీన్ ఎలా ఉంటుంది? టన్నెల్ కోసమే తయారుచేసిన ఈ మెషీన్ స్వరూపం ఎలా ఉంటుంది? ఇప్పుడు ఇవే అంశాలు కీలకం. టన్నెల్‌లో జరిగిన ప్రమాదానికి ఆ బోరింగ్ మెషీన్ కూడా దెబ్బతిన్నదని అంటున్నారు. అసలు టన్నెల్ బోరింగ్ మెషీన్ ఎలా ఉంటుందో చూద్దాం..శ్రీశైలం కొండను తవ్వుతున్న బోరింగ్ మెషీన్ అటూఇటూగా ఇలాగే ఉంటుంది. ఎస్ఎల్‌బీసీ భూగర్భాన్ని తొలిచేస్తూ, టన్నెల్‌ను నిర్మించడంలో బాహుబలి వంటి ఈ బోరింగ్ మెషీనే కీలకం. శ్రీశైలం దగ్గర దోమలపెంటలో ఉన్న ఎస్ఎల్‌బీసీ టన్నెల్ నిర్మాణానికి వాడుతున్న అర్థచంద్రాకారంలో ఉన్న సిమెంట్ దిమ్మెలు ఇవే. వీటిని ఉపయోగించి సొరంగాన్ని వృత్తాకారంగా ఇలా పకడ్బందీగా నిర్మిస్తున్నారు. 10 మీటర్ల వ్యాసంతో ఉన్న టన్నెల్ నిర్మించాలంటే, ఈ కొండల్లోని శిలలను తవ్వాలి. ఇది మనుషులు చేసే పనికాదు. భారీ యంత్రాలను ఉపయోగించి తవ్వాలి. అయితే ఇవి మార్కెట్లలో లభించేవి కావు. తవ్వాల్సిన టన్నెల్ కోసం, అక్కడి భూమి, శిలలు వంటి భౌగోళిక స్వరూపానికి తగ్గట్లుగా టన్నెల్ బోరింగ్ మెషీన్‌ను ప్రత్యేకంగా తయారు చేయాల్సి ఉంటుంది.బోరింగ్ మెషీన్ ఇలా భారీ పైప్‌లా ఉంటుంది. ఇది కొండను తొలుస్తుంది. అతి భారీ నిర్మాణంతో ప్రత్యేకంగా రూపొందించిన ఈ బోరింగ్ మెషీన్ ముందున్న బ్లేడ్స్- బండరాళ్లు, మట్టిన తొలుచుకుంటూ ముందుకు వెళుతుంది. ప్రస్తుతం ఎస్ఎల్‌బీసీ ఇన్‌లెట్ పాయింట్ నుంచి 14 కిలోమీటర్ల వరకు ఇలాంటి యంత్రమే తవ్వింది. ఈ బోరింగ్ మెషీన్ కొండను తొలుస్తున్న సమయంలో వచ్చే మట్టిపెళ్లలు, బండరాళ్లను ఇలాంటి కన్వేయర్ బెల్ట్ ద్వారా బయటకు తరలిస్తారు. మట్టిని బయటకు పంపించిన తర్వాత, టన్నెల్‌ని నిర్మించడానికి ప్రత్యేకంగా సిమెంట్ బ్లాక్స్‌ను తయారుచేస్తారు. ఆ సిమెంట్ బ్లాక్స్‌ను ఇలా టన్నెల్‌కు కవచంగా ఫిట్ చేస్తారు. తద్వారా భూ ఉపరితలం నుంచి వచ్చే ఒత్తిడిని ఈ సిమెంట్ బ్లాక్స్ తట్టుకునేలా నిర్మాణం సాగుతుంది. అలాగే భూమి పొరల నుంచి లీక్ అయ్యే నీటిని ఇవి అరికడతాయి. నీటి ఊట వల్ల ఈ సొరంగం దెబ్బతినకుండా ఈ సిమెంట్ బ్లాక్స్ రక్షణ కవచంగా నిలుస్తాయి.

# పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు

**సిద్ధిపేట :** జిల్లా అధికారుల సమన్వయంతో కలిసి ఎన్నికలు నిర్వహిస్తున్నాం.163 బిఎన్ ఎస్ఎస్ 2023 సెక్షన్ అమలు. పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ. ఈ నెల 27న జరుగు పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పోలీస్ కమిషనర్ డాక్టర్. బి. అనురాధ మాట్లాడుతూ సిద్ధిపేట జిల్లా వ్యాప్తంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలు 40, లొకేషన్లు 23. టీచర్స్ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలు 27, లొకేషన్లు 27. మొత్తం పోలింగ్ స్టేషన్లు 67 అన్ని పోలింగ్ స్టేషన్లకు నెంబర్ మార్క్ చేయడం జరిగింది. పోలింగ్ స్టేషన్లలో వెబ్ కాస్టింగ్ జియో ట్యాగింగ్ పూర్తి చేయడం జరిగింది. రూట్ మొబైల్స్ 8, స్ట్రైకింగ్ ఫోర్స్ 24, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ 3, ఎఫ్ఎస్టి విఎస్టి టీమ్స్ 45, ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి ఏసీపీలు 3 సిఐలు10 ఎస్ఐలు 27, ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుళ్లు 67, కానిస్టేబుళ్లు 312, మొత్తం పోలీస్ అధికారులు సిబ్బంది 419 మంది అధికారులు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు, మరియు సిఐలు సర్కిల్ పరిధిలో ఏసీపీలు డివిజన్ పరిధిలో బందోబస్తు పర్యవేక్షణ చేస్తారని కమిషనర్ తెలిపారు.



63 బిఎన్ ఎస్ఎస్ 2023 సెక్షన్ అమలు.
సిద్ధిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు 27-02-2024 రోజు ఉన్నందున. ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు గాను, 25-02-2025 సాయంత్రం 4:00 గంటల నుండి, తేదీ 28-02-2025 ఉదయం 8:00 గంటల వరకు. సిద్ధిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలింగ్ కేంద్రాల 100 మీటర్ల చుట్టూ 163 బిఎన్ ఎస్ఎస్ 2023 సెక్షన్ అమలు చేస్తున్నట్లుగా సిద్ధిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ సోమవారం ఉత్తర్వులు జారీ చేసినారు.

1 పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్ల చుట్టూ 163 ఃఔూ సెక్షన్ అమలులో ఉంది
2 ఐదుగురు కానీ అంతకంటే ఎక్కువమంది కానీ గుంపులు గుంపులుగా తిరగవద్దు.
3 పార్టీ జెండాలు పార్టీ గుర్తులు ప్లే కార్డ్స్ ధరించవద్దు ప్రదర్శించవద్దు.
4 మైకులు లౌడ్ స్పీకర్లు వాడరాదు పాటలు ఉపన్యాసాలు ఇవ్వకూడదు.
6 ధర్నాలు, రాస్తారోకోలు, ఊరేగింపులు, టపాకాయలు కాల్చడం లాంటివి నిర్వహించడం నేరంగా పరిగణించడంతో పాటు సదరు వ్యక్తుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని. పోలీస్ కమిషనర్ తెలిపారు.
పట్టభద్రులు, టీచర్లు పోలీసుల సలహాలు సూచనలు పాటించి ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి సహకరించాలని సూచించారు.

## భార్య భర్తల మెడపై కత్తి పెట్టి చోరీ..

**హుజురాబాద్ :** హుజురాబాద్లో భారీ చోరీ జరిగింది ప్రతాపవాడకు చెందిన రాఘవరెడ్డి ఇంట్లోకి ఆదివారం రాత్రి ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు చొరబడ్డారు. ఇంట్లో ఉన్న రాఘవరెడ్డి, అతని భార్య పై దాడి చేశారు. మెడపై కత్తులు పెట్టి బెదిరించి ఇంట్లో ఉన్న 70 తులాల బంగారు ఆభరణాలు, 8 లక్షల నగదును ఎత్తుకెళ్లారు. బాధితుల చరవాణిలను తీసుకెళ్లి బయటపడేశారు. విషయం తెలుసుకొని వచ్చిన రాఘవరెడ్డి కుటుంబీకులు వచ్చి గాయపడ్డ ఇద్దరిని చికిత్స నిమిత్తం హుజూరాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న సీఐ తిరుమల్ తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. వేలి ముద్రలు, నిపుణులు, డ్వాగ్ స్క్వాడ్ను రంగంలోకి దింపారు. కుటుంబ సభ్యుల మేరకు కేసు నమోదుచేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.
రాత్రి మూడు గంటల సమయంలో ముగ్గురు వ్యక్తులు ఇంట్లోకి చొరబడ్డారు. కత్తి మెడపై పెట్టి బెదిరించారు. టవల్తో నోరు, కాళ్లు కట్టేసి దాడి చేస్తూ డబ్బులు ఎక్కడ దాచిపెట్టారో చెప్పాలన్నారు. ఇంట్లో 70 తులల బంగారం, 8 లక్షల నగదు ఎత్తుకెళ్లారు. వెంటనే మా కుమారులకు ఫోన్ చేశాను 100 డయల్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేశాను.



## ఆస్తి కోసం సోదరుడి హత్య

**కరీంనగర్ :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని పోచమ్మవాడకు చెందిన జంగిలి బసవయ్యకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు. అందరికీ వివాహాలయ్యాయి. బసవయ్య కుమారుడు శ్రీనివాస్ ఆర్టీఏ ఏజెంట్‌గా పనిచేసేవాడు. మరో కుమారుడు గతంలోనే మరణించాడు. ముగ్గురు కూతుళ్లల్లో పెద్ద కుమార్తె భారతపు వరలక్ష్మి భర్త చనిపోవడంతో 22 ఏళ్లుగా పుట్టింట్లోనే తండ్రి దగ్గర ఉంటోంది. చిన్న కుమార్తె వొడ్నాల శారద కూడా భర్తను వదిలేసి తండ్రి వద్దే పుట్టింట్లో ఉంటోంది. ఈ ఇద్దరు బసవయ్యకున్న ఆస్తిలో భాగంగా ఇంటిపక్కనే ఉన్న వంద గజాల స్థలాన్ని తమకివ్వాలని తండ్రిని బలవంతం చేస్తున్నారు. కానీ, వందగజాల భూమిని కొడుకు శ్రీనివాస్‌కే రాసిస్తానని తండ్రి చెప్పడంతో.. అప్పట్నుంచీ గొడవ మొదలైంది. దాంతో వరలక్ష్మి, శారదా ఇద్దరూ కలిసి కోర్ట్ మెట్లెక్కారు. ఇప్పటికే ఈ కేసు కోర్టులో నడుస్తోంది.శ్రీనివాస్ ప్రస్తుతం హనుమాన్ వాడలో కిరాయి ఉంటుండగా.. ఆదివారం వేళ తల్లిదండ్రులను చూడ్డానికి పోచమ్మవాడలోని సొంత ఇంటికి వచ్చాడు. తండ్రితో మాట్లాడుతున్న క్రమంలో వరలక్ష్మి, శారదా కూడా మధ్యలో ఎంటరయ్యారు. దాంతో భూమి విషయంలో మాటామాటా పెరిగింది. ఇద్దరు చెల్లెళ్లు కట్టెలందుకుని రోడ్డుమీదకు ఈడ్చి శ్రీనివాస్‌ను చితకబాదారు. దాంతో తలపైన గాయాలైన శ్రీనివాస్ అక్కడికక్కడే మూర్ఛబోగా? ఆసుపత్రికి తరలించారు. కానీ, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శ్రీనివాస్ మృతి చెందడంతో ఈ ఘటన జగిత్యాలలో సంచలనంగా మారింది.పోచమ్మవాడలో ఉన్న వందగజాల స్థలం విలువ సుమారు 20 లక్షల వరకూ ఉండొచ్చునేమో. కానీ, నిత్యం కలిసుండే ఒకే కుటుంబంలో పట్టువిడుపుల్లేకుండా? కాంప్రమైజ్ అవ్వకుండా? ఒకరినొకరు అర్థం చేసుకునే పరిస్థితుల్లేకుండా నిత్యం గొడవ పడటం.. అది కాస్తా ముదిరి ప్రాణాలపైకే తేవడం బసవయ్య కుటుంబంలో తీవ్రవిషాదాన్ని రేపింది. మృతుడు శ్రీనివాస్ భార్య ఫిర్యాదు మేరకు వరలక్ష్మి, శారదపై పోలీసులు మర్డర్ కేసు నమోదు చేశారు. మరోవైపు, నిందితులు వరలక్ష్మి, శారదా పోలీసుల ముందు లొంగిపోయారు. మొత్తంగా సభ్యసమాజం నివ్వెరబోయేలా చేసిన ఈ ఘటన మానవ సంబంధాలు రాను రాను ఎంతలా మసకబారిపోతున్నాయో చూపించింది.

## ఎండ తీవ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలి:
**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**




**కరీంనగర్ :** రానున్న రోజుల్లో ఎండల తీవ్రత పెరిగే అవకాశం ఉండడంతో ప్రజలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.
ఎండల తీవ్రత, జాగ్రత్త చర్యలపై జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. వేసవిలో నీటిని కొద్దికొద్దిగా ఎక్కువసార్లు తీసుకోవాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థులు ఎక్కువసార్లు నీళ్లు తాగేలా చూడాలన్నారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో అంగన్వాడీ కేంద్రాల్లో ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచాలని, కేంద్రాలకు వచ్చే వారికి ఓఆర్ఎస్ ద్రావణం అందించాలని అన్నారు. వృద్ధాశ్రమాల్లో ఉంటున్న వారికి నిమ్మరసం అందించాల్సిందిగా నిర్వాహకులకు తెలియజేయాలన్నారు. నిర్వహణ పనుల్లో భాగంగా విద్యుత్ నిలిపివేయాల్సి వస్తే ఉదయం, సాయంత్రం వేళలో మాత్రమే నిలిపివేయాలని ఎలక్ట్రిసిటీ అధికారులను ఆదేశించారు. వేసవిలో మొక్కలకు మల్చింగ్ చేసి సంరక్షించాలని సూచించారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులు సిబ్బంది జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎండలు తీవ్రంగా ఉన్న సమయంలో ప్రజలు ఏమి చేయాలో ఏమి చేయకూడదో సూచించే పోస్టర్లను జన సందోహం ఉండే ప్రాంతాల్లో అతికించాలన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఆర్టీసీ బస్సులో ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్స కిట్ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎండ తీవ్రత కారణంగా మెడికల్ ఎమర్జెన్సీ ఏర్పడితే 108కి కాల్ చేయాలన్నారు. ప్రజలు ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని, మసాలా పదార్థాలు తగ్గించాలన్నారు. ఆరోగ్య సిబ్బంది ఎప్పటికప్పుడు ప్రజలకు అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని, అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా ఎండ తీవ్రత జాగ్రత్తలకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు.
ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి సబిత, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవాలి
**వైస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి**



**దేవనకొండ :** అలారుదిన్నె లో విలేఖరుల తో మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో వర్షాలు లేక పంటలు దెబ్బతిన్న రైతులను ఆదు కోవాలని వైస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఏటా సీజన్కు ముందే పెట్టుబడి సాయంగా రూ.13,500 అందజేసి అన్నదాతకు అండగా నిలిచింది అన్నారు . కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు దాటినా ఇప్పటి వరకు అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయలేదు అన్నారు . విత్తనాలు, రసాయన ఎరువులు, క్రిమి సంహారక మందులకు అప్పులు చేసి రైతులు పంటలు సాగు చేసారు అన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ. 20 వేలు పెట్టుబడి సాయం అందిస్తాం అని రైతులకు ఆశ చూపారు అన్నారు. సీజన్ ముగుస్తున్నా ఇప్పటి వరకు ప్రభుత్వం రైతుల ఖాతాల్లో నగదు జమ చేయలేదు అన్నారు, వైసీపీ ప్రభుత్వం సీఎం జగన్ మోహన్ రెడ్డి గారు రైతు భరోసా కేంద్రంల ద్వారా విత్తు నాటడం నుండి, పంటలు అమ్ముకొనే అంతవరకు భరోసా ఇచ్చిన, ధరల స్థిరీకరణ నిధి 3000 కోట్ల రూపాయలు ఏర్పాటు చేసి రైతులు నష్ట పోకుండా ఆదుకున్న నాయకులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి,పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద ఇప్పటి వరకు రూ.2 వేలు పెట్టుబడి సాయం అందింది. అక్టోబర్లో రబీ సీజన్ ప్రారంభం కానుండటంతో జొన్న, పప్పుశనగ పంటల సాగుకు పొలాలను సిద్ధం చేసుకుని విత్తనానికి సమాయత్తము అవుతున్నారు ఇప్పటికైనా రైతులకు పెట్టుబడి సహాయం అందించాలనికోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి అలారు దీన్నే ప్రభాకర్ రెడ్డి, నారాయణ రెడ్డి , శేషాద్రి రెడ్డి,తెర్నేకల్ సర్పంచ్ అరుణ్ కుమార్ పాల్గొన్నారు.



# ఒక్క జామ పండుతో ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలా!

మన శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు అందించే పండ్లలో జామపండ్లు ఒకటి. ఈ రుచికరమైన జామ పండ్లను మీ ఫుడ్ డైట్ లో చేర్చడం వల్ల అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి అంటున్నారు వైద్య నిపుణులు. జామ పండ్లలో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. ఇది మన శరీరానికి రోగనిరోధక శక్తిని పెంచి ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది. ఇది శరీరానికి ఉన్న రక్షణ శక్తిని పెంచుతుంది. ఆరెంజ్ లోని విటమిన్ సి కంటే జామలో నాలుగురెట్లు ఎక్కువగా ఉంటుంది. అలాగే జామ శరీరంలో ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుంచి రక్షించే ఉత్తమమైన యాంటీఆక్సిడెంట్లలో ఒకటిగా ఉంది. జామ పండ్లలో ఉన్న ఫైబర్ మంచి జీర్ణ సంబంధ ఆరోగ్యానికి సహాయపడుతుంది. ఇది జీర్ణ సమస్యలు, మలబద్ధకం వంటి సమస్యల నుంచి ఉపశమనం ఇవ్వడంలో చాలా ఉపయోగకరంగా ఉంటుంది. అదనంగా జామలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది కాబట్టి ఇది రక్తంలో చక్కెరను నియంత్రిస్తుంది. దీనితో పాటు ఇది షుగర్ ఉన్నవారికి మంచి పండు. జామ పండ్లలో విటమిన్ ఎ సమృద్ధిగా ఉంటుంది. ఇది కంటి ఆరోగ్యానికి ముఖ్యమైనది. ఇది కంటి చూపును మెరుగుపరుస్తుంది. అలాగే కంటి సమస్యలను దూరంగా ఉంచుతుంది. వయస్సు పెరిగే కొద్దీ కంటి చూపు తగ్గే సమస్యను నివారించేందుకు జామ జ్యూస్ తాగడం ఉపయోగకరంగా ఉంటుంది. జామలోని యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు జుట్టు, చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. జామలో ఉన్న పొటాషియం, ఫైబర్ గుండె ఆరోగ్యానికి ఉపయోగపడతాయి. ఇవి రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. గుండెజబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ప్రతి రోజూ ఒక జామ పండు తింటే సరిపోతుంది. ఒక జామ పండులో, ఒక అరటిపండులో సమానమైన పొటాషియం ఉంటుంది. జామలో సమృద్ధిగా ఉండే మాంగనీస్, ఆహారం నుంచి ఇతర ముఖ్యమైన పోషకాలను శరీరం బాగా గ్రహించేందుకు సహాయపడుతుంది. జామలో ఉండే మరో ముఖ్యమైన ప్రయోజనం ఫోలేట్ అనే ఖనిజం గర్భధారణకు సహాయపడుతుంది. 100 గ్రాముల జామ పండులో 68 కేలరీలు, 8.92 గ్రాముల చక్కర మాత్రమే ఉందని నిపుణులు చెబుతున్నారు. జామ పండ్లను తగిన పరిమాణంలోనే తినాలని వైద్య నిపుణులు

# బెండకాయ-నిమ్మరసంతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు..



బెండకాయ-నిమ్మరసం ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే సహజమైన డ్రింక్. ఇది జీర్ణక్రియను మెరుగుపరిచి, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. డయాబెటిస్ నియంత్రణ, టాక్సిన్ల తొలగింపు, చర్మ ఆరోగ్యాన్ని పెంపొందించడం, రోగనిరోధక శక్తిని పెంచడం వంటి అనేక లాభాలను అందిస్తుంది. రోజూ ఈ డ్రింక్ తీసుకోవడం వల్ల శరీరానికి ఎంతో మంచిది. ఉదయాన్నే బెండకాయ-నిమ్మరసం తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. బెండకాయలో ఉన్న ఫైబర్, నిమ్మరసంలో ఉన్న విటమిన్ జ, యాంటీఆక్సిడెంట్లు కలిసి శరీరానికి సహజమైన పరిష్కారాలను అందిస్తాయి. ఇది తేలికగా తయారు చేసుకోవచ్చు. ప్రతిరోజూ తీసుకుంటే ఆరోగ్యానికి ఎంతో మంచిది. జీర్ణ సమస్యలు ఉన్నవారికి బెండకాయ-నిమ్మరసం మంచి పరిష్కారంగా పని చేస్తుంది. బెండకాయలో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను మెరుగుపరచి, మల సరిణులను సులభతరం చేస్తుంది. బెండకాయలో ఉండే లేయర్ జీర్ణశక్తిని పెంచుతూ పేగుల ఇన్ఫ్లమేషన్‌ను తగ్గిస్తుంది. అదే విధంగా నిమ్మరసంలో ఉండే సిట్రిక్ యాసిడ్ జీర్ణక్రియలో ఎంజైమ్లను ఉత్తేజితం చేస్తూ శరీరానికి అవసరమైన పోషకాలను సులభంగా శోషించడానికి సహాయపడుతుంది. బరువు తగ్గాలనుకునేవారు బెండకాయ-నిమ్మరసాన్ని ఉదయాన్నే తీసుకుంటే సహజ మార్గంలో బరువు తగ్గవచ్చు. బెండకాయ తక్కువ కేలరీలతో ఉన్నా ఎక్కువ ఫైబర్‌తో ఆకలిని తగ్గిస్తుంది. దీని వల్ల మితమైన ఆహారం తీసుకోవడం, అన్‌నెసెసరీ స్నాకింగ్‌ను నివారించవచ్చు. పెక్టిన్ అనే ఫైబర్ చక్కెరను నెమ్మదిగా శోషించి రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్ చేస్తుంది. నిమ్మరసంలో ఉన్న యాంటీఆక్సిడెంట్లు మెటబాలిజాన్ని వేగవంతం చేసి శరీరంలోని అదనపు కొవ్వును కరిగించడంలో సహాయపడతాయి. డయాబెటిస్ బాధితులకు బెండకాయ-నిమ్మరసం మంచి పరిష్కారం అవుతుంది. బెండకాయలోని సహజమైన పదార్థాలు ఆహారంలో చక్కెర శోషణను తగ్గించి గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. అలాగే నిమ్మరసం ఇన్సులిన్ సెన్సిటివిటిని మెరుగుపరచి రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యంగా ఉంచుతుంది. శరీరంలో ఉన్న హానికరమైన పదార్థాలను కిడ్నీలు బయటకు పంపుతాయి. బెండకాయలో ఉండే యాంటీఆక్సిడెంట్లు కిడ్నీని రక్షిస్తాయి. నిమ్మరసం సహజమైన మూత్రవిసర్జకంగా పనిచేసి శరీరంలోకి వచ్చే రసాయనాలు, హానికర పదార్థాలను బయటకు పంపిస్తుంది. ప్రతి రోజూ ఈ డ్రింక్ తీసుకుంటే శరీరం హైడ్రేటెడ్‌గా ఉండి డిటాక్స్ జరుగుతుంది. చర్మ కాంతి కోసం ఖరీదైన స్కిన్‌కేర్ ఉత్పత్తులు అవసరం లేదు.

# జీలకర్రతో ఆ సమస్యలన్నిటికీ చిటికెలో రిలీఫ్



జీలకర్ర భారతీయ వంటశాలలలో ప్రధానమైన మసాలా దినుసు. అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలిగిన జీలకర్రను ఎన్నో రకాల సమస్యలకు విరుగుడుగా తీసుకుంటారు. ఇనుము, మెగ్నీషియం, కాల్షియం వంటి ముఖ్యమైన పోషకాలు ఇందులో సమృద్ధిగా ఉంటుంది. ఇందులో థైమోల్, కుమినాల్డిహైడ్ వంటి బయోయాక్టివ్ సమ్మేళనాలు కూడా ఉంటాయి. ఇవి అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటాయి. జీర్ణ సమస్యలను తగ్గించే యాంటీఆక్సిడెంట్ లక్షణాల కారణంగా దీనిని శతాబ్దాలుగా సాంప్రదాయ వైద్యంలో ఉపయోగిస్తున్నారు. జీలకర్రపై 2023లో జరిపిన ఒక అధ్యయనంలో అనేక ఆరోగ్య ప్రయోజనాలను కనుగొన్నారు. జీలకర్ర వల్ల బరువు తగ్గడం, చర్మ ఆరోగ్యం, జీర్ణ ఆరోగ్యం, రక్తంలో చక్కెర నియంత్రణ, క్యాన్సర్ నిరోధక కార్యకలాపాలకు కూడా చెక్ పెట్టేంత అద్భుతమైన ప్రయోజనాలున్నాయని కనుగొన్నారు. జీలకర్ర గింజలు యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ ప్రభావాలు, క్యాన్సర్ నిరోధక లక్షణాలను అధికంగా కలిగి ఉన్నాయి. జీర్ణక్రియ, రక్తంలో చక్కెర స్థాయిలు, కొలెస్ట్రాల్ స్థాయిలపై ఇవి ప్రయోజనకరమైన ప్రభావాన్ని చూపుతున్నాయని తేలింది. జీలకర్రను ఆహారంలో చేర్చుకోవడం అంటే మొత్తం ఆరోగ్యాన్ని గాఢిలో పెట్టుకోవడమే అని పరిశోధకులు తెలిపారు. అధ్యయనం ఫలితాలను ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ అండ్ హెల్త్ సైన్సెస్‌లో ప్రచురించారు. వీటి నుంచి పూర్తి బెనిఫిట్స్ పొందడానికి వీటిని పచ్చివే నోటిలో వేసుకుని నమలొచ్చు. లేదా నీటిలో మరిగించుకుని కూడా తీసుకోవచ్చు. రెండి పద్ధతులు రెండు విభిన్న ప్రయోజనాలను అందిస్తాయి. జీలకర్రను నమలడం వల్ల లాలాజలం ఉత్పత్తి పెరుగుతుంది. జీర్ణక్రియను నేరుగా ప్రేరేపిస్తుంది. లాలాజలంలో విడుదలయ్యే ఎంజైమ్‌లు ఆహారాన్ని మరింత సమర్థవంతంగా విచ్ఛిన్నం చేయడంలో సహాయపడతాయి. కడుపు ఉబ్బరం, అజీర్ణాన్ని తగ్గిస్తాయి. జీలకర్ర నమలడం వల్ల నోటి ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుంది. జీలకర్రలో యాంటీమైక్రోబయల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి నోటి బాక్టీరియాతో పోరాడటానికి, దుర్వాసన చిగుళ్ల ఇన్ఫెక్షన్లను తగ్గించడానికి సహాయపడతాయి. నమలడం వల్ల చిగుళ్లలో రక్త ప్రసరణ కూడా పెరుగుతుంది, మొత్తం నోటి ఆరోగ్యానికి ఇది తోడ్పడుతుంది. మీరు మార్నింగ్ సిక్‌నెస్‌తో ఇబ్బంది పడుతుంటే, జీలకర్ర మీకు మంచి ఔషధం. ఇందులోని సుగంధ సమ్మేళనాలు వికారం, మార్నింగ్ సిక్‌నెస్ నుండి త్వరగా ఉపశమనం కలిగిస్తాయి. వీటిని నోటితో నమలడం వల్ల కడుపు నొప్పి తగ్గుతుంది, వాంతులు నివారించబడతాయి.

# మహిళల ఆరోగ్యానికి మేలు చేసే పండ్లు

30 ఏళ్లు దాటిన మహిళలు ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడానికి కొన్ని ప్రత్యేకమైన పండ్లను తీసుకోవాలంటున్నారు వైద్యులు. ఈ పండ్లు తమ ఆహారంలో చేర్చుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ప్రతి ఒక్కరికీ వయస్సు పెరగడం సహజం. అయితే శరీరానికి అవసరమైన పోషకాలు సమృద్ధిగా అందితే వయస్సు ప్రభావం తగ్గించుకోవచ్చు. ముఖ్యంగా 30 ఏళ్లకు పైబడిన మహిళలు సరైన పోషకాహారం తీసుకోవడం వల్ల హార్మోన్ల అసమతుల్యత, బలహీనత, ఎముకల సమస్యలు, చర్మ సమస్యలు వంటి ఆరోగ్య సమస్యలను దూరంగా ఉంచుకోవచ్చు. ఈ వయస్సులో ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు కొన్ని రకాల పండ్లు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. రోజుకు ఒక యాపిల్ తింటే డాక్టర్ అవసరం ఉండదు అని ప్రముఖంగా చెబుతారు. యాపిల్‌లో ఉన్న పెక్టిన్ అనే పీచు పదార్థం కొవ్వు నిల్వలను తగ్గించడంలో సహాయపడుతుంది. అధిక ఫైబర్ కంటెంట్ వల్ల ఆకలి వేయకుండా నియంత్రించబడుతుంది. దీనివల్ల అధిక బరువును అదుపులో ఉంచుకోవచ్చు. జామ పండు విటమిన్ జలో సమృద్ధిగా ఉంటుంది. ఇది శరీరానికి ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ కల్పించి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. పొటాషియం, పీచు పదార్థం అధికంగా ఉండడం వల్ల గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అంతేకాకుండా నెలసరి సమస్యల నివారణకు సహాయపడే గుణాలు కూడా జామలో ఉంటాయి. బొప్పాయిలో విటమిన్-ూ, జ, ఫోలేట్, ఇతర ఫైటో కెమికల్స్ అధికంగా ఉంటాయి. ముఖ్యంగా ఇందులోని పపెయిన్ ఎంజైమ్ జీర్ణక్రియను మెరుగుపరిచి, అజీర్ణం, మలబద్ధకం సమస్యలను నివారించేందుకు సహాయపడుతుంది. బొప్పాయిలో ఉండే బీటా కెరోటీన్ గుండె సంబంధిత వ్యాధుల ముప్పును తగ్గించడంలో సహాయపడుతుంది. వీటిని వారానికి మూడుసార్లు తింటే ఎముకల బలహీనత తగ్గి జాయింట్ల నొప్పులు తగ్గుతాయి. షుగర్ లేకుండా చెర్రీ జ్యూస్ తీసుకోవడం వల్ల నరాల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే గుణాలు అందుతాయి. ఆవకాడో మోనోఅన్‌శాట్యురేటెడ్ కొవ్వులు అధికంగా కలిగి ఉండటం వల్ల గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. మధ్యాహ్న భోజనంలో సగం ఆవకాడో తినడం వల్ల ఆకలి నియంత్రణగా ఉండి ఎక్కువ తినకుండా ఉంటుంది. అంతేకాకుండా ఇది శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిని సమతుల్యం చేసేందుకు సహాయపడుతుంది. టమాటాలు కేవలం కూరగాయలు మాత్రమే కాకుండా పండ్ల కోవలోనూ ఉంటాయి. ఇవి మహిళల ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. ముఖ్యంగా ఇందులో ఉండే లైకోపీన్ హార్మోన్ల సమతుల్యతను కాపాడటానికి సహాయపడుతుంది. తరచుగా టమాటాలను తినే మహిళలు చర్మం మృదువుగా, ఆరోగ్యంగా ఉంటుందని పరిశోధనల్లో తేలింది.



## బిజినెస్

### చితికిన చిన్న షేర్లు రిటైల్ ఇన్వెస్టర్లకు భారీ నష్టాలు



దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస పతనంతో చిన్న షేర్లు చితికి పోతున్నాయి. తక్కువ విలువ కలిగిన ఈ షేర్లలో అత్యధికంగా సాధారణ రిటైల్ మదుపర్లు ఎన్నో ఆశలతో పెట్టిన పెట్టుబడులు ఆవిరి అయిపోతున్నాయి. ఇటీవల నెలన్నర రోజులుగా వరుసగా పడిపోతున్న స్టాక్ మార్కెట్లు ఏ దశలోనూ కోలుకోకపోవడంతో ఇన్వెస్టర్లలో తీవ్ర నిరాశ నెలకొంది. కేవలం గడిచిన ఒక్క వారంలోనే 400 స్మాల్ క్యాప్ షేర్లు ప్రతికూల రిటర్న్‌లను ఇచ్చాయి. అందులో 23 షేర్లు రెండంకెల స్థాయిలో క్షీణించాయి. ఇందులో సూరత్‌వాలా బిజినెస్ గ్రూప్ షేర్ అత్యధికంగా 53 శాతం పతనమయ్యింది. ఇదే బాటలో బెస్ట్ అగ్రోలైఫ్ 31 శాతం, డీ డెవలప్‌మెంట్ ఇంజనీర్స్ 27 శాతం, పిటిసి ఇండస్ట్రీస్ 21 శాతం చొప్పున నష్టపోయాయి. కేవలం ఐదు సెషన్లలోనే ఈ స్థాయిలో షేర్లు పడిపోవడంతో అందులో పెట్టుబడులు పెట్టిన ఇన్వెస్టర్లు బోరుమంటున్నారు. బిఎస్ఇ-500 విభాగంలో దాదాపు 225 షేర్లు నేల చూపులు చూశాయి. మహీంద్రా లాజిస్టిక్స్, కర్బోరుండమ్ యూనివర్సల్, వక్రంగీ, క్రెడిట్ అక్సెస్ గ్రామీన్, నాట్కో ఫార్మా, క్రిసిల్, మహీంద్రా అండ్ మహీంద్రా, జమ్నా ఆటో, ది ఇండియా సిమెంట్స్ షేర్లు అధిక పేలవ ప్రదర్శన కనబర్చిన వాటిలో ఉన్నాయి. నిఫ్టీ స్మాల్ క్యాప్ 100 ఇండెక్స్ బేర్ గుప్పిట్లో చిక్కుకున్నాయి. దాదాపు 27 స్మాల్ క్యాప్ మ్యూచువల్ ఫండ్స్ అన్నీ కూడా నష్టాలను చవి చూశాయి. ఎంతో ఆశగా చిన్న షేర్లు, మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు కలిగిన రిటైల్ మదుపర్లు ఊహించని నష్టాలతో కన్నీరుమున్నీరు అవుతోన్నారు. గడిచిన ఏడాది కాలం సిప్‌ల్లో ప్రతికూల రిటర్న్‌లు నమోదవుతున్నాయి. భారత్‌పై బరోబర్ సుంకాలు ఉంటాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటన భారత మార్కెట్లను ఉక్కిరిబిక్కిరి చేస్తోన్న విషయం తెలిసిందే.

### రూ.1.12 లక్షల కోట్ల ఎఫ్ఐఐల విక్రయం




భారత స్టాక్ మార్కెట్లలో నీలినీడలు కమ్ముకోవడంతో విదేశీ మదుపర్లు ఇక్కడి మార్కెట్ల నుంచి భారీగా నిష్క్రమిస్తున్నారు. దేశీయంగా గొప్ప ఆర్థిక వృద్ధి సంకేతాలు ఏవీ కానరాకపోవడంతో పాటు అమెరికా మార్కెట్లు ఆకర్షణీయంగా కనబడటంతో పెట్టుబడులను తరలించుకుపోతున్నారు. ప్రస్తుత ఏడాదిలో ఇప్పటి వరకు రూ.1,12,492 లక్షల కోట్ల విలువ చేసే ఈక్విటీలను విదేశీ మదుపర్లు విక్రయించారు. దీంతో ఆ మొత్తాన్ని భారత మార్కెట్ల నుంచి తరలించుకుపోయినట్లయ్యింది. ఎన్ఎస్‌డిఎల్ గణంకాల ప్రకారం.. జనవరిలో రూ.81,903 కోట్లు, ఫిబ్రవరిలో ఇప్పటి వరకు రూ.30,588 కోట్ల విలువ చేసే ఎఫ్ఐఐలు తరలిపోయాయి. గత కొన్ని నెలలుగా భారత మార్కెట్లు భారత నష్టాలను చవి చూస్తోన్న విషయం తెలిసిందే. భౌగోళిక అనిశ్చితి పరిస్థితులు, అమెరికాలో బాండ్ రాబడులు పెరగడంతో ఎఫ్ఐఐలు అక్కడికి వెళ్లిపోతున్నాయి. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ మరోసారి అధికార పగ్గాలు చేపట్టిన నేపథ్యంలో అక్కడి ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయగలరన్న విశ్వాసం వర్ధమాన మార్కెట్లను కుదేలు చేస్తున్నాయి. భారత ఆర్థిక వ్యవస్థలోనూ గొప్ప సానుకూలాంశాలు కానరాకపోవడం, దేశంలో వినిమయం తగ్గడంతో కార్పొరేట్ల కంపెనీల ఆదాయాల్లో ఒత్తిడి ఉండొచ్చనే అంచనాలు మార్కెట్లను ఒత్తిడికి గురి చేస్తోన్నాయి.

### భారత్‌లోనే అత్యంత ధనవంతుడైన వ్యాపారవేత్త..

# ప్రతిరోజూ రూ. 27 కోట్లు విరాళం



అజీమ్ ప్రేమ్‌జీ భారతదేశంలో చదువుకున్నారు. ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్ళాడు. అజీమ్ ప్రేమ్‌జీ అన్నయ్య ఫరూఖ్ ప్రేమ్‌జీ తన తండ్రికి వ్యాపారంలో సహాయం చేయడం ప్రారంభించాడు. భారతదేశంలోని ముస్లిం సమాజం కళ, సాహిత్యం, గాన రంగంలో గొప్ప పేరు సంపాదించుకుంది. కానీ పారిశ్రామిక రంగంలో వెనుకబడి ఉంది. దేశంలో మూడు తరాలుగా ఈ వ్యాపారాన్ని నిర్వహిస్తున్న ఒక ముస్లిం కుటుంబం ఉంది. 1947లో దేశ విభజన సమయంలో ఆయనను మహమ్మద్ అలీ జిన్నా పాకిస్తాన్‌కు ఆహ్వానించారు. కానీ ఆ కుటుంబం జిన్నా ప్రతిపాదనను తిరస్కరించింది. ఆ కుటుంబం భారతదేశంలో నివసిస్తూనే తమ వ్యాపారాన్ని విస్తరించింది. నేడు, ఆ కుటుంబం దేశంలోనే అత్యంత ధనిక ముస్లిం కుటుంబం. దేశంలోనే అత్యంత ధనిక ముస్లిం కుటుంబం పేరు 'ప్రేమ్జీ' కుటుంబం. దాని అధిపతి అజీమ్ ప్రేమ్‌జీ. ఆయన విప్రో అనే ఐటీ కంపెనీ వ్యవస్థాపకుడు. అజీమ్ ప్రేమ్‌జీ 1945లో ముంబైలో జన్మించారు. అతని తండ్రి మహమ్మద్ ప్రేమ్‌జీ బియ్యం వ్యాపారి. మొదట్లో మహమ్మద్ ప్రేమ్‌జీ మయన్మార్‌లో వ్యాపారం చేసేవాడు. కానీ 1940 లో అతను భారతదేశానికి వచ్చి ఇక్కడ స్థిరపడ్డాడు. దేశం విడిపోయినప్పుడు మహ్మద్ అలీ జిన్నా అజీమ్ ప్రేమ్‌జీ తండ్రి మహ్మద్ ప్రేమ్‌జీని పాకిస్తాన్‌కు రమ్మని అడిగాడు. ఆయనకు ఆర్థిక మంత్రి పదవిని కూడా ప్రతిపాదించారు. కానీ మహ్మద్ ప్రేమ్‌జీ నిరాకరించారు. అజీమ్ ప్రేమ్‌జీ భారతదేశంలో చదువుకున్నారు. ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్ళాడు. అజీమ్ ప్రేమ్‌జీ అన్నయ్య ఫరూఖ్ ప్రేమ్‌జీ తన తండ్రికి వ్యాపారంలో సహాయం చేయడం ప్రారంభించాడు. కానీ 1965లో వివాహం తర్వాత ఫరూఖ్ ప్రేమ్‌జీ తన కుటుంబాన్ని విడిచిపెట్టి పాకిస్తాన్‌కు వెళ్లిపోయాడు. ఒక సంవత్సరం తరువాత మహమ్మద్ ప్రేమ్‌జీ మరణించాడు. అజీమ్ ప్రేమ్‌జీ అమెరికాలో తన చదువును వదిలి భారతదేశానికి రావాల్సి వచ్చింది. అజీమ్ ప్రేమ్‌జీ తన తండ్రి చమురు వ్యాపారాన్ని స్వాధీనం చేసుకున్నాడు. ఆ సమయంలో అతని కంపెనీకి పెద్ద అప్పులు ఉన్నాయి. కానీ ప్రేమ్‌జీ కంపెనీని పన్ను రహితంగా చేసి దానిని విస్తరించాడు. దీని తరువాత అతను ఇంజనీరింగ్, బాడీ కేర్ రంగాలలో అనేక ఉత్పత్తులను ప్రారంభించాడు. ప్రేమ్‌జీ 1977లో ఐటీ రంగంలోకి అడుగుపెట్టారు. అజీమ్ ప్రేమ్‌జీ ఆ కంపెనీకి విప్రో అని పేరు పెట్టారు. అతను విప్రోను కంప్యూటర్ హార్డ్‌వేర్ వైపు, తరువాత సాఫ్ట్‌వేర్ అభివృద్ధి వైపు మళ్లించాడు. భారతదేశంలోని 19వ ధనవంతుడు అజీమ్ ప్రేమ్‌జీ. ఫోర్బ్స్ ప్రకారం, అజీమ్ ప్రేమ్‌జీ నికర విలువ 12.2 బిలియన్ అమెరికన్ డాలర్లు. ఆసక్తికరంగా, అజీమ్ ప్రేమ్‌జీ కూడా విరాళాలు ఇవ్వడంలో చాలా ముందున్నారు. 2021లో భారతదేశంలో దాతృత్వ బిలియనీర్ల జాబితాలో అజీమ్ ప్రేమ్‌జీ అగ్రస్థానంలో ఉన్నారు. వారు 2020-21 ఆర్థిక సంవత్సరంలో రూ.9,713 కోట్లు విరాళంగా ఇచ్చారు. అంటే వారు ప్రతిరోజూ 27 కోట్ల రూపాయలు విరాళంగా ఇస్తున్నారు.

# రాయలసీమకు టెస్లా కంపెనీ!




ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఎలాన్ మస్క్‌ల సమావేశం తరువాత భారతదేశంలో టెస్లా ప్రవేశాన్ని దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్ మళ్లీ తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జు౦ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడానికి టెస్లాకు భూమి, పోర్ట్ కనెక్టివిటీ (ఒడరేవు యాక్సెస్)ను అందిస్తోంది. ఇందుకోసం మంత్రి నారా లోకేష్ 2024లో టెస్లా సీఎఫ్‌వోను కలిశారు. టెస్లా ఇప్పుడు భారతదేశానికి రావడానికి సిద్ధంగా ఉంది. ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించినప్పటి నుండి దేశంలోని అనేక రాష్ట్రాలు కంపెనీని తమ రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని కోరుతున్నాయి. అయితే ఆంధ్రప్రదేశ్ తమ రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాల తయారీ యూనిట్‌ను (౧వంశ్రీఖ ×అ ౼ాఅన్ప్రతీఖ ౣాతీఖ౧వంప్ర) ఏర్పాటు చేయడానికి ఎలాన్ మస్క్ కంపెనీ టెస్లాకి ఆఫర్ ఇచ్చింది. టెస్లాను ఆకర్షించడానికి రాష్ట్ర ప్రభుత్వం పోర్ట్ కనెక్టివిటీ, తగినంత భూమిని అందించింది. ఇందుకోసం మంత్రి నారా లోకేష్ 2024లో టెస్లా సీఎఫ్‌వోను కలిశారు. మీడియా కథనాల ప్రకారం.. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక అభివృద్ధి బోర్డు కంపెనీకి పోర్ట్ కనెక్టివిటీ, తగినంత భూమిని ఆఫర్ చేసిందని తెలుస్తోంది. తెలుగుదేశం పార్టీ (టీడీపీ) కొత్త ప్రభుత్వం 2024 అక్టోబర్‌లో టెస్లాతో చర్చలు జరిపిందని, మంత్రి నారా లోకేష్ అమెరికా పర్యటనలో కంపెనీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ వైభవ్ తనేజాను కూడా కలిశారని మనకు తెలిసిందే. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఎలాన్ మస్క్‌ల సమావేశం తరువాత భారతదేశంలో టెస్లా ప్రవేశాన్ని దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్ మళ్లీ తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. టెస్లా కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆకర్షణీయమైన ప్యాకేజీని సిద్ధం చేసిందని, ఇందులో ఇప్పటికే అందుబాటులో ఉన్న భూమిని కూడా చేర్చినట్లు వార్తలు వస్తున్నాయి. ప్రారంభంలో కంపెనీ పూర్తయిన కార్లను దిగుమతి చేసుకోవచ్చు. క్రమంగా దాని స్వంత తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేసుకోవచ్చని తెలుస్తోంది.

## స్పోర్ట్స్

### 'పాకిస్తాన్‌లో గెలిచి ఉంటే బాగుండేది'..

# ఇచ్చిపడేసిన శ్రేయస్ అయ్యర్



టీమిండియా విజయాన్ని తక్కువ చేసేలా మాట్లాడిన పాకిస్తాన్ జర్నలిస్టుకు శ్రేయస్ అయ్యర్ గట్టి కౌంటర్ ఇచ్చాడు. వేదిక ఏదైనా పాక్‌పై గెలుపు తమకు ఎల్లప్పుడూ మధురంగానే ఉంటుందని.. ఆదివారం నాటి మ్యాచ్‌లో తనకు మజా వచ్చిందంటూ అతడికి తమ జట్టు ఓటమిని గుర్తు చేశాడు. కాగా చాంపియన్స్ ట్రోఫీ-2025 ఆతిథ్య హక్కులను డిఫెండింగ్ చాంపియన్ హోదాలో పాకిస్తాన్ దక్కించుకున్న విషయం తెలిసిందే. అయితే, భద్రతా కారణాల దృష్ట్యా టీమిండియాను అక్కడికి పంపేందుకు భారత క్రికెట్ నియంత్రణ మండలి నిరాకరించగా.. ఐసీసీ జోక్యంతో హైబ్రిడ్ విధానంలో టోర్నీ జరుగుతోంది. తటస్థ వేదికైన దుబాయ్‌లో భారత జట్టు తమ మ్యాచ్‌లు ఆడుతోంది.

**42.3 ఓవర్లలోనే..**

ఇందులో భాగంగా తొలుత బంగ్లాదేశ్‌ను ఓడించిన రోహిత్ సేన.. తాజా మ్యాచ్‌లో పాకిస్తాన్‌ను చిత్తు చేసి సెమీస్ బెర్తును దాదాపుగా ఖాయం చేసుకుంది. దుబాయ్ అంతర్జాతీయ స్టేడియంలో టాస్ ఓడి తొలుత బౌలింగ్ చేసిన భారత్ పాక్‌ను 241 పరుగులకు కట్టడి చేసింది. ఇక 42.3 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించి పాక్‌పై గెలుపొందింది. ఈ విజయంలో విరాట్ కోహ్లి(100 నాటౌట్)తో పాటు శుబ్‌మన్ గిల్(46), శ్రేయస్ అ?య్యర్(56)లది కూడా కీలక పాత్ర. ఈ నేపథ్యంలో విజయానంతరం శ్రేయస్ మీడియా సమావేశంలో మాట్లాడగా.. ఓ పాకిస్తానీ జర్నలిస్టు.. దుబాయ్‌లో గాకుండా పాకిస్తాన్‌లో పాకిస్తాన్‌ను ఓడించి ఉంటే ఇంకా బాగుండేది కదా అని ప్రశ్నించాడు.

**ఇరుజట్లకు తటస్థ వేదికే..**

సదరు జర్నలిస్టు మాటల్లోని వ్యంగ్యాన్ని అర్థం చేసుకున్న శ్రేయస్ అయ్యర్ హుందాగానే కౌంటర్ వేశాడు. "పాకిస్తాన్‌లో నేను ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. కాబట్టి అక్కడ గెలిస్తే ఆ అనుభూతి ఎలా ఉంటుందో నాకు తెలియదు. అయితే, దుబాయ్ అనేది ఇరుజట్లకు తటస్థ వేదికే. ఇక భారత్- పాక్ మ్యాచ్ అంటే అంచనాలు భారీగానే ఉంటాయి. అయినా మేము దుబాయ్‌లో ఎక్కువగా మ్యాచ్‌లు ఆడలేదు. ఏదైతేనేం ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్‌ను ఓడించాము కదా. అదే ఓ మధురానుభూతి. బయట నుంచి వచ్చే ఒత్తిడిని అధిగమించి మరీ మా పని పూర్తి చేశాం. నేనైతే ఈ విజయాన్ని పూర్తిగా ఆస్వాదిస్తున్నా. పాకిస్తాన్‌పై ఇది నాకు మూడో మ్యాచ్. ఇందులో గెలవడం ఎంతో మజాన్నిచ్చింది" అని శ్రేయస్ అయ్యర్ సమాధానమిచ్చాడు. సొంతగడ్డపై పాక్ బలమైన జట్టుగా ఉంటుందనే ఉద్దేశంతో ఆ దేశ జర్నలిస్టు చేసిన వ్యాఖ్యలను తన మాటలతో ఇలా తిప్పికొట్టాడు.

### 'కావాలనే అలా చేశాడు.. లూజర్'.. ఆ కోరల నుంచి తప్పించుకుని ఇలా!




టీమిండియాతో మ్యాచ్‌లో పాకిస్తాన్ ఫాస్ట్‌బౌలర్ షాహిన్ అఫ్రిది అనుసరించిన వ్యూహంపై విమర్శలు వస్తున్నాయి. బౌలింగ్ పరంగా అతడి ఆటకు వంక పెట్టాల్సిన అవసరం లేకున్నా.. ఆఖర్లో అతడు వైడ్‌లు వేసిన తీరు ఇందుకు కారణం. కాగా చాంపియన్స్ ట్రోఫీ-2025 లో భాగంగా రిజ్వాన్ బృందం.. ఆదివారం రోహిత్ సేనను ఢీకొట్టిన విషయం తెలిసిందే. చిరకాల ప్రత్యర్థుల పోటీని చూసేందుకు భారత సినీ, క్రీడా తారలు దుబాయ్ స్టేడియానికి విచ్చేయగా.. వారికి టీమిండియా పైసా వసూల్ ప్రదర్శన ఇచ్చింది. టాస్ ఓడిన భారత జట్టు తొలుత బౌలింగ్ చేసి.. దాయాదిని 241 పరుగులకు కట్టడి చేసింది. కుల్దీప్ యాదవ్ మూడు వికెట్లతో చెలరేగగా.. హార్దిక్ పాండ్యా రెండు కీలక వికెట్లు కూల్చాడు. మిగతా వాళ్లలో అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, హర్షిత్ రాణా ఒక్కో వికెట్ తమ ఖాతాలో వేసుకున్నారు.

**36 ఓవర్లు ముగిసే సరికి**

ఇక లక్ష్య ఛేదనలో భారత్ అలవోకగా విజయం వైపు దూసుకుపోతోంది... 36 ఓవర్లు ముగిసే సరికి భారత్ స్కోరు సరిగ్గా 200కు చేరింది. 84 బంతుల్లో 42 పరుగులు చేయడం ఇక లాంఛనమే! సరిగ్గా ఇక్కడే అభిమానులు ఫలితం గురించి కాకుండా కోహ్లి శతకం గురించి ఆలోచించడం మొదలు పెట్టారు. ఆ సమయంలో విరాట్ స్కోరు 81. అంటే మరో 19 పరుగులు కావాలి.

కానీ మరో వైపు శ్రేయస్ అయ్యర్, హార్దిక్ పాండ్యా చకచకా పరుగులు రాబట్టడంతో ఉత్కంఠ పెరిగింది. పరుగులు తరుగుతూ పోవడంతో అటు వైపు బ్యాటర్ పరుగులు చేయరాదని, కోహ్లి సెంచరీ పూర్తి చేసుకోవాలని అంతా కోరుకున్నారు. ముందుగా అయ్యర్ 7, ఆపై పాండ్యా 8 పరుగులు చేశారు! ఇక పాండ్యా అవుటయ్యే సమయానికి కోహ్లి 86 వద్ద ఉన్నాడు. విజయానికి 19 పరుగులు కావాలి. ఈ సమయంలో అక్షర్ పటేల్ కాస్త సంయమనం పాటించాడు. సింగిల్స్ తీసే అవకాశం ఉన్నా ఆగిపోయాడు. దాంతో కోహ్లి పని సులువైంది. గెలుపు కోసం 2 పరుగులు చేయాల్సిన స్థితిలో కోహ్లి 96 వద్ద ఉన్నాడు. తర్వాతి బంతి(42.3 ఓవర్)కి ఎక్స్‌ట్రా కవర్ మీదుగా ఫోర్ కొట్టడంతో కోహ్లి 51వ వన్డే సెంచరీ, భారత్ గెలుపు

### గిల్‌ను ఔట్ చేశాక పాక్ బౌలర్ ఓవరాక్షన్..
### ఏకి పారేస్తున్న టీమిండియా అభిమానులు




భారత్, పాకిస్తాన్ క్రికెట్ మ్యాచ్‌ల్లో ఆటగాళ్లు ఒకరినొకరు కవ్వించుకోవడం, మాటల యుద్ధానికి దిగడం సర్వ సాధారణం. అయితే ఇటీవలికాలంలో ఇలాంటి వాతావరణంలో బాగా మార్పు వచ్చింది. ఇరు జట్ల ఆటగాళ్లు ఒకరినొకరు గౌరవించుకుంటున్నారు. స్నేహపూర్వకంగా మెలుగుతున్నారు. మైదానంలో హుందాగా ప్రవర్తిస్తున్నారు. కోహ్లి, రోహిత్ జమానా మొదలయ్యాక భారత్, పాకిస్తాన్ మ్యాచ్‌ల్లో స్లెడ్జింగ్ అనేదే కనిపించడం లేదు. జూనియర్లు సీనియర్లను గౌరవిస్తున్నారు. వీలైతే సలహాలు తీసుకుంటున్నారు. ఇటీవలి కాలంలో చాలామంది పాక్ ఆటగాళ్లు విరాట్ కోహ్లి దగ్గర చిట్కాలు తీసుకోవడం చూశాం?. అయితే తాజాగా జరిగిన భారత్, పాకిస్తాన్ మ్యాచ్‌లో పాక్ యువ స్పిన్నర్ అబ్రార్ అహ్మద్ ఈ మంచి సంప్రదాయానికి తూట్లు పొడిచాడు. ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో భాగంగా జరిగిన ఈ మ్యాచ్‌లో అబ్రార్ చాలా ఓవరాక్షన్ చేశాడు. ఫలితంగా భారత క్రికెట్ అభిమానుల నుంచి తిట్ల దండకాన్ని అందుకుంటున్నాడు. అసలేం జరిగిందంటే.. భారత్, పాకిస్తాన్ జట్లు నిన్న (ఫిబ్రవరి 23) దుబాయ్‌లో తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో భారత్ బ్యాటింగ్ చేస్తున్న సమయంలో అబ్రార్ అహ్మద్ అతి చేశాడు. పాక్ నిర్దేశించిన లక్ష్యాన్ని భారత్ సాఫీగా ఛేదిస్తుండగా.. శుభ్‌మన్ గిల్ రెండో వికెట్‌గా వెనుదిరిగాడు. గిల్‌ను అబ్రార్ క్లీన్ బౌల్డ్ చేశాడు. గిల్‌ను ఔట్ చేశాక అబ్రార్ ఓవరాక్షన్ అంతాఇంతా కాదు.

# ‘స్పిరిట్’ కోసం స్టార్ డైరెక్టర్ పక్కా ప్లాన్!

ప్రభాస్ ఇప్పుడు పాన్ ఇండియా స్టార్. దాదాపు అందరూ హీరో ఒకటి తర్వాత ఒకటి అంటూ సినిమాలు చేస్తుంటే డార్లింగ్ హీరో మాత్రం ఒకేసారి రెండు మూడు మూవీస్ చేస్తున్నాడు. అయినా సరే టైమ్ సరిపోవట్లేదు. అలాంటిది ఇప్పుడు ప్రభాస్ కి డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కొన్ని స్ట్రిక్ట్ కండీషన్స్ పెట్టాడట! బాహుబలి హిట్ తర్వాత ప్రభాస్ వరస సినిమాలు చేస్తున్నాడు. అలా సాహో, రాధేశ్యామ్, ఆదిపురుష్, సలార్, కల్కి 2898 ఏడీ చిత్రాల్ని రిలీజ్ చేశాడు. దేశవ్యాప్తంగా వేలకోట్ల వసూళ్లు కొల్లగొట్టాడు. ప్రస్తుతం రాజాసాబ్, ఫౌజీ (వర్కింగ్ టైటిల్) ప్రాజెక్టులతో బిజీగా ఉన్నాడు. ఈ రెండు చిత్రాలూ ఈ ఏడాదిలోనే రిలీజ్ చేయాలనే ప్లాన్ లో ఉన్నారు. అందుకు తగ్గట్లే షూటింగ్ జరుగుతోంది. మరోవైపు ‘యానిమల్’ తర్వాత డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా.. ప్రభాస్ తో ‘స్పిరిట్’ చేయాలి. లెక్క ప్రకారం జనవరి నుంచే షూటింగ్ ప్రారంభం కావాలి. కానీ ప్రభాస్ షూటింగ్స్ వల్ల స్పిరిట్ ఆలస్యమవుతూ వస్తోంది. అయితే ఒక్కసారి ఈ ప్రాజెక్ట్ మొదలుపెడితే మరొకటి చేయకూడదని సందీప్.. ప్రభాస్ కి చెప్పాడట. దీంతో చేతిలో ఉన్న రాజాసాబ్, ఫౌజీ చిత్రాల్ని పూర్తి చేసి.. మే నెల నుంచి ప్రభాస్ స్పిరిట్ సెట్స్ పైకి వస్తాడట. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ అంతా పూర్తయిందని.. ఒక్కసారి ప్రభాస్ వస్తే ఆపకుండా షూటింగ్ చేసి పూర్తి చేస్తారని టాక్. ఈ మూవీలో ప్రభాస్.. పోలీస్ గా కనిపించబోతున్నాడని ఇదివరకే సందీప్ చెప్పాడు.





# నాని ఇంత వయలెన్సా.. టీజర్ చూశారా?

హీరో నాని అంటే పక్కంటి కుర్రాడి తరహా పాత్రలతో బాగా ఫేమ్ తెచ్చుకున్నాడు. కానీ ఈ మధ్య కాలంలో మాస్ సినిమాలు చేస్తూ తనలో డిఫరెంట్ యాంగిల్ పరిచయం చేస్తూ వస్తున్నాడు. దసరా, సరిపోదా శనివారం చిత్రాలు.. ఆ తరహా ప్రయత్నాలే. ఇప్పుడు వాటిని మించిపోయేలా బ్రూటల్ మాస్ చూపించబోతున్నాడు. నాని ప్రస్తుతం ‘హిట్ 3’ చేస్తున్నాడు. ఈ ఫ్రాంచైజీలో ఇదివరకే రెండు మూవీస్ వచ్చాయి. విశ్వక్ సేన్, అడివి శేష్ హీరోలుగా నటించిన ఈ చిత్రాలు ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ దక్కించుకున్నాయి. మర్డర్ మిస్టరీ థ్రిల్లర్ కథలతో వీటిని తెరకెక్కించారు. వీటిని నిర్మించిన నాని.. మూడో భాగాన్ని నిర్మిస్తూ హీరోగా నటించాడు. ఇతడి పుట్టినరోజు సందర్భంగా ఇప్పుడు టీజర్ రిలీజ్ చేశారు. ‘హిట్ 3’ సినిమా చాలా వయలెంట్ గా ఉంటుదని నాని కొన్నాళ్ల క్రితమే చెప్పాడు. అందుకు తగ్గట్లే టీజర్ ఉంది. లాఠి పట్టుకుంటే రెచ్చిపోయే అర్జున్ సర్కార్ అనే పోలీస్ గా కనిపించాడు. వైట్ కోట్ తో ఓ వ్యక్తిని చంపే సీన్ అయితే భయం కలిగించింది. టీజరే ఇలా ఉందంటే సినిమా ఇంకెలా ఉండబోతుందో అర్థమైపోతుంది. మే 1న థియేటర్లలోకి రాబోతుంది. శైలేష్ కొలను దర్శకుడు కాగా.. మిక్కీ జే మేయర్ సంగీతమందించాడు. ‘కేజీఎఫ్’ ఫేమ్ శ్రీనిధి శెట్టి హీరోయిన్.



# హై యాక్షన్ డ్రామాగా ఆర్య ‘మిస్టర్ ఎక్స్’

ప్రముఖ తమిళ నటుడు ఆర్య నటించిన భారీ యాక్షన్ మూవీ ‘మిస్టర్ ఎక్స్’ దేశాన్ని న్యూక్లియర్ వార్ నుండి కాపాడటం కోసం ఎవరికీ తెలియని సైనికులుగా కాపలాకాసే ఓ యాక్షన్ టీమ్ కథ ఇది. ఆర్యతో పాటు గౌతమ్ కార్తీక్ మంజు వారియర్ శరత్ కుమార్ అనఘ, అతుల్య, జయప్రకాశ్ తదితరులు ఇందులో కీలక పాత్రలు పోషించారు. ‘ఎఫ్.ఐ.ఆర్.’ మూవీ తర్వాత మనూ ఆనంద్ డైరెక్ట్ చేసిన ఈ మూవీని ‘లబ్బర్ పందు’ మూవీ నిర్మాణ సంస్థ ప్రిన్స్ పిక్చర్స్ ప్రొడ్యూస్ చేస్తోంది. తాజాగా ఈ సినిమా తెలుగులో టీజర్ విడుదలైంది. దేశానికి సంబంధించిన రహస్యాలను కాపాడటంతో పాటు... పరాయి దేశాల నుండి పొంచి ఉన్న ముప్పును అధిగమించడం కోసం ఎక్స్- ఫోర్స్ ఏం చేసిందనే అంశం ప్రధానంగా ఈ సినిమా రూపుదిద్దుకుంది. ఈ హై యాక్షన్ డ్రామాలో కాస్తంత ఫ్యామిలీ సెంటిమెంట్ కూ చోటు ఉందని టీజర్ చూస్తే అర్థమౌతోంది. అతి త్వరలోనే ఈ సినిమా విడుదల తేదీని ప్రకటిస్తామని మేకర్స్ చెబుతున్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com